లీడర్
సంచలన వార్తా పత్రిక

SANCHALANA VAARTHA PATRIKA LEADER

శుక్రవారం • 11 జనవరి 2019 । సంపుటి : 21 సంచిక : 167 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00

Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

Read / Share / Follow

www.leaderepaper.com

www.facebook.com/leaderramanamurthy/

www.twitter.com/leaderramanamurthy/



బడిలో బాపూజీ..

జాతిపిత మహాత్మాగాంధీజీ విగ్రహాలను భీమిలి నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిష్టంచిడానికి సర్వం సిద్ధమైంది. ఈ మేరకు 212 గాంధీ విగ్రహాలను సంబంధిత పాఠశాలలకు అధికారులు చేరవేస్తున్నారు.

కూటమి బంతికి మోడీ సిక్సర్

ఈబీసీ షాట్‌తో సీన్ సితార్

- మరిన్ని సిక్సర్లకు రెడీ
- విపక్ష కోటకు బీటలేనా

వచ్చే ఎన్నికలలో గెలుపు కోసం ప్రధాని నరేంద్రమోడీ బ్రహ్మాస్త్రం వదిలారు. ఇపుడు అది లక్ష్యాన్ని ఛేదించి మరీ కూటమి కోటలను కూల్చేస్తోంది. మోడీ కుర్చీ కదిలిపోతే సర్దుకుందామని ఎందరో నాయకులు తయారుగా ఉన్నారు. పది ఎంపీ సీట్లు ఉన్న వారు సైతం మేమే ప్రధాని అంటూ పోటీలు పడుతున్న వేళ బీజేపీ నాయకత్వంలోని ఎన్‌డిఎ కూటమిని ఆక్సిజన్ అందించేలా మోడీ సిక్సర్ కొట్టారు. అగ్ర వర్ణాల లో పేదలకు పది శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మోడీ సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయం ఇపుడిపుడే భుజం భుజం కలుపుతున్న ప్రతిపక్షాలను తుత్తునియలు చేసింది.



(ప్రత్యేక ప్రతినిధి)

సరిగ్గా ముప్పయ్యేళ్ల క్రితం ఓ అగ్రవర్ణ ప్రధాని వీపీ సింగ్ ఈ దేశంలోని బీసీలకు ఏకంగా 27 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చారిత్రాత్మకమైన నిర్ణయం తీసు కున్నారు. ఇపుడు ఓ బీసీ ప్రధాని నరేంద్రమోడీ అగ్రవర్ణ పేదలకు పది శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మహత్తరమైన నిర్ణయా న్ని ప్రకటించారు. ఈ రెండు దేశ రాజకీయాల్లో సంచలనాత్మకమైన నిర్ణయాలే. దేశ గతిని మార్చేసే తీర్మానాలే. అందుకే రాజకీయాలు ఎపుడూ ఒకేలా ఉండవు, ఎప్పటికపుడు కొత్త ఎత్తులు వేయాల్సిందే. ఒకదానిలో పైచేయి అనేలోపుగా మరో వైపు షాక్ తగులుతుంది. అందులోనూ వర్తమాన రాజకీయాల్లో అందరూ ఎవరి ఆటలు వారు బ్రహ్మాండంగా ఆడుతున్నారు. ఇపుడు మోడీ ఛాన్స్ వచ్చినట్లుంది. ఏకంగా సిక్సర్ కొట్టేసి విపక్షాలను క్లీన్ బౌల్డ్ చేశారు. దాదాపు ఆరునెలలుగా దేశంలో ఒక రకమైన రాజకీయ వాతావరణం ఉంటూ వచ్చింది. మోడీకి గుజరాత్ అసెంబ్లీ

మిగతా 2లో ▶

రామా కనవేమిరా...

'అయోధ్య' కేసు విచారణ 29కి వాయిదా

ధర్మాసనం నుంచి తప్పుకున్న జస్టిస్ లలిత్



న్యూఢిల్లీ: అయోధ్య భూ వివాదం కేసు కీలకమైన మలుపు తీసుకుంది. కేసును విచారిస్తున్న రాజ్యాంగ ధర్మాసనం నుంచి జస్టిస్ యు.యు లలిత్ తప్పుకున్నారు. గురువారం అలహాబాద్ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో దాఖలైన 14 పిటిషన్లపై ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరిపింది. ఈ కేసు విచారణను జనవరి 29కి ధర్మాసనం వాయిదా వేసింది. అనంతరం ఐదు గురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం నుంచి జస్టిస్ లలిత్ వైదొలిగారు. జస్టిస్ లలిత్ గతంలో కల్యాణ్ సింగ్ తరుపున అయోధ్య కేసు వాదించారు. కాగా న్యాయవాది రాజీవ్ ధావన్ ధర్మాసనంలో జస్టిస్ లలిత్ ఉండటంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.

రాజీవ్ ధావన్ అభ్యంతరం మేరకు జస్టిస్ లలిత్ ధర్మాసనం నుంచి తప్పు కున్నారు. జస్టిస్ లలిత్ స్థానంలో మరొకరిని రాజ్యాంగ ధర్మాసనంలో చేర్చే వరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్ ఆధ్వర్యంలోని నలుగురు సభ్యుల ధర్మాసనం కేసు విచారణను చేపట్టనుంది.

శ్రీవారి సేవలో జగన్



తిరుపతి: సుదీర్ఘమైన పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేసుకున్న వైసీపీ అధినేత జగన్ గురువారం ఉదయం 10 గంటల ప్రాంతంలో రేణిగుంట చేరుకున్నారు. దురంతో ఎక్స్‌ప్రెస్ రైలులో ఇక్కడికి వచ్చిన జగన్‌కు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. తమ అభిమాన నాయకుడిని చూసేందుకు తరలివచ్చిన జనంతో రేణిగుంట రైల్వే స్టేషన్ కిక్కిరిసింది. వారందరికీ అభివాదం చేస్తూ ఆయన ముందుకు సాగారు. అనంతరం జగన్ రేణిగుంట నుంచి తిరుపతిలోని పద్మావతి అతిథిగృహానికి వైఎస్ జగన్ బయలుదేరారు. తర్వాత అలిపిరి వెళ్లి అక్కడి నుంచి కాలినడకన సాయంత్రం తిరుమలకు చేరుకుని రాత్రి సర్వదర్శనం ద్వారా స్వామివారిని దర్శించుకుంటారు. రాత్రి తిరుమలలో బసచేసి శుక్రవారం ఉదయం తిరుమల నుంచి బయలుదేరి కడప మీదుగా పులివెందులకు చేరుకుంటారు.

అక్రమార్కులకు వేడుకోలు



- దరఖాస్తు చేసుకుంటే రెగ్యులరైజ్ చేస్తామంటున్న ప్రభుత్వం
- నిన్న ప్రభుత్వ స్థలాలు,నేడు భవనాలు
- ఆదాయమే ప్రధాన లక్ష్యంగా అడుగులు
- అనధికార నిర్మాణదారులు పట్టించుకుంటారా ? పెడచెవిన పెడతారా ?

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: ఆక్రమణలు, అనధికార నిర్మాణాలను అడ్డుకోలేని ప్రభుత్వం చివరకు మెట్టుదిగి అక్రమార్కులకు పెద్ద పీట వేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇప్పటికే ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకున్నవారికి క్రమబద్దీకరిస్తున్న విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వ స్థలాల్లో నివాసముంటున్న పేదల విషయంలో ఎవరూ కాదనలేం గాని, ఈ ముసుగులో పలువురు అక్రమార్కులు చొరబడి, వందలు,వేల గజాల ప్రభుత్వ స్థలాలను అడ్డగోలుగా క్రమబద్దీకరించుకున్నారన్న సంగతి తెలిసిందే. ఇందులో అధికారపార్టీకి చెందిననాయకులు,కార్యకర్తలే అగ్రభాగాన నిలిచిన విషయంకూడా అందరి తెలుసు. అయితే ఒక వైపు ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలను క్రమబద్దీకరించిన ప్రభుత్వం, ఇటీవల రాష్ట్రంలోని వివిధ నగరాలు,పట్టణాల్లో టౌన్‌ప్లానింగ్ నిబంధనలకు వ్యతిరేకంగా జరుగుతున్న నిర్మాణాలను అడ్డుకోలేక ఇప్పుడు కాలభేరానికి వస్తున్నట్టు తెలుస్తోంది. అనధికార నిర్మాణదారులను బుజ్జగించి మరి ఫెనాల్టీ కట్టి క్రమబద్దీకరించుకోవాలంటూ హితవు పలుకుతోంది. ఇందులో అస లు రహస్యం ఖజానా నింపుకోవడానికేనని తెలుస్తోంది. ఈ నెల నాల్గోతేదీన ప్రభుత్వం బిల్డింగ్ పేనలైజేషన్ స్కీమ్-2019 (జీఓ ఎంఎస్‌నెంబరు14 ఎంఏ అండ్ యుడి (ఎమ్) డిపార్ట్‌మెంట్) జీవోను విడుదల చేసింది. దీని ప్రకారం అనధికారికంగా, ప్లాన్‌కు విరుద్ధంగా కట్టిన నిర్మాణాలను అపరాధ రుసుం చెల్లించి రెగ్యులరైజ్ చేసుకోవచ్చు. దరఖాస్తు దారు ముందస్తుగా 10 వేల రూపాయలు చెల్లించాలి.తదుపరి దరఖాస్తుదారు బేలెన్స్ పీనల్ చార్జీస్‌తో పాటు సంబంధిత డాక్యుమెంటు 90 రోజులులోపు సమర్పించాలి. లేకుంటే దరఖాస్తులు తిరస్కరించబడతాయి.అయితే ఈ జీవో అనుసరించి అనధికార నిర్మాణదారులు తమ నిర్మాణాలను క్రమబద్దీకరించుకుంటారా ? అన్న ప్రశ్నలు ఎదురౌతున్నాయి. ముఖ్యంగా రాష్ట్రంలోనే అతి

మిగతా 2లో ▶

గాజువాకలో గాంధీకి నో వేకన్సీ

చీకటిలో మగ్గుతున్న మహనీయులు

గాజువాక, న్యూస్‌లీడర్: అహింసనే అయుధంగా చేసుకొని భారతమాత దాస్య శృంఖలాలను తెంచి జాతికి స్వేచ్ఛా వాయువులు ప్రసాదించిన మహాత్ముని విగ్రహానికి గాజువాకలో చోటు లేకుండా పోయింది. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్, జ్యోతీరావు పూలే వంటి మహనీయుల విగ్రహాలు గాజువాక జోనల్ కార్యాలయంలో మగ్గుతున్నాయి. మహనీయులకు చోటు లేని గాజువాకలో అదేమి వింతో తెలియదుగానీ, రాజకీయ పులులకే బలమెక్కువన్న నగ్న సత్యం గాజువాకలో మరోమారు రుజువైంది. వివరాల్లోకి వెళితే... దశాబ్ద కాలం క్రితం గాజువాక బిసి రోడ్డులోని పెదగంట్యాడ జంక్షన్‌లో పులి భూలోకరెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయతలపెట్టారు. అయితే అందుకు అనుమతి లేకపోవడంతో ముసుగేసి ఉంచారు. ఈ విగ్రహానికి ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అర్ధరాత్రి రాజకీయ ముసుగేసి అక్కడి నుంచి ఉక్కు నిర్వాసితుల భవనానికి క్రేన్ సహాయంతో తరలించారు. ఏకంగా విగ్రహానికి ముసుగు తీసి ప్రతిష్టించారు. జివిఎంసి



జివిఎంసి అధికారులు తొలగించిన మహాత్ముని విగ్రహం

మిగతా 2లో ▶


వర్దెంట్ ఫార్మాలో ఇంటి దొంగలు

6,250 టన్నుల బల్క్ డ్రగ్స్ స్వాధీనం



3

జగమేమాయ!



తమిళనాట సినీ విషాదం...

కత్తులతో పొడుచుకున్న అభిమానులు

చెన్నై, సంక్రాంతి పండుగ సీజన్ కావటంతో స్టార్ హీరోల సినిమాలు క్యూ కట్టాయి. బడా స్టార్స్ ఒకేసారి థియేటర్లలో సందడి చేస్తుండటంతో ఫ్యాన్స్ మధ్య గొడవలు మాటల యుద్ధాన్ని దాటి ప్రత్యక్ష దాడులకు కారణమవుతున్నాయి. ముఖ్యంగా కోలీవుడ్‌లో ఇద్దరు టాప్ హీరోల సినిమాలు గురువారం ఒకే రోజు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. రజనీకాంత్ హీరోగా తెరకెక్కిన పేట్ట, అజిత్ ద్విపాత్రాభినయం చేసిన విశ్వాసం సినిమాలు విడుదల అయ్యాయి. దీంతో ఇద్దరు హీరోల అభిమానుల మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. పలు చోట్ల ఫ్యాన్స్ ఘర్షణలకు దిగటంతో పరిస్థితి చేయిదాటిపోయింది. వేలూరులోని ఓ థియేటర్ ముందు ఇరువర్గాల అభిమానుల కత్తులతో దాడి చేశారు. ఈ సంఘటనలో గాయపడిన నలుగురి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది. రెండు సినిమాలకు పాజిటివ్ టాక్ వచ్చినా.. అభిమానుల మాత్రం తమ హీరో గ్రేట్ అంటే తమ హీరో గ్రేట్ అంటూ దాడులకు తెగబడుతున్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్

క్లాసిఫైడ్స్

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజిమెంట్

విశాఖపట్నం | శుక్రవారం 11-1-2019



ఆస్ట్రేలియాతో మరో సమరానికి భారత్ సై

ఫిబ్రవరి 27న విశాఖలో టీ-20

భారత్‌లో ఆసీస్ పర్యటన ఖరారు



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: సొంత గడ్డపై ఆస్ట్రేలియాతో భారత్ మరో సమరానికి సిద్ధమవనుంది. ఈమేరకు భారత్ ఆస్ట్రేలియా పర్యటన షెడ్యూల్ ను బీసీసీఐ ఖరారు చేసింది. ఈ పర్యటనలో టీమిండియాతో ఆసీస్ టీ-20, వన్డే సిరీస్ ఆడనుంది. ఫిబ్రవరి 24 నుండి మార్చి 13 వరకు భారత్‌లో ఆస్ట్రేలియా పర్యటిస్తుంది. ఫిబ్రవరి 24న మొదటి టీ-20తో ఈ పర్యటన మొదలవుతుంది. ఈ పర్యటనలో ఇరు జట్లు రెండు టీ-20లు, ఐదు వన్డేలు ఆడనున్నాయి. ఫిబ్రవరి 27న రెండవ టీ-20 విశాఖలో, మార్చి 2న హైదరాబాద్ లో మొదటి వన్డే జరగనున్నాయి. భారత కాలమానం ప్రకారం టీ20 మ్యాచ్‌లు రాత్రి 7 గంటలకు, వన్డే మ్యాచ్‌లు మధ్నాహ్నం 1.30 గంటలకు ప్రారంభమవుతాయి. షెడ్యూల్: ఫిబ్రవరి 24 - మొదటి టీ20 - బెంగళూరు, ఫిబ్రవరి 27 - రెండవ టీ20 - విశాఖ, మార్చి 2 - మొదటి వన్డే - హైదరాబాద్, మార్చి 5 - రెండవ వన్డే - నాగపూర్, మార్చి 8 - మూడవ వన్డే - రాంచి, మార్చి 10 - నాలుగవ వన్డే - మొహాలీ, మార్చి 13 - ఐదవ వన్డే - ఢిల్లీ .

రాహుల్ గాంధీకి నోటీసులు

దిల్లీ: ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి జాతీయ మహిళా కమిషన్ నోటీసులు పంపింది. కేంద్ర రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌పై రాహుల్ 'మోసపూరితమైన, అనైతిక' వ్యాఖ్యలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఆయనకు నోటీసులు జారీ చేసింది. పార్లమెంటులో రఫేల్ ఒప్పందంపై సీతారామన్ చేసిన ప్రసంగాన్ని ఉద్దేశిస్తూ.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి తనను కాపాడుకోవడానికి ఓ మహిళ దొరికారు అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఆయన మాటలపై మహిళా కమిషన్ అభ్యంతరం వ్యక్తంచేసింది. '56 అంగుళాల ఛాతీ గల వాచ్‌మ్యాన్ పారిపోయి ఓ మహిళకు చెప్పారు.. సీతారామన్ జీ, నన్ను కాపాడండి.. నన్ను నేను కాపాడుకోలేను అని అడిగారు. రెండున్నర గంటల పాటు ఆమె ఆయనను రక్షించలేకపోయారు. నేను నేరుగా ఓ ప్రశ్న అడిగాను. యస్ లేదా నో అని సమాధానం చెప్పమన్నాను. కానీ ఆమె చెప్పలేదు' అని రాహుల్ ఓ ర్యాలీలో అన్నారు. రాహుల్ వ్యాఖ్యలను జాతీయ మహిళా కమిషన్ తప్పుపట్టింది. ఆయన మహిళల్ని గౌరవించాలని కమిషన్ ఛైర్‌పర్సన్ రేఖా శర్మ వెల్లడించారు. ఆయన తన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని, నిర్మలా సీతారామన్‌కు క్షమాపణలు చెప్పాలన్నారు. ఆమె రక్షణ శాఖ మంత్రి అని, ఓ పార్టీ అధ్యక్షుడి నుంచి ఇలాంటి వ్యాఖ్యలను తాము ఊహించలేదని తెలిపారు.

చర్యలు తీసుకోవాలని గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశం

విజయవాడ, స్థానిక కృష్ణానది పరివాహిక ప్రాంతంలో పెద్ద ఎత్తున అక్రమ ఇసుక తరలింపు వల్ల పర్యావరణం దెబ్బతింటోందంటూ దాఖలైన పిటిషన్‌పై గ్రీన్ ట్రిబ్యునల్ ప్రిన్సిపల్ బెంచ్ గురువారం సంబంధిత శాఖలకు ఆదేశాలను జారీ చేసింది. ఆదేశాలు అందిన నెల రోజుల్లోగా సెంట్రల్ పొల్యూషన కంట్రోల్ బోర్డు, ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పర్యావరణానికి ముప్పు తెస్తున్న సంబంధిత వ్యవహారంపై చర్యలు చేపట్టాలని కోరింది. ముఖ్యమంత్రి నివాసానికి సమీపంలో ఈ అక్రమ ఇసుక రవాణా జరగడంపై గ్రీన్ ట్రిబ్యునల్ తీవ్రంగా పరిగణించింది.

అక్రమార్కులకు వేడుకోలు

(మొదటి పేజీ తరువాయి)

పెద్దనగరమైన విశాఖనగరంలో పెద్ద ఎత్తున అనధికారనిర్మాణాలున్నాయి ఇక్కడ జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు, అనధి కార నిర్మాణదారులు మిలాఖత్ అయి టౌన్ ప్లానింగ్ నిబంధనలకు తిలోదకాలిచ్చి పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపట్టారు. పేరుకే జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ విభాగం తప్పా, ఆచరణలో మాత్రం వారు చేసే విధులు నామ్‌కేవాస్తే. అన ధికార నిర్మాణదారులకు కొమ్ముకాస్తూ లక్షలాది రూపాయలు వెనకేసుకోవడమే వీరి ప్రధాన విధిగా మారింది. దీంతో తిన్నంటివాసాలు లెక్కపెడుతున్న టౌన్‌ప్లానింగ్ సిబ్బంది, అధికారులను ఉన్నతాధికారులు సైతం ఏమీ లేయలేక పోయారు. ఈనేపథ్యంలో నగరమంతా పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణదాలు పుట్టుకొచ్చాయి. అనధికారనిర్మాణదారులు,టౌన్‌ప్లానింగ్ అధికారుల నిర్వాకం వలన జీవీఎంసీకి చేరాల్సిన కోట్లాదిరూపాయలు ఆదాయం గండి కొట్టినట్టు అయింది. చాలా మంది టౌన్‌ప్లానింగ్ అనుమతి కోసం కనీసం దరఖాస్తులు కూడా చేసుకోకుండానే బహుళ అంతస్థులు నిర్మించినవారి సంఖ్య గణనీయంగా వుంది. టౌన్‌ప్లానింగ్ చట్టంలో వున్న లోపభూయిష్ట అంశాలను అధికారులే బయటపెట్టి అనధికార నిర్మాణదారులకు అండగా నిలబడ్డారన్న ఆరోపణలు కూడా వున్నాయి. ఈనేపథ్యంలో చేసేది లేక, ఎలాగోలా జీవీఎంసీకి ఆదాయాన్ని సమకూర్చుకోవడమే లక్ష్యంగా చేసుకొని ప్రభుత్వం క్రమబద్ధీకరణ జీవో తీసుకువచ్చినట్టు తెలుస్తోంది. దీని ప్రకారం జీవీఎంసీ అధికారులు అనధికార నిర్మాణాల క్రమబద్ధీకరణకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. అయితే అనుమతులు లేకుండానే ధర్జాగా భవనాలు నిర్మించేసిన అక్రమార్కులు, మరి ప్రభుత్వం ఇచ్చిన జీవోను గౌరవించి, అధికారుల మాట విని క్రమబద్ధీకరణకు దరఖాస్తులు పెట్టుకుంటారా ? అన్న అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. అయితే ఎందుకొచ్చిన గొడవలే అని క్రమబద్ధీకరణకు సామాన్య, మధ్యతరగతికి చెందిన ప్రజలు ముందు కొచ్చేందుకు సిద్ధపడుతున్నా, కొందరు బడాబాబులు, అధికారపార్టీకి చెందినవారు మాత్రం క్రమబద్ధీకరణకు సిద్ధమౌతారా ? అంటే ప్రశ్నార్ధకమే. మరి ఇలాంటివారిపై జీవీఎంసీ అధికారులు ఎలాంటి చర్యలు చేపడతారు ? అన్నది కూడా అనుమానమే.

వర్జీనియాకు దీటుగా విశాఖ: చంద్రబాబు

అమరావతి: నిన్న ఒక్కరోజే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ.లక్షకోట్ల పెట్టుబడులతో ఒప్పందాలు జరిగాయని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. 9వ రోజు జన్మభూమి-మాఊరు కార్యక్రమంపై ముఖ్య మంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామసభలను విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో లక్షా 26వేల ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలు రానున్నాయని చెప్పారు. విశాఖలో డేటా సెంటర్ హబ్, డేటా సెంటర్ పార్కులు, సోలార్ పార్కులు రానున్నాయని.. వర్జీనియాకు దీటుగా విశాఖ మారుతుందని ఆయన అన్నారు. ప్రకాశం జిల్లాలో వివిధ సంస్థలు రూ.24,500కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయని తెలిపారు. ఆసియా పల్ప్ అండ్ పేపర్ మిల్లు వస్తోందని, దీని ద్వారా ప్రత్యక్షంగా 4,500మందికి, పరోక్షంగా 12వేల మందికి ఉపాధి కలగనుందని చెప్పారు.

50వేల మంది రైతులకు దీంతో ప్రయోజనం కలగనుందని సీఎం వివరించారు. రామాయపట్నం పోర్టు, భావనపాడు పోర్టులు రానున్నాయని.. లాజిస్టిక్స్ హబ్‌గా ఏపీ మారనుందన్నారు. ఉత్తరాంధ్ర, రాయల సీమలో పెద్దఎత్తున పరిశ్రమల ఏర్పాటు జరుగుతోందని, వెనుకబడిన జిల్లాలలో సంపద సృష్టిస్తున్నామని చెప్పారు. యువతకు భారీగా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, వీటన్నింటినీ ప్రజలకు వివరిం చాలని అధికారులకు సీఎం సూచించారు. టెలీకాన్ఫరెన్స్‌లో జిల్లాల కలెక్టర్లు, నోడల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కూటమి బంతికి మోడీ సిక్సర్

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికలలో తీవ్ర వ్యతిరేకత మధ్యన స్వల్ప ఆధిక్యంతో గెలుపును చూసిన తరువాత కేంద్రంలోని మోడీ సర్కార్‌కి గ్రాఫ్ పడిపోయిందని అంతా అనుకోవడం మొదలైంది. దాన్ని బాగా గ్రహించిన తెలుగుదేశం అధ్యక్షుడు చంద్రబాబు ప్రత్యేక హోదా కారణం చెప్పి గత ఏడాది బడ్జెట్ సెషన్లో ఆ పార్టీకి రాం రాం చెప్పి బయటకు వచ్చేశారు. ఆ తరు వాత ఏపీలో బీజేపీకి వ్యతిరేకంగా అగ్గి రాజేస్తూనే జాతీయ స్థాయిలో కూటమి కోసం ప్రయత్నాలు చేశారు. అలా కర్నాటకలో కాంగ్రెస్‌తో కన్ను కలిపి తెలంగాణాలో చెట్టపట్టాలు వేసుకుని హస్తం నీడన చేరి పోయారు. ఇక దేశంలో మిగిలిన పార్టీలను కూడా కాంగ్రెస్ గూటికి చేర్చేందుకు బాబు శాయశక్తులా ప్రయత్నాలు చేస్తున్నారు. దానికి తొలి అవాంతరంగా తెలంగాణా ఫలితాలు వచ్చాయి. అక్కడ తొడ కొట్టి మరీ కేసీయార్ రెండవ మారు గెలవడంతో బాబుకు పెద్ద స్ట్రోకే తగిలింది. మరో వైపు కేసీయార్ ఫెడరల్ ఫ్రంట్ అంటూ దేశాలు పట్టి తిరగడం కూడా బాబును కలవరపర చింది. అయితే కొంతలో కొంత ఊరట ఏంటంటే ఉత్తరాది రాష్టాలలో బీజేపీ ఓడి పోవడం. దాంతో కూటమికి ఏ దశలోనైనా అవకాశాలు ఉంటాయేమోనని బాబు అనుకుంటూ వస్తున్నారు. దాన్ని ఇపుడు చెల్లా చెదురు చేస్తూ బీజేపీ మోడీ మాస్టర్ స్ట్రోక్ ఇచ్చేశారు. బీజేపీ అమ్ముల పొది నుంచి వదిలిన అగ్ర వర్ణాలకు పది శాతం రిజర్వే షన్లు అన్నది బ్రహ్మాస్త్రమే అని చెప్పుకోవాలి. ఉత్తరాదిన బీజేపీ ఓడినా స్వల్పమైన ఓట్ల తేడానే అక్కడ ఉంది. అది కూడా నోటాకు అగ్ర వర్ణాలు చాలా చోట్ల ఓట్లు వేసి బీజేపీపీ కోపం అలా తీర్చుకున్నారు.

అంటే వారు వేరే పార్టీకి వేసేందుకు ఇష్టపడలేదన్నమాట. అటువంటి వారిని దారికి తెచ్చేందుకు మోడీ ప్రయోగించిన ఈ ఆయుధం ఇపుడు గురి తప్పకుండా లక్ష్యాన్ని చేదించింది. లోక్ సభ మాత్రమే కాదు, రాజ్యసభ కూడా ఈ బిల్లు పెద్ద మెజారిటీతో నెగ్గేసింది. దీంతో, ఈ బిల్లు చట్టం అవడం ఖాయంగా కనిపిస్తోంది. ఇది నిజంగా జాతీయ స్థాయిలో కూటమికి గట్టి దెబ్బగా మారితే మోడీ పార్టీ విజయావకాశాలను అమాంతం పెంచే విధంగా ఉండబోతోంది. ఇక కూటమి పేరిట పార్లమెంట్ లోనూ బయటా మోడీకి వ్యతిరేకంగా జట్టు కట్టిన వారే ఇపుడు ఈబీసీ బిల్లుకు మద్దతు ప్రకటించడం రాజకీయ అనివార్యత. అలా వారిని పద్మవ్యూహంలో పడేసి తాను అనుకున్న లక్ష్యం నెరవేర్చుకున్న గండర గండడు గా మోడీ నిలిచారు. ఇక వివిధ రాష్ట్రాల్లో కాపులు, ముస్లిములు ఇలా అగ్ర వర్ణాలు రిజర్వేషన్లు అడుగుతున్నారు. ఒక్క బిల్లుతో వారిని అందరినీ తన వైపుగా తిప్పుకున్న ఘనత కూడా మోడీకే దక్కుతుంది. అందువల్ల ఏపీ లాంటి రాష్ట్రాలో బీజేపీ వ్యతిరేకత గతం కంటే బాగా తగ్గవచ్చు. ఇక దేశంలో చూసుకుంటే మళ్ళీ హిందీ రాష్ట్రాలో ఆ పార్టీ పట్టు పెరగవచ్చు.

ఇప్పటికి కూడా దేశంలో నిర్వహించిన అనేక సర్వేలు మోడీ కూటమికి 250 సీట్లకు తక్కువ ఇవ్వడంలేదు. ఇపుడు ఈబీసీ అస్త్రంతో మోడీ టీం మ్యాజిక్ ఫిగర్ ని అవలీలగా దాటేసే అవకాశాలు చాలానే ఉన్నా యి. ఇక జాతీయ స్థాయిలో కూటమికి చిల్లేనని కూడా విశ్లేషణలు వస్తున్నాయి. రాహుల్ నాయకత్వం అంటే బాబు తప్ప మిగిలిన వారు ఒప్పడంలేదు. ఇక హిందీ బెల్ట్ లోని రాష్ట్రాలో కాంగ్రెస్ గెలిచినా ప్రధాని పేరు మీద సర్వేలు పెడితే మాత్రం మోడీకే మొగ్గు ఉంటోంది. అం టే లోక్ సభ ఎన్నికల్లో ఆ రాష్ట్రాలో సైతం రివ ర్స్ ఫలితాలు వస్తాయని తేలుతోంది.

మమత, మాయావతి వామపక్షాలు ఇలా అంతా కూడా ఎన్నికల తరువాత కూటములకే ప్రాధాన్యత అంటున్నారు. పక్కన ఉన్న ఒడిషా సీఎం నవీన్ పట్నాయక్ తాను ఏ కూటమిలోనూ ఇపుడు ఉండనని అంటున్నారు. అంటే రేపటి రోజున కేంద్రంలో మోడీ టీంకి మెజారిటీ తగ్గితే బయట నుంచి మద్దతు ఇచ్చి తన రాష్ట్రం పనులు చేసుకునేందుకు పట్నాయక్ వ్యూహాత్మకంగా వుంటారని తేలిపోతోంది. ఇక తెలంగాణాలో కేసీయార్‌కి ఎక్కువ ఎంపీ సీట్లు వసాయని సర్వేల ద్వారా తేలుతోంది. దాంతో, ఆయన సైతం చివరి నిముషంలో మోడీకే జై కొడతా రన్న మాట వినిపిస్తోంది. ఇలా చూసుకుంటే జాతీయ స్థాయిలో కాంగ్రెస్ కూటమికి విలువ ఏముంది.

దానికి అధికార కళ ఎలా వస్తుందన్నదానిపైనే ఇపుడు చర్చ సాగుతోంది. కొసమెరుపు ఏంటంటే ఈబీసీ బిల్లు ఆమోదం తరువాత కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ సిక్సర్ కొట్టాం, మరిన్ని అస్త్రాలు మా అమ్ములపొదిలో ఉన్నాయని అన్నారు. అవి కూడా బయట పెడితే కూటమి చెల్లా చెదురేనని అంటున్నారు. అంతే కాదు, రేపటి రోజున మోడీ స్థానంలో రాహుల్‌బాబును నిలిపి దర్జా చేయాలనుకుంటున్న చంద్రబాబు ఆశలు కూడా అవిరి కాక తప్పదంటున్నారు. ఏది ఏమైనా అఖరి నిముషంలో సిక్సర్ కొట్టే వాడే విజేత. ఆ లెక్కన చూసుకుంటే మోడీ మ్యాజిక్ మళ్లీ మొదలవుతుందేమో చూడాలి.

సిగ్గుతో తలదించుకునే పరిస్థితి ఇది

ఫైసల్ రాజీనామా నేపథ్యంలో భాజపాపై చిదంబరం ఫైర్

శ్రీనగర్: కశ్మీర్‌లో వరుస హత్యలు, ముస్లింలపై వివక్షను నిరసిస్తూ ఐఏఎస్ అధికారి షా ఫైసల్ రాజీనామా చేసిన నేపథ్యంలో భాజపా ప్రభుత్వంపై కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తోటి పౌరులే ఇలాంటి వ్యాఖ్యలు చేయడంతో మనం సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి వస్తోందంటూ ట్విటర్ వేదికగా ధ్వజమెత్తారు. 'షా ఫైసల్ రాజీనామా చేయడం విచారకరమే అయినా.. ఆయనకు నేను సెల్యూట్ చేస్తున్నా. ఫైసల్ చెప్పిన ప్రతి మాటా వాస్తవమే. ఆయన వేదనను యావత్ ప్రపంచం గుర్తిస్తుంది. కొద్ది రోజుల క్రితం పంజాబ్ మాజీ డీజీపీ జూలియో రిబెరో కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. అయినా పాలకుల నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. తోటి పౌరులే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వల్ల సిగ్గుతో, పశ్చాత్తాపంతో తలదించుకోవాల్సిన పరిస్థితి వస్తోంది' అని చిదంబరం మండిపడ్డారు. 2010 బ్యాచ్ ఐఏఎస్ టాపర్ షా ఫైసల్ (35) బుధవారం తన సర్వీసుకు రాజీనామా చేశారు.



విదేశాల్లో శిక్షణ పూర్తిచేసుకుని ఇటీవలే భారత్‌కు తిరిగి వచ్చిన ఆయన ప్రస్తుతం పోస్టింగ్ కోసం నిరీక్షిస్తున్నారు. రాజీనామా విషయాన్ని బుధవారం ఆయన తన ఫేస్‌బుక్ పేజీలో వెల్లడించారు. 'కశ్మీర్‌లో హత్యాకాండ కొనసాగు తోంది. వీటి నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం ఏ మాత్రం కృషి చేయడం లేదు. దేశంలో ముస్లింలు వివక్షకు, అణచివేతకు గురవుతున్నారు.

వారిని ద్వితీయశ్రేణి పౌరులుగా చూస్తున్నారు. వీటన్నింటిపై పోరాడేందుకు వీలుగా సివిల్ సర్వీస్‌ను విడిచిపెట్టాలని నిర్ణయించుకున్నా' అని ఫైసల్ పేర్కొన్నారు.

గాజువాకలో గాంధీకి నో వేకన్సీ

(మొదటి పేజీ తరువాయి)

నిధులతో నిర్మించిన ప్రహరీని రాత్రికి రాత్రే కూల్చేశారు. ఇందులోంచి కాంక్రీటు పిల్లర్లను నిర్మించి గోడను కట్టేశారు. అలాగే ఉక్కు స్థలాన్ని ఆక్రమించి విగ్రహానికి ముందు కాంక్రీటు పిల్లర్లు వేసి స్మృతి భవన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. విగ్రహానికి అడ్డొస్తుందన్న కారణంగా భారీ వృక్షాన్ని తొలగించారు. ఇది అడ్డుకొనేందుకు యత్నించిన అసిస్టెంట్ సిటీ ప్లాన్‌ర్‌కు ఎమ్మెల్యే హెచ్చరికలు జారీ చేశారు. ఉక్కు స్థలానికి జివిఎంసికి సంబంధమేంటని లాజీక్కు మాట్లాడేశారు. నిజానికి ఉక్కు నిర్వాసితుల నివాస గృహాల కోసం ఏర్పాటు చేసిన లేఅవుట్ ఇది. పునరావాస కాలనీలను ఉక్కు అభివృద్ధి చేసి స్థానిక సంస్థకు అప్పగించింది. పర్యవసానంగా సామాజిక స్థలాలు, పార్కులు, రోడ్డులు స్థానిక సంస్థకు దాఖలు పడ్డాయి. అక్కడ ఏమి చేయాలన్నా స్థానిక సంస్థ జివిఎంసి అనుమతి తప్పనిసరి. అలాగే ఎటువంటి నిర్మాణాలు చేపట్టాలన్నా ప్లానింగ్ అనుమతులు తప్పనిసరి. జివిఎంసి పరిధిలోని ఉక్కు నిర్వాసిత కాలనీలో విగ్రహం ఏర్పాటు చేయాలంటే జిల్లా కలెక్టర్ అధ్యక్షతన విగ్రహాల ఏర్పాటు కమిటీ అనుమతులు తప్పనిసరి. నిబంధనలు ఇంత కచ్చితంగా ఉన్నా అనుమతి లేకుండా విగ్రహం ఏర్పాటు, ప్లాన్ లేకుండా నిర్మాణాలు చేపట్టడం వంటి వాటిని అధికారులు అడ్డుకోలేక పోవడం విడ్డూరంగా ఉంది. చట్టం తన పని తాను చేసుకపోవడంతో ఏకంగా పులి భూలోకరెడ్డికి స్మృతి భవన్‌నే కట్టేస్తున్నారు. ఇది ఇలా ఉంటే ఏడాది క్రితం గాజువాక వంటిల్లు జంక్షన్‌లో మహాత్మా గాంధీ విగ్రహాన్ని జయంతి రోజు ప్రతిష్ఠించేందుకు బిసి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. అయితే విగ్రహ ప్రతిష్టకు కేవలం కొన్ని నిమషాల ముందు ఆఘమేఘాలపై వచ్చిన ప్లానింగ్ అధికారులు విగ్రహాన్ని తొలగించారు. ప్లాటుపారాన్ని కూల్చి వేశారు. పైగా మహాత్ముని విగ్రహాన్ని చెత్తతరలించే వాహనంపై జోనల్ కార్యాలయానికి తరలించడం నిర్వాహకుల మనసును కలిచివేసింది. మహాత్ముని విగ్రహానికే చోటు లేనప్పుడు పులికి చోటేలా ఇస్తారన్నది అధికారులే తేల్చాల్చి ఉంది. కాగా, గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో శ్రీ కృష్ణ దేవరాయులు, బిఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే విగ్రహాలను 14లక్షల రూపాయలు ఖర్చుతో తయారు చేయించారు.

గుంటూరు జిల్లా తెనాలి నుంచి ఈ విగ్రహాలను ఇక్కడకు తీసుకొచ్చారు. అయితే ఈ విగ్రహాలను ప్రతిష్ఠించకుండా జోనల్ కార్యాలయంలో ఉంచారు. ఎస్సీ, ఎస్టీ సంఘాలకు చెందిన నాయకులు ఏళ్ల తరబడి విగ్రహాలకు మోక్షం కల్గించాలని కోరుతున్నప్పటకీ విగ్రహాల ఏర్పాటు వివాదస్పదంగా మారుతుందన్న నెపంతో కాలయాపన చేస్తూ వచ్చారు. మహాత్మా మన్నించు! వీరింతే!!. కనీసం ఇప్పటికైనా అధికారులకు కనువిప్పు కలగాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

పోలీసుశాఖలో అవార్డులు ప్రకటించిన ఏపీ డీజీపీ

అమరావతి: పోలీసుశాఖలో ఏబీసీడీ అవార్డులను ఏపీ డీజీపీ ఠాకూర్ గురువారం ప్రకటించారు. ఇందులో నెల్లూరు పోలీసులు మొదటి స్థానంలో నిలిచారు. అలాగే రెండు, మూడు స్థానాల్లో విజయవా, చిత్తూరు పోలీసులు నిలిచారు. వీరికి సీఎస్ అనిల్ చంద్రపునీత్ అవార్డులను అందజేశారు.

స్కూల్ బస్సులో మంటలు...తప్పిన ముప్పు

గంగవరం: విశాఖపట్నంలో ఓ ప్రైవేటు బస్సుకు గురువారం పెను ప్రమాదం తప్పింది. గంగవరం నుంచి యారాడ వెళ్తున్న ప్రైవేటు స్కూల్ బస్సు ఇంజిన్‌లో ఒక్క సారిగా మంటలు చెలరేగాయి. మంటలను గుర్తించిన విద్యార్థులు వెంటనే అప్రమత్తమై బస్సు నుంచి కిందకు దిగిపోయారు. దీంతో ప్రాణనష్టం తప్పింది.

కూలిన వైసీపీ హోర్డింగ్..

మంత్రి అచ్చెన్నకు తప్పిన ముప్పు

శ్రీకాకుళం, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడుకి గురువారం పెద్ద ప్రమాదం తృటిలో తప్పింది. మంత్రి కాన్వాయ్‌లోని వాహనంపై వైసీపీ హోర్డింగ్ బోర్డు కూలి పడింది. మంత్రి ప్రమాద నుంచి సురక్షితంగా బయటపడగా.. నలుగురు టీడీపీ కార్యకర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. గురువారం మంత్రి ఇచ్ఛాపురంలో జరిగిన టీడీపీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. సోంపేట మండలం కొర్లాం నుంచి ఇచ్ఛాపురం వరకూ కొనసాగింది. ర్యాలీ ఇచ్ఛాపురం చేరుకోగానే.. ప్రజా సంకల్పయాత్ర ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన వైసీపీ హోర్డింగ్ కూలిపడింది.

ఆ హోర్డింగ్ నేరుగా మంత్రి వెళుతున్న కాన్వాయ్‌లోని వాహనంపై పడిపోయింది. మంత్రి ఆ వెనుకే ఉన్న వాహనంలో ఉండటంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. ఈ ఘటనలో నలుగురు కార్యకర్తలపై హోర్డింగ్ పడింది. వెంటనే అప్రమత్తమైన స్థానికులు, తోటి కార్యకర్తలు వారిని బయటకు లాగారు. ఘటనలో నలుగురు టీడీపీ కార్యకర్తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. మంత్రి అచ్చెన్నాయుడుకి ఏమి కాకపోవడంతో పార్టీ శ్రేణులు ఊపిరి పీల్చుకున్నాయి.

సంచలన వార్తా పత్రిక
లీడర్ విశాఖపట్నం సిటీ

ఎస్‌బీ లింగమూర్తికి డాక్టరేట్

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ పాడేరు పాలిటెక్నిక్ కళాశాల లెక్చరర్ డాక్టర్ ఎస్.బి. లింగమూర్తికి ప్రతిష్టాత్మకమైన ఆంధ్రవిశ్వ విద్యాల యం డాక్టరేట్ అవార్డు లభించింది. ఏయూ స్నాతకోత్సవాలు వేది కపై రాష్ట్ర మానవ వనరులశాఖామంత్రి గంటా శ్రీనివాసరావు చేతు లు మీదుగా లింగమూర్తికి వార్డు ప్రదానం చేశారు. ఈసందర్భంగా మంత్రి గంటాతోపాటు, ఏయూ ఉపకులపతి ఆచార్య జి.నాగేశ్వ రరావు,పలువురు ప్రముఖుల ఆయన్ని అభినందించారు.



వర్డెంట్ ఫార్మాలో ఇంటి దొంగలు

6.250 టన్నుల బల్క్ డ్రగ్స్ స్వాధీనం

జీఎంతో సహకరించిన ముగ్గురికి రిమాండ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నయీమ్ అస్మి

గాజువాక, న్యూస్‌లీడర్: పరవాడ జవహర్‌లాల్ నెహ్రు ఫార్మాసిటీలో వర్డెంట్ లైఫ్ సైన్సెస్‌లో బల్క్ డ్రగ్స్‌ను దారి మళ్లించి దొంగతనంగా విక్రయాలు జరిపిన జిఎం, ఎజిఎంలో సహ ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు వారి వద్ద నుంచి 250కిలోల బల్క్‌డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకొని వారిని రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు గాజువాక పోలీసుస్టేషన్ కాంప్లెక్స్‌లో నగర డిసిపి-2 నయీమ్ అస్మి నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పరవాడ జవహర్‌లాల్ నెహ్రు ఫార్మా సిటీలోని వర్డెంట్ లైఫ్ సైన్సెస్‌లో 6.25టన్నుల బల్క్‌డ్రగ్స్ దొంగతనం జరిగినట్టు కంపెనీ డైరక్టర్ శివరాం ప్రసాద్ పరవాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు గాజువాక క్రైం ఇన్‌స్పెక్టర్ కె పి నాయుడు పరవాడ ఎస్‌ఐ సంతోష్‌తో పాటు ఏడుగురు సిబ్బందిని దర్యాప్తుకు నియమించారు. ఈ బృందం పరిశోధించి పశ్చిమ గోదావరి జిల్లా అచంట గ్రామానికి చెందిన కమ్మ పరశురాం, గుంటూరు జిల్ల సత్తెనపల్లికి చెందిన అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రాయుడు, సూపర్‌వైజర్ కె.కోటపాడుకు చెందిన కింతాడ దేముడుబాబును అరెస్ట్ చేశారు. వీరి వద్ద నుంచి పది కిలోల ఒలిమి స్టార్టిన్ మెడాక్సిమిల్ పవడర్, 50కిలోల లావా సిట్రాజిన్ పవడర్, 100కిలోల స్టార్టారలిన్ హెచ్‌సిఎల్ పవడర్, 100కిలోల టెలామిస్టార్టన్ పవడర్, 3టన్నుల ఎండిసి సాల్వెంట్, 3టన్నుల ఐపిఏ సాల్వెంట్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ మొత్తం విలువ 22లక్షల రూపాయలుగా పేర్కొన్నారు. కాగా, వర్డెంట్ ఫార్మాకంపెనీలో ప్రతిరోజు సూపర్ వైజర్ దేముడు బాబు తన మోటారు సైకిల్‌పై పదికిలోల బల్క్‌డ్రగ్‌ను తీసుకెళ్లి తన వద్ద దాచిపెట్టాడు. అలాగే జిఎం, ఎజిఎంలు దేముడు బాబు వద్ద బల్క్‌డ్రగ్స్‌ను విక్రయించేందుకు దాచి వుంచగా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్‌నకు చెందిన నంగు వెంకటేశ్వరరెడ్డి కొనుగోలు చేసిన 100కిలోల టెలామిస్టార్టన్, 25కిలోల లావా సిట్రాజిన్ పవడర్‌ను స్వాధీనం చేసుకొని ఆతన్ని అరెస్ట్ చేసినట్టు చెప్పారు. సిబ్బందికి క్యాష్ రివార్డులుబల్క్‌డ్రగ్ కేసును శోధించిన సిబ్బందికి డిసిపి నయీమ్ అస్మి క్యాష్ రివార్డులు అందజేశారు. రివార్డులు అందుకున్న వారిలో పరవాడ ఎస్‌ఐ సంతోష్, గాజువాక ఇన్‌స్పెక్టర్ కె పి నాయుడు, 7గురు సిబ్బంది ఉన్నారు. విలేకరుల సమావేశంలో క్రైం ఎడిసిపి వి.సురేష్‌బాబు, ఎసిపి ప్రేమ కాజోల్, సిఐలు స్వామినాయుడు, పైడిపునాయుడులు పాల్గొన్నారు.

18 నుంచి పోరాటం ఉధృతం చేస్తాం

- అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి
- వైసీపీతోనే బాధితులకు న్యాయం
- బాధితుల బాసటకమిటీ రాష్ట్ర అధ్యక్షుడు అప్పిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న పేర్ల అప్పిరెడ్డి

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: అగ్రిగోల్డ్ బాదితులకు తక్షణమే న్యాయం చెయ్యకపోతే ఈనెల 18తేదీనుంచి నియోజకవర్గ స్థాయిలో నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వ మెడలు వంచైనా బాదితులకు న్యాయం చేస్తామని అగ్రిగోల్డ్ బాదితుల బాసటకమిటీ రాష్ట్ర అధ్యక్షుడు పేళ్ళ అప్పిరెడ్డి తెలిపారు. గురువారం వైసీపీ నగరకార్యాలయంలో అగ్రిగోల్డ్ బాదితుల బాసటకమిటీ ఆధ్వర్యంలో మీడియాసమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టులో ప్రవేశపెట్టని అగ్రిగోల్డ్ ఆస్తుల విషయమై ఈనెల 8వతేదీన అఫిడివిట్ వేస్తామని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు కుటుంబరావు చెప్పారని ఇప్పటివరకూ దానిపై స్పందించలేదన్నారు. ఇప్పటివరకూ కంపెనీ ఆస్తులు, అప్పులు ప్రకటించకపోవడం దారుణమన్నారు. ఎంతమంది బాదితులు వున్నారో కనీసం ప్రకటన కూడా చెయ్యలేదన్నారు. కోర్టుకు చూపించిన ఆస్తులని తక్షణమే స్వాదీనపరుచుకుని రూ.300కోట్లు బాదితులకు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈవ్యవహారంలో ప్రభుత్వ కుట్రదాగి వుందన్నారు. గతంలో అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తక్షణమే రూ.300కోట్లు ఇస్తామని రెండుసార్లు ప్రకటించి ఇప్పుడు ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంభిస్తుందన్నారు. ప్రభుత్వం పై పోరాటం చేసి, బాదితులకు అండగా నిలుస్తామన్నారు. రానున్న రోజుల్లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడినవెంటనే జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి అయిన ఆరునెలల్లో ప్రభుత్వంనుంచి రూ.1182 కోట్లు విడుదలచేసి 80శాతం మంది బాదితులకు న్యాయం చేస్తామన్నారు. మిగిలిన 20శాతం మందికి చెల్లించాల్సిన రూ.2800కోట్లకు టైంబాండ్ ఇచ్చి దానిప్రకారం చెల్లింపులు చేస్తామన్నారు. కంపెనీ డేటానంతటినీ ఆన్‌లైన్లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకూ బాదితులు 260 మంది చనిపోతే కేవలం 140మందికి మాత్రమే రూ.5లక్షలు చొప్పున ప్రభుత్వం ఇచ్చిందన్నారు. బాదితులు 19లక్షల మంది వున్నారని ముఖ్యమంత్రి అసెంబ్లీలో చెప్పినప్పటికీ కుటుంబరావు కేవలం 10లక్షల మందే వున్నారని తప్పుడు లెక్కలు చెబుతున్నారన్నారు. ఈ మీడియా సమావేశంలో విశాఖపార్లమెంటరీ నియోజకవర్గం అగ్రిగోల్డ్ బాదితుల బాసటకమిటీ అధ్యక్షుడు నడింపల్లి కృష్ణంరాజు, కన్వీనర్లు మొల్లి అప్పారావు,దాడి సత్యన్నారాయణ, పామేటి బాబ్జీ, పీతల వాసు పాల్గొన్నారు.

విజ్ఞాన్‌లో పారిశ్రామిక శిక్షణ



సదస్సులో మాట్లాడుతున్న వక్తలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : దువ్వాడ విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం టెక్ ఎంట్రెప్రెన్యూర్‌షిప్-ఇడియాథాన్‌పై వర్క్‌షాప్ నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన టై గ్రాడ్ సంస్థ ఏర్పాటుచేసిన ఈ వర్క్‌షాప్‌కి ఈ సహాయ్ సంస్థ వ్యవస్థాపకులు, ముఖ్య కార్యనిర్వహణాధికారి హరిభరద్వాజ్, క్రాస్ బోర్డర్స్-రియల్‌షాపీ సహాయ వ్యవస్థాపకులు, చీఫ్ స్టాటజీ ఆఫీసర్ సుబ్బరాజు పేరిచర్ల ముఖ్య అతిథులుగా విచ్చేసారు. ఎంబిఎ, ఇంజినీరింగ్ విద్యార్థులకు టెక్ ఎంట్రెప్రెన్యూర్ షిప్‌పై అవగాహన కల్పించారు. హరిభరద్వాజ్ మాట్లాడుతూ పుట్టుకతో ఎవరు వ్యాపారవేత్తలు కారని, చిన్నప్పటినుంచి అభిరుచి స్వీకరించి తీవ్రమైన కృషి చేస్తేనే ఇంట్రెప్రెన్యూర్‌షిప్‌గా ఎదిగే అవకాశముందన్నారు. వ్యాపార వేత్తలుగా ఎదగాలనే ఆసక్తి ఉన్నవారికి టైగ్రాడ్ ద్వారా శిక్షణనిస్తున్నట్టు వక్తలు చెప్పారు. ఎంట్రెప్రెన్యూర్‌షిప్ దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని యువతరం ఆ దిశగా ప్రయత్నించి ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞాన్ సంస్థ సీఈఓ కె పవన్‌కృష్ణ అన్నారు. దీనిలో భాగంగా టై గ్రాడ్ సంస్థతో అవగాహన ఒప్పందం చేసుకున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి సతీష్, ఎంట్రెప్రెన్యూర్‌షిప్ డెవలప్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ హరిగోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో దేశభక్తి పెరగాలి

మంత్రి గంటా శ్రీనివాసరావు



విగ్రహాలను పరిశీలిస్తున్న మంత్రి గంటా

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: విద్యార్థులలో దేశభక్తి పెరగాలని అనుగుణంగా ఉపాధ్యాయులు విద్యాబోధనతో పాటు స్వాతంత్ర్య అమరవీరల గురించి ఎప్పటికప్పుడు బోధించాలని స్థానికమంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. గురువారం సిరిపురం వుడా చిల్డ్రన్స్ దియేటర్లో మహాత్మగాంధీ విగ్రహాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. బీమిలి నియోజకవర్గంలో వున్న 212 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు విగ్రహాల పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన విగ్రహాల పంపిణీ అనంతరం మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహాత్మగాంధీ విగ్రహాలను ఇచ్చిన దాతలను అభినందించారు. స్వాతంత్ర్యసమరయోదుల త్యాగాలు, పోరాటాలు తదితర అంశాలను బోదించి విద్యార్థుల్లో దేశభక్తి నింపాలన్నారు. ఈకార్యక్రమంలో జెడ్‌పీ చైర్‌పర్సన్ లాలం భవానీ, ఏయూవీసీ నాగేశ్వర్రావు, డిఈవో లింగేశ్వరరెడ్డి, డిప్యూటి డిఈవో ప్రేమ్‌కుమార్, సర్వశిక్షాఅభియాన్ పీవో సన్యాసిరావు, బొడ్డేటి కాశీవిశ్వనాదం అధికసంఖ్యలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కల్లబొల్లి వాగ్ధానాలు చేయడం సరికాదు

మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

తిప్పల శాంతారాం



సమావేశంలో మాట్లాడుత్ను తిప్పల శాంతారాం

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ ఎన్నో ఏళ్లుగా మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తున్నా, ప్రభుత్వం పట్టీపట్టనట్లుగా ఉండటం మత్స్యకారులను చులకనగా చూడట మేనని మత్స్యకారుల ఎస్టీ సాధన సమితి నాయకుడు తిప్పల శాంతారాం పేర్కొన్నారు. గురువారం వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మత్స్యకారులు దీనస్థితి కి చేందానికి, దౌర్భాగ్య పరిస్థితులు ఎదుర్కోవడానికి కారణం మన రాష్ట్రంలో ఇప్పటి వరకు పరిపాలించిన ప్రభుత్వాలు అని అన్నారు. 2014 ఎన్నికల్లో బిజెపితో పొత్తు పెట్టుకొని రెండోవైపు పవన్ కళ్యాణ్ గారితో మీరు ఎంత శాతం ఓట్లు సంపాదించుకున్నారు? అంటూ సీఎం చంద్రబాబును ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. చంద్రబాబు చెప్పే కల్లబొల్లి మాటలు ఇక నమ్మ బోమని ఆయన అన్నారు. సమావేశంలో మత్స్యకార సంఘాల నాయకుడు కంటు ముచ్చు తాతా రావు మాట్లాడుతూ మత్స్యకారులు ఇదివరలో 56 రోజుల సుదీర్ఘ ధర్నాలు నిర్వహించి తమ నిరసనలు తెలిపినా చంద్రబాబు ప్రభుత్వం మాత్రం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పనిసరిగా తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. మత్స్యకారులకు చిన్నాచితకా స్కీములు, పెన్షన్లు ద్వారా గాలం వేసి ఓట్లను దండుకొనే ప్రయత్నాల్ని సీఎం చంద్రబాబు మానుకోవాలని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎలాగైతే ఎకనామికల్ వీకర్ సెక్షన్ అని చెప్పి ఎలాంటి కమిషన్ లేకుండా రెండు రోజుల్లో రిజర్వేషన్ కల్పించిందో అలాగే ఎటువంటి కమిషన్లు వెయ్యకుండా తగిన న్యాయం చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేయవలసి వస్తుందని, ఎన్నికలు సమీపిస్తున్న వేళ తమ తడాఖా చూపిస్తామని, ఈ సందర్భంగా మత్స్యకార నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో మత్స్యకార నాయకులు పేర్ల విజయ్ చందర్, మూగి శ్రీరామ్మూర్తి, వాసుపల్లి జానకిరామ్, మూగి శ్రీనివాస్, మూగి శ్రీ రామ్, తెడ్డుశంకర్ , భోగి సూర్యనారాయణ, దాసు, పాల్గొన్నారు.

పిల్లల పెంపకంలో జాగ్రత్తలు అవసరం

రీజనల్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: పాఠశాలల్లోఉపాద్యాయులు, ఇంటి వద్ద తల్లిదండ్రులు పిల్లలను సంరక్షించే విషయంలో తగుజాగ్రత్తలు తీసుకోవాలని రీజనల్ ఫైర్ ఆఫీసర్ ఆర్.శ్రీనివాసులు తెలిపారు. గురువారం రాంనగర్ శ్రీచైతన్య పాఠశాలలో గాజువాకకు చెందిన హేమంత్ రాజా తయారుచేసిన బోర్‌సేఫ్టీ పరికరాన్ని పరిశీలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫైర్‌సేఫ్టీపై విద్యార్థులకు ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. అగ్నిప్రమాదాలు సంభవించినపుడు ఎలా అప్రమత్తంగా వుండాలి, ప్రమాదనివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. కేవలం 20నిమషాల్లో బోర్‌బావిలో పడిన పసిపిల్లలను కాపాడే యంత్రసామగ్రిని తయారుచేసిన హేమంత్‌ని అభినందించారు. ప్రపంచవ్యాప్తంగా ఇంత టెక్నాలజీతో తొలిసారిగా విశాఖలోనే ప్రవేశపెట్టడం ఆనందదాయకమన్నారు. ఈకార్యక్రమంలో చైతన్యఏజీఎం ఎంవీ సురేష్, ప్రిన్సిపల్ బానుగణేష్, అగ్నిమాపక సిబ్బంది రాంప్రకాష్,కృపవరం, మాదవనాయుడు, సురేంద్ర ఆనంద్, ప్రశాంత్‌కుమార్, ఎన్ గోపీకృష్ణ పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి సంఘాలపై చర్యలు తీసుకోవాలి

ఎపియుఎస్ఎంఎ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి



మాట్లాడుతున్న రామకృష్ణారెడ్డి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: సమ్మె నెపంతో పాఠశాలలపై బౌతికదాడులు చేసిన విద్యార్థిసంఘాలచర్యలను ఖండిస్తున్నామని తక్షణమే ప్రభుత్వం స్పందించి సంఘాల నేతలపై తగుచర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ కృష్ణారెడ్డి డిమాండ్‌చేశారు. గురువారం విజెఎఫ్‌లో మిడియాసమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 8,9 తేదీలలో నిర్వహించిన దేశవ్యాప్తసమ్మెలో బాగంగా కర్నూలు ఆధోనిలో ఆల్ఫా పాఠశాల ను తక్షణమే మూసివేయాలని బెదిరిస్తూ పాఠశాల ఫర్నిచర్ ద్వంసం చేయడమే కాకుండా అడ్డొచ్చిన సిబ్బందిపై బౌతికదాడికి పాల్పడటం దారుణమన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి బాద్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ ఎంవీవీ సత్యన్నారాయణ, సెక్రటరీ ఎస్ శ్రీనివాసరావు, జాయింట్ ట్రెజరర్ జి శేషగిరిరావు పాల్గొన్నారు.

గంపల గిరిధర్ సమక్షంలో

పలువురు 'జనసేన'లో చేరిక

29వ వార్డులో పెద్దఎత్తున సేవా కార్యక్రమాలు



పేద మహిళలకు చీరలు అందజేస్తున్న గిరిధర్

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ జనసేన రాష్ట్ర కో కన్వీనర్, దక్షిణ నియోజక వర్గం నాయకులు గంపల గిరిధర్ సమక్షంలో జీవీఎంసీ 29 వ వార్డుకు చెందిన పలువురు జనసేన పార్టీలో గురువారం చేరారు. ఈసందర్భంగా ఆ వార్డులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గిరిధర్ జనసేన కండువా కప్పి పార్టీలో చేరినవారిని సాదరంగా స్వాగతం పలికారు. అంతుకుముందు పార్టీజెండాను ఎగురవేసి సెల్యూట్ చేశారు. అనంతరం జరిగిన కార్య క్రమంలో పెద్దఎత్తున మహిళలు, యువతీ, యువకులు చేరారు. ఈసం దర్భంగా గంపల గిరిధర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జనసేన అధి కారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. అధికార టీడీపీ, ప్రతిపక్ష వైసీపీ పార్టీల వైఖరితో ప్రజల విసిగిపోయారని, పవన్ కల్యాణ్ ఏర్పాటుచేసిన జనసేన పార్టీకి అంతా బ్రహ్మరథం పడుతున్నార న్నారు. . కార్యక్రమంలో భాగంగా సంక్రాంతి పురష్కరించుకొనిపేద మహిళలకు గంపల గిరిధర్ చేతులు మీదుగా చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, 29 వ వార్డుకు చెందిన అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెలో పాల్గొన్న వారందరికి అభినందనలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జనవరి 8 9 తేదీల్లో తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేస్తున్నామని స్టీల్ ప్లాంట్ గుర్తింపు యూనియన్ అధ్యక్షులు జె అయోధ్యరామ్ అన్నారు. ఈనేపధ్యంలో స్టీల్‌ప్లాంట్ పైలాన్‌వద్ద సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో అయోధ్యరావమ్ మాట్లాడుతూ విశాఖ ఉక్కులో ఉన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా సమ్మెను ఒక్కరోజుకి కుదించామన్నారు. ఒక రోజు డిమాండ్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసినట్టు వెల్లడించారు. హెచ్ ఆర్ఎ, పెన్షన్ సమస్యలను పరిష్కరించాలన్నారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి వైటీదాసు, మంత్రి రాజశేఖర్, డి ఆదినారాయణ ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మికవర్గం పోరాటం చేసిందని తమ ప్రసంగాల్లో తెలిపారు. ఈ సమ్మెలో దేశవ్యాప్తంగా 20కోట్ల మంది పాల్గొ న్నట్టు వివరించారు. ప్రభుత్వ విధానాలకు కార్మికులంతా ఐకమత్యంగా పోరాటస్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జె సింహాచలం, మురళీరాజు, జి బోసుబాబు, గణపతిరెడ్డి, సిహెచ్ సన్యాసిరావు, రామ్‌కుమార్, డి సురేష్‌బాబు, పరంధామయ్య, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణ సామాజిక భవనం ప్రారంభం



గోపాలపట్నం,న్యూస్‌లీడర్ : 66వ వార్డు కొత్తపాలెం వద్దనున్న ఆదర్శనగర్‌లో సామాజిక భవనాన్ని పున: ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ పెతకంశెట్టి గణబాబు ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపయోగంగా ఉన్న సామాజిక భవనాన్ని మరమత్తులు చేసి శ్రీసాయి నాయీ బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులకు అందచేసారు. 66వ వార్డు ప్రాంతంలో ఉన్న నాయీ బ్రాహ్మణులు ఈ భవనం ఉపయోగించుకోవచ్చన్నారు. ఆదరణపధకం ద్వారా నాయీ బ్రాహ్మణులకు వివిధ రకాల పనిముట్లు అందచేసిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదన్నారు. బీసీలకు టీడీపీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసీ ఛైర్మన్ పెతకం శెట్టి శ్యామ్‌సుధాకర్, టిడిపీ అధ్యక్షుడు బొడ్డేటి విజయ్, దాడి సురేష్, వెంకటరమణ, సంఘం అధ్యక్ష కార్యదర్శులు మేడిశెట్టి దేముడు, మల్లువలస రాము తదితరులు పాల్గొన్నారు.

ఏ1 ముద్దాయిని ప్రజలు నమ్మరు : కలిశెట్టి



శ్రీకాకుళం,న్యూస్‌లీడర్ వైకాపా అధినేత పాదయాత్ర ఆరంభం నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు గారిపై వ్యక్తిగత,నిరాధార ఆరోపణలుకు పరిమితమయ్యారే తప్ప ప్రజా సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేయలేదు.పాదయాత్రకు ప్రజల మద్దతు లభించకపోవడమే కాక,జగన్మోహన్ రెడ్డిగారు ఇచ్చిన హామీలును ప్రజలు నమ్మలేదు.అతనిని నమ్మలేదనే ఆవేశంలో రాష్ట్ర ప్రజలు ఇంకెవరిని నమ్మకూడదు అనుకోవడం ఆయన అవివేకం.రాష్ట్ర అభివృద్ధికి అహర్నిసలు కృషి చేస్తున్న బాబు గారిని నమ్మకుండా,వేల కోట్లు రూపాయల అక్రమాస్తులులో ప్రధాన నిందితుడిగా ఉన్న మిమ్మల్ని నమ్మాలా అని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి సభ్యులు, ఉత్తరాంధ్ర నాయకత్వ శిక్షణా శిబిరం డైరెక్టర్ కలిశెట్టి అప్పలనాయుడు వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డిగారిని సూటిగా ప్రశ్నించారు. అభివృద్ధి,సంక్షేమ పథకాలుతో రాష్ట్ర ప్రజలు సంతృప్తిగా ఉన్నారు.ప్రజా రాజధాని అమరావతి నిర్మాణం కొరకు,భావితరాల భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రజలంతా చంద్రన్నా మీతోనే మేమంతా అంటున్నారు.ప్రజలుకు ఎవరిని నమ్మాలో,ఎవరిని నమ్మకూడదో తెలుసునని,జగన్మోహన్ రెడ్డిగారిని నమ్మడంలేదనే విషయం గమనించాలి అన్నారు.చంద్రన్న హయాంలో అన్ని వర్గాల ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారు.రైతు రుణమాఫీతో రైతులుకు ఉపసమనం కల్పించడమే కాక,ప్రాజెక్టులును పూర్తి చేసి సాగు, తాగు నీరును అందిస్తున్నారు.మీ తండ్రి వలన,మీ వలన సాధ్యం కాని పనిని పులివెందులకు నీటిని అందించి,పులివెందుల ప్రజల నీటి కష్టాలును తీర్చిన ఘనత చంద్రబాబు గారిది. జగన్మోహన్ రెడ్డిగారు మిమ్మల్ని దేనికి నమ్మాలో ప్రజలుకు తెలియజేయండి.

12న రంగుల రంగవల్లి పోటీలు



విశాఖపట్నం,న్యూస్‌లీడర్ తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను భావితరా లకు అంది చాలన్న సదుద్దేశంతో సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని వా జి ఛానెల్ ఆధ్వర్యంలో ఈ నెల 12న రంగుల రంగవల్లి రంగోలి పోటీలు నిర్వహిస్తున్నారు. నగరంలోని ఎంవీపీ కాలనీలోని ఏఎస్ రాజా మహిళా జూనియర్ కళాశాల మైదానం వేదికగా ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రంగోలి పోటీలకు సంబంధించి గురువారం వాజి కార్యాలయంలో ఛానల్ మేనేజింగ్ డైరక్టర్ గణపతినీడి శ్రీనివాసరావు చేతులు మీదుగా పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీల్లో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.నాలుగు విలువైన బహుమతులతో పాటు వంద ప్రోత్సా హక బహుమతులను అందచేయనున్నామని ఆయన తెలిపారు. రంగోలి పోటీల్లో పాల్గొనదలచిన మహిళలు తమ కార్యాల యాన్ని సంప్రదించాలని కోరారు.లేదా 08912714445, 2724445 ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేయించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు సంస్థ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్

ఎడిటోరియల్

పంచాంగం

శ్రీ విళంబి నామ సంవత్సరం,
దక్షిణాయనం,
హేమంత ఋతువు
పుష్య మాసం
శుక్ల పక్షం

పంచమి సా.7-55 వరకు
పూర్వాభాద్ర పూర్తి
వర్జ్యం మ.1-02 నుండి 2-49 వరకు
దు.ము: ప. 8-42 నుండి 9-35 వరకు
పు.దు.ము మ. 12-22 నుండి 1-18 వరకు
రా.కా.ప 10-37 నుండి 12-11 వరకు

విశాఖపట్నం

శుక్రవారం 11 -1-2019


పౌరసత్వ బిల్లు

జాతీయ రాజకీయపక్షాలు ప్రాంతీయ భావనలను ఏ మాత్రం పట్టించుకోవని, అవసరమైతే దేశంలోని భిన్నజాతుల ప్రయోజనాలను దెబ్బకొట్టడానికి ఏ మాత్రం వెనుకాడవని పౌరసత్వ (సవరణ) బిల్లు ద్వారా మరోసారి రుజువైంది. అధికారపక్షమైన బీజేపీ అనేక అభ్యంతరాల మధ్య లోక్‌సభలో ఈ వివాదాస్పద బిల్లును ఆమోదింపజేసింది. తమ ప్రాంతంలోనే తాము అల్ప సంఖ్యాకులుగా మారిపోతున్నామనే భయాందోళనలతో అస్సామీయులు కొన్నేండ్లపాటు ఉద్యమించిన నేపథ్యంలో 1985లో ప్రధాని రాజీవ్‌గాంధీ, అఖిల అసోం విద్యార్థి సంఘం సంతకాలతో అసోం ఒప్పందం కుదిరింది. 1971 ప్రాతిపదికగా విదేశీయుల గుర్తింపు జరుగాలనేది ఈ ఒప్పందంలోని కీలకాంశం. కానీ లోక్‌సభ ఆమోదించిన పౌరసత్వ సవరణ బిల్లు చట్టరూపం దాలిస్తే అసోం ఒప్పందమే నిర్వీర్యమైపోతుంది. 1971 మార్చి 24 అర్ధరాత్రి తర్వాత బంగ్లాదేశ్ నుంచి అసోంలో ప్రవేశించినవారిని గుర్తించడానికి వీలుగా జాతీయ పౌరసత్వ పట్టికను తాజాగా చేయాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకు కూడా ఈ పౌరసత్వ సవరణ బిల్లు విరుద్ధమైంది. అసలు జాతీయ పౌరసత్వ పట్టికనే ఈ బిల్లు నిరర్థకం చేస్తుంది. కొన్ని మతాల వారికి పౌరసత్వానికి అరులుగా చెబుతూ ఒక మతాన్ని మినహాయించడం కూడా లౌకిక విధానాలకు విరుద్ధమనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. పౌరసత్వ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా అసోంతో సహా ఈశాన్యంలోని జాతులన్నీ భగ్గున ఆగ్రహం వ్యక్తం చేశాయి. బంద్‌లు, నిరసనలు వెల్లువెత్తాయి. అసోం గణపరిషత్ బీజేపీతో తెగతెంపులు చేసుకున్నది. బీజేపీకి మిత్రపక్షాలుగా ఉన్న ఇండిజినస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర, నేషనల్ పీపుల్స్ పార్టీ ఆఫ్ మేఘాలయ, మిజో నేషనల్ ఫ్రంట్ తదితర ప్రాంతీయ పక్షాలన్నీ బిల్లు పట్ల ఆగ్రహంగా ఉన్నాయి. మేఘాలయ, మిజోరం ప్రభుత్వాలు బిల్లును వ్యతిరేకిస్తూ తీర్మానాలు చేశాయి. నాగాలాండ్‌లోని ఎడీపీపీ-బీజేపీ ప్రభుత్వం ఈ బిల్లుపై పునరాలోచించుకోవలసిందిగా కేంద్రాన్ని కోరాలని నిర్ణయించాయి. మిజోనేషనల్ ఫ్రంట్ నాయకుడు, మిజోరం ముఖ్యమంత్రి జోరామ్‌తంగ ఈ బిల్లును ప్రమాదకరమైనదని అభివర్ణించారు. ఈ బిల్లు కనుక చట్టరూపం పొందితే పొరుగున ఉన్న బంగ్లాదేశ్ నుంచి అనేకమంది బౌద్ధ మతస్తులు అక్రమంగా వలసవచ్చిన మిజోరంకు సమస్యలు తప్పవని ఆయన ఆందోళన వెలిబుచ్చారు. అసోంలోని 30 తెగలు ఆందోళనకు మద్దతు ఇచ్చాయి. ఈశాన్య రాష్ట్రాల విద్యార్థి సంఘాలకు ప్రాతినిధ్యం వహించే నెసో (ఈశాన్య విద్యార్థి సంఘం) కూడా బంద్‌కు మద్దతు ఇచ్చింది. అసోంలోని కృషక్ ముక్తి సంగ్రామ్ సమితి ఆధ్వర్యంలోని దాదాపు డెబ్బయి సంఘాలు అసోం ఆర్థిక దిగ్బంధానికి పిలుపు ఇచ్చాయి. రాష్ట్రం నుంచి పెట్రోలియం, అటవీ ఉత్పత్తులతో పాటు, బొగ్గు, సున్నపురాయి నిక్షేపాల ను బయటకు తరలించకుండా నిరోధిస్తామని ప్రకటించాయి. స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచి ఈశాన్య ప్రాంతంలోని వివిధ జాతులు, తెగలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంఘాలన్నీ ఏకతాటిపై నడిచి ఆందోళన చేపట్టడం ఇదే మొదటిసారి. దేశ విభజన సమయంలో పాకిస్థాన్ నుంచి అనేకమంది పశ్చిమ రాష్ట్రాల్లోకి ప్రవేశించారు. ఇదేరీతిలో తూర్పు పాకిస్థాన్ లేదా బంగ్లాదేశ్ నుంచి రెండు దశల్లో అక్కడి నుంచి వలస సాగింది. అక్కడినుంచి వచ్చిన కొన్ని మతాల వారికి ఆశ్రయం ఇవ్వడాన్ని ఎవరూ వ్యతిరేకించలేదు. కానీ అసోం, ఇతర ఈశాన్య రాష్ట్రాల సమస్య వేరు.

ఎన్నికల రిజర్ ‘వేషమేనా’

రిజర్వేషన్ల మీద కూడా చాలా చర్చ జరుగు తూనే ఉంది. అయితే..2009లో సురేష్ టెండూల్కర్ కమిటీ దేశంలో గ్రామీణ దారి ద్ర్య రేఖ నెలకు రూ. 447 గానూ, పట్టణ దారిద్ర్యరేఖ నెలకు రూ. 579 గానూ లెక్కవేసింది. మారుతున్న ధరలకు అనుగుణంగా పేదరికాన్ని లెక్కవేయ టానికి టెండూల్కర్ కమిటీ సూచించిన పద్ధతి ప్రకారం.. ప్రణాళికా సంఘం 2011లో సుప్రీంకోర్టుకు ఒక నివేదన సమర్పించింది. పట్టణ ప్రాంతాల్లో తలసరి వినియోగం రోజుకు రూ. 33, గ్రామీణ ప్రాంతాల్లో తలసరి వినియోగం రూ. 27కు మించి ఉన్న వారిని పేదలుగా గుర్తించబోం అన్నది ఆ నివేదన సారాంశం.దీనిపై విమర్శలు రావటంతో ప్రణాళికా సంఘం.. పేదరికం లెక్కలను పనఃపరిశీలించటానికి సి.రంగరాజన్ నేతృ త్వంలో నిపుణుల కమిటీని నియ మించింది. ఆ కమిటీ.. 2015లో సమర్పించిన నివేదిక ప్రకారం. గ్రామీణ ప్రాంతాల్లో రోజుకు రూ. 32 తలసరి వినియోగం, పట్టణ ప్రాంతాల్లో రోజుకు రూ. 47 తలసరి వినియోగం దారిద్ర్యరేఖ కిందకు వస్తుంది.

అగ్ర కులాల్లో పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఇప్పుడు సంచలనంగా మారింది. ఈ రిజర్వేషన్లు వర్తింపచేయటానికి నిర్ణయించిన అర్హతలు ఎంతవరకూ సమంజసం అన్నది చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ తాజా నిర్ణయం ప్రకారం.. వార్షిక ఆదాయం రూ. 8,00, 000 - అంటే నెల వారీ ఆదాయం రూ. 66,666 - రోజుకు రూ. 2,222 లోపు ఆదాయం గల వారు.. ఐదెకరాల లోపు పొలం, వెయ్యి గజాల లోపు నివాస స్థలం, 200 గజాల లోపు విస్తీర్ణంలో ఇల్లు ఉన్న వారు.. ఆర్థికంగా బలహీనులని - అంటే పేదలు అని కేంద్ర ప్రభుత్వం చెప్తోంది. అంతర్జాతీయ స్థాయిలో నిర్వచనాలు, లెక్కల సంగతి పక్కన పెడితే.. దేశంలో పేదరికానికి అధికారిక నిర్వచనం, అంచనాల మీద కూడా చాలా చర్చ జరుగుతూనే ఉంది. అయితే.. 2009లో సురేష్ టెండూల్కర్ కమిటీ దేశంలో గ్రామీణ దారిద్ర్య రేఖ నెలకు రూ. 447 గానూ, పట్టణ దారిద్ర్యరేఖ నెలకు రూ. 579 గానూ లెక్కవేసింది. మారుతున్న ధరలకు అనుగుణంగా పేదరికాన్ని లెక్కవేయటానికి టెండూల్కర్ కమిటీ సూచించిన పద్ధతి ప్రకారం..



ప్రణాళికా సంఘం 2011లో సుప్రీంకోర్టుకు ఒక నివేదన సమర్పించింది. పట్టణ ప్రాంతాల్లో తలసరి వినియోగం రోజుకు రూ. 33, గ్రామీణ ప్రాంతాల్లో తలసరి వినియోగం రూ. 27కు మించి ఉన్న వారిని పేదలుగా గుర్తించబోం అన్నది ఆ నివేదన సారాంశం.దీనిపై విమర్శలు రావటంతో ప్రణాళికా సంఘం.. పేదరికం లెక్కలను పనఃపరిశీలించటానికి సి.రంగరాజన్ నేతృత్వంలో నిపుణుల కమిటీని నియమించింది. ఆ కమిటీ.. 2015లో సమర్పించిన నివేదిక ప్రకారం. గ్రామీణ ప్రాంతాల్లో రోజుకు రూ. 32 తలసరి వినియోగం, పట్టణ ప్రాంతాల్లో రోజుకు రూ. 47 తలసరి వినియోగం దారిద్ర్యరేఖ. ఈ లెక్కల ప్రకారం చూస్తే.. పట్టణ ప్రాంతాల్లోనే వార్షిక తలసరి వినియోగం రూ. 17,155 మించిన వారిని పేదలుగా పరిగణించరు. మరి.. వార్షిక ఆదాయం రూ. 8,00,000 వరకూ ఉన్న వారిని ప్రభుత్వం పేదలుగా ఎలా పరిగణిస్తోంది? అని పరిశీలకులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ 2018 సెప్టెంబర్‌లో సవరించిన కనీస వేతనాల ప్రకారం.. వ్యవసాయ రంగంలో పనిచేసే వారిలో.. నైపుణ్యం లేని వారికి రోజు వారీ వేతనం గరిష్టంగా రూ. 355 గానూ.. అత్యంత నైపుణ్యం ఉన్న వారికి గరిష్టంగా రూ. 467 గానూ ఉన్నాయి. అంటే.. సంవత్సరంలో 365 రోజులూ పనిచేసినా అత్యంత నైపుణ్యమున్న వ్యవ సాయ కూలీ వార్షిక ఆదా యం రూ. 1,75, 455 మాత్రమే. మరోవైపు.. ఏడో కేంద్ర వేతన సం ఘం (సీపీసీ) సిఫా రసు ప్రకారం దేశం లో కనీస వేతనం నెలకు రూ. 18, 000 గా ఉంది. అంటే వార్షిక కనీస వేతనం రూ. 2,16,000. అంటే.. పట్టణ దారిద్ర్యరేఖ లెక్క ప్రకారం వార్షిక తలసరి వినియోగం రూ. 17,155 తో పోలిస్తే.. వీరెవరూ పేదల కిందకు రారు. ఆ లెక్కన రూ. 8,00,000 లోపు వార్షిక ఆదాయం ఉన్న వారిని పేదలుగా పరిగణించేటట్ల యితే.. కనీస వేతనాలను కూడా అదే స్థాయిలో నిర్ణయించాలి కదా అన్నది విమర్శకుల ప్రశ్న. ఇక దేశంలో పనిచేస్తున్న వారిలో 82 శాతం మంది మహి ళలు, 92 శాతం మంది పురుషుల నెల వారీ ఆర్జన రూ. 10,000 లోపే ఉందని అజీం ప్రేమ్‌జీ యూని వర్సిటీ స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇన్ ఇండియా 2018 నివే దిక చెప్తోంది. అంతేకాదు.. క్రెడిట్-సుసీ వార్షిక ప్రపంచ సంపద నివేదిక 2018 ప్రకారం.. భార తదేశంలో 91 శాతం మంది వ్యక్తిగత సంపద 10, 000 డాలర్ల (2019 జనవరి 9వ తేదీ లెక్క ప్రకారం రూ.7,01,350) లోపే ఉంది. కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయం ప్రకారం ఈ లెక్కను పరిగణలోకి తీసుకుంటే దేశ జనాభాలో కనీసం 91 శాతం మంది పేదలే అవుతారు. దేశంలో వ్యక్తిగత వార్షిక ఆదాయం రూ. 2.5 లక్షలు దాటితే కేంద్ర ప్రభుత్వం ఆదాయ పన్ను వసూలు చేస్తోంది. వార్షికంగా రూ. 2.50 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకూ ఉన్న ఆదాయం మీద ఐదు శాతం (5 శాతం మినహాయింపు పోను) పన్ను వసూలు చేస్తోంది. అదే రూ. 5,00,000 నుంచి రూ. 10 లక్షల వరకూ వార్షిక ఆదాయం ఉంటే 20 శాతం పన్ను వసూలు చేస్తోంది. అంటే.. వార్షిక ఆదాయం రూ. 8,00,000 ఉన్న ఒక వ్యక్తి.. ఎటువంటి పన్ను రాయితీలూ లేకపోతే సంవత్సరానికి (రూ. 5 లక్షల మీద 5 శాతం పన్ను, ఆపై రూ. 3 లక్షల మీద 20 శాతం చొప్పున) రూ. 72,500 ఆదాయ పన్ను కింద చెల్లించాలి. వార్షిక ఆదాయం రూ. 8,00,000 లోపు ఉన్న వారిని పేదలుగా పరిగణించేటట్లయితే.. ఆ మొత్తం లోపు ఉన్న వారి నుంచి ఆదాయ పన్ను ఎలా వసూలు చేస్తున్నారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వం చెప్తున్న దాని ప్రకారం చూస్తే.. పేదల నుంచి ఏటా వేలాది రూపాయలు పన్నులు వసూలు చేస్తున్నట్లేకదా అని పలువురు సోషల్ మీడియా వేది కగా విమర్శిస్తున్నారు.నిజానికి షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తరగతులు, వెనుకబడిన కులాల వారికి.. సామాజికంగా, విద్యా పరంగా వెనుకబాటు ప్రాతిపదిక మీద రిజర్వేషన్లు కల్పించారు. ఈ రిజర్వేషన్లకు ఆయా వర్గాల వారి ఆర్థిక పరిస్థితి ప్రాతిపదిక కాదు.అటువంటిది.. సామాజికంగా, విద్యా పరంగా ముందున్న అగ్రకులాల వారికి కేవలం ఆర్థిక ప్రాతిపదిక మీద, అదికూడా రూ. 8 లక్షల అధిక ఆదాయ పరిమితితో.. నిమ్న, వెనుకబడిన వర్గాల వారితో పాటు రిజర్వేషన్లు కల్పించటం రిజర్వేషన్ల రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పార్లమెంటు వేదికగా పలువురు ఎంపీలు లోక్‌సభలో జరిగిన చర్చలో తమ వాదన వినిపించారు. 2007 శాంపిల్ సర్వే.. దేశంలో 40.94 శాతం మంది ఓబీసీలు, 19.59 శాతం మంది ఎస్సీలు, 8.63 శాతం మంది ఎస్టీలు ఉన్నారని అంచనా వేసింది. ఆ లెక్కన చూస్తే.. మిగతా 30.80 శాతం మంది ఇతరుల కేటగిరిలోకి వస్తారు. అంటే దేశంలో సుమారు 30 శాతం మంది ప్రజలను అగ్రకులాలు లేదా జనరల్ కోటా వర్గంగా పరిగణించవచ్చునని విశ్లేషకులు అంటున్నారు. ఇదిలావుంటే..

2021 జనాభా లెక్కల్లో ఓబీసీ గణాం కాలను సేకరించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దేశంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 7.5 శాతం, ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు అమలులో ఉన్నాయి. అయితే.. ఈ రిజర్వేషన్ల ద్వారా ఎంతమంది లబ్ధిపొందారన్న గణాంకాలేవీ ప్రభుత్వం వద్ద లేవు. ఇన్ని రకాలైన వివాదాలు, ఆటంకాలు పెట్టుకుని కేంద్రం అగ్రవర్ణాలకు రిజర్వేషన్లను ఏ విధంగా అందిస్తుందన్నది ఇపుడు చర్చనీయాంశమైంది.

ఒత్తిడి తగ్గాలంటే...

ఉరుకుల పరుగుల జీవితంలో ఒత్తిడి సహజమే. అయితే ఈ ఒత్తిడి ఆరోగ్యంపై ప్రభావం చూపిం చకుండా ఉండేందుకు కొన్ని చిట్కాలు తీసుకోవాలి. - వాకింగ్‌కు వెళ్ళడం వల్ల కూడా మనసులోని ఒత్తిడి నిదానంగా కరిగిపోతుంది. ఒత్తిడిని కలిగించే ఆలోచనలను పక్కనపెట్టి, శ్వాస మీద దష్టిపెడుతూ నడకని సాగిస్తుంటే ఒత్తిడి ఇట్టే మాయమవుతుంది. సమస్య గురించి కాకుండా పరిస్కారాల గురించి ఆలోచించాలి. మనసు తేలికైతే జీవితంలో విలువైన వాటి ఆలోచించే అవకాశం లభిస్తుంది. - ఒత్తిడితో కూడిన మనసు మీద శబ్దం చూపే ప్రభావం అపారం. మీకు ఇష్టమైన పాటని హమ్ చేయడమో, ప్రకతిలో మమేకం చేసే శబ్దాలను (పక్షుల కిలకిలా రావాలు, సముద్రపు అలలు హోరు, మువ్వల సవ్వడి) వింటే ఒత్తిడి దూదిపింజలా తేలిపోతుంది. గది మధ్యలో చైనీస్ గంటలను తగిలించి వాటి మీద మనసుని లగం చేయడం కూడా కొందరికి ఉపశమనం కలిగిస్తుంది. - ఆఫీస్‌లో పనిచేసే సమయంలో ఒత్తిడిగా అనిపిం చినప్పుడు లేచి నిలబడ్డాలి. తల, వెన్ను, భుజాలని నిటారుగా ఉంచుకుని నిదానంగా, దీర్ఘంగా ఊపిరి పీల్చుకోవాలి. బయటకి వదిలే ప్రతి ఊపిరితోనూ మీలోని ఉద్వేగం తగ్గిపోతున్నట్లుగానూ, లోపలికి తీసుకునే ప్రతి శ్వాసతోనూ మనసు తేలిక పడే భావన కలిగి ఉండాలి.- బాగా ఒత్తిడిగా ఫీల్ అయినప్పుడు ఓ అందమైన దశ్యాన్ని, మీకు ఇష్టమైన చిత్రాన్ని కాసేపు గమనించండి. కిటికీలో నుండి బయట ప్రకతిని చూడటమో, ఏదీ కుదరకపోతే కళ్ళు



మూసుకుని - అందమైన ప్రకతి దశ్యాన్ని ఊహించుకోవాలి.

- ఉద్వేగంతో శరీరంలోని కండరాలన్నీ బిగుసు కుంటాయి. బిగుసుకుపోయిన కండరాలు మరింత ఒత్తిడిని కలిగిస్తాయి. కాబట్టి మనసు ఉద్వేగంగా ఉన్నప్పుడు ఆ ప్రభావం మన మొహంలో కనిపిం చకుండా జాగ్రత్తపడాలి. ఉద్వేగాన్ని ఎదుర్కొనేందుకు నవ్వుని మించిన దివ్య ఔషధం లేదు. నవ్వడం వల్ల మన శరీరంలో ఒత్తిడిని కలిగించే కార్టిసాల్ అనే రసాయనాల ఉత్పత్తి తగ్గి, వాటి బదులుగా ఆనందాన్ని రేకెత్తించే ఎండోమార్ఫిన్స్ అనే రసాయనాలు వెలువడతాయి. కాబట్టి మన స్ఫూర్తిగా నవ్వడమో, నవ్వేందుకు ఇష్టమైన కామెడీ సన్నివేశాన్ని చూడటమో చేయవచ్చు.

- శబ్దమే కాదు, స్పర్శ కూడా ఉద్వేగాన్ని దూరం చేస్తుంది. బాగా టెన్షనగా ఉన్నప్పుడు స్ట్రెస్ బాల్‌ను ప్రెస్ చేస్తూ ఉండాలి. దాంతో చాలావరకు ఒత్తిడి తగ్గుతుంది.

బాధగా అనిపించినప్పుడు ఇష్టమైన వస్తువును, బొమ్మను(టెడ్డీబేర్) చేతు ల్లోకి తీసుకోవాలి. కొన్నిసార్లు గోరువెచ్చని నీటితో స్నానం చేయడం కూడా ఒత్తిడిని దూరం చేస్తుంది.

దిన ఫలాలు

శుక్రవారం 11-1-2019

మేషం: వైజ్ఞానిక విషయాలు ఆకర్షిస్తాయి. కొన్ని సమస్యలను దైవానుగ్రహంతో అధిగమిస్తారు. ఋణం ఇవ్వడం, తీసుకోవడం రెండూ మంచిది కాదు.

వృషభం: మిత్రబృందాలతో జరిపే చర్చలు ఆహ్లాదకరంగా సాగుతాయి. కాలానుగుణంగా మార్పులు అవసరమని భావిస్తారు. కీలక విషయాల్లో తగిన నిర్ణయాలు తీసుకుంటారు.

మిథునం: శుభకార్యాలకు సంబంధించిన విషయంలో మధ్యవర్తులను ఆశ్రయిస్తారు. విలువైన వస్తువులను కొనుగోలు చేస్తారు. ఆహార, ఆరోగ్య నియమాల జాగ్రత్త.

కర్కాటకం: రచన, వ్యాసంగాల పట్ల ఆసక్తిని కనబరుస్తారు. ఆరంభశూరంభత్వంతో కొత్త పనులను ప్రారంభించే అవకాశాలున్నాయి. మాటతీరులో కొద్దిపాటు మార్పు అవసరం.

సింహ: సమాజంలో ఉన్నతస్థాయి వారు కూడా మీ సల హాలను స్వీకరిస్తారు. స్వయంఉపాధి పథకాల కోసం ప్రభు త్వ సహాయం లభిస్తుంది.ప్రజాసంబంధాలు విస్తృత పరచుకోగలుగుతారు.

కన్య: గోప్యంగా వ్యవహరిస్తారు. ఆలోచనలు మెరుగైనవే అయినా పనులలో జాప్యం ఏర్పడుతుంది. అసూయాద్వేషాలకు కారణం అంతుపట్టదు. మంచి అవకాశాలు లభిస్తాయి.

తుల: పంతానికి పోయి ప్రయోజనాలను వదులుకుంటారు. అన్యభాషలు నేర్చుకోవాలనే కుతూహలం పెరుగుతుంది. ఆర్థిక అంశాలలో అప్రమత్తంగా ఉండాలి.

వృశ్చికం: పొదుపు పథకాలకు శ్రీకారం చుడతారు. కార్యాలయంలో పనులు సమర్థవంతంగా నిర్వహిస్తారు. ఒకానొక సమయంలో మానసికోద్రేకాన్ని కలిగి ఉంటారు.

ధనుస్సు: క్రయవిక్రయాలకు సంబంధించిన అంశాలు సానుకూల పడతాయి. వక్రభాష్యాలు చెప్పేవారు అధికమవుతారు. ఇతరులకు అనాలోచితంగా వాగ్దానాలను చేయడం మంచిది

మకరం: విజయానికి ఐకమత్యమే పునాదని బలంగా నమ్ముతారు. ఆత్మస్థైర్యం, మనోబలం అధికంగా కలిగి ఉంటారు. వ్యక్తిగత విషయాలకన్నా వృత్తి-ఉద్యోగాలకు ప్రాముఖ్యతనిస్తారు.

కుంభం: నూతనోత్సాహంతో ముందుకు సాగుతారు. ఇతరులు చెప్పేది ఓర్పుగా వింటారు. సంఘంలో గౌరవమర్యా దలు పెంపొందుతాయి. వివాదాలు సమసిపోతాయి.

మీనం : పనులు నెమ్మదిగా సాగినా తుది ఫలితాలు మెరుగ్గా ఉంటాయి. పనిభారం అధికంగా ఉంటుంది. నిష్ణాతుల నుంచి తీసుకునే సూచనల వల్ల లాభపడతారు.

భార్యకు ప్రేమతో..!



ఈ సృష్టిలో ప్రేమకు ఎవ్వరూ సరైన నిర్వచనం ఇవ్వలేరు. ఎందుకంటే ప్రేమ అజరామరం. అదొక ఫీలింగ్. క్షణకాలంలో మొదలై.. జీవితాంతం వరకూ ఉంటుంది స్వచ్ఛమైన ప్రేమ. అందుకే కాబోలు.. తన భార్యను బతికించుకునేందుకు ఈ ప్రేమికుడు దేశమంతా తిరుగుతున్నాడు.

ప్రేమ ఎప్పుడు ఎలా పుడుతుందో ఎవ్వరికీ అంతుబట్టదు. కోల్‌కతాకు చెందిన 75 యేండ్ల స్వపన్ సేత్ మనసులో ఈ ప్రేమ ఎప్పుడు చిగురించిందో తెలియదు కానీ, భార్యంటే అమితమైన ప్రేమ. ధర్మేచా.. అర్థేచా.. కామేచా.. నాతి చరామి అంటూ నాడు పెళ్లి సమయంలో పలికిన మాటలకు నేటికీ కట్టుబడే ఉన్నాడు స్వపన్ సేత్. క్యాన్సర్‌తో బాధపడుతున్న తన భార్యను బతికించుకోవడానికి ఈయన చేస్తున్న ప్రయత్నాలు తెలిస్తే.. మీ హృదయం తపించకమానదు. వృద్ధాప్యంలో కూడా తనకు ఇష్టమైన వయొలిన్ వాయిస్తూ.. భార్యను బతికించుకునేందుకు విరాళాలు సేకరిస్తున్నాడు స్వపన్ సేత్. ఇందుకు దేశమంతా తిరుగుతున్నాడు. ఆయన భార్య పూర్ణిమ 2002లో గర్భాశయ కేన్సర్ బారిన పడింది. అప్పటి నుంచి భార్యను ఎలాగైనా కాపాడుకోవాలని వయొలిన్ వాయిస్తూ.. డబ్బులు సేకరిస్తున్నాడు. భార్యను బతికించాలన్న ఆయన తపన చూస్తుంటే ప్రపంచమంతా ఒక్కటై ఎదురు నిలవనీ.. ఆకాశం విరిగిపడి మన్నూ మిన్నూ ఒక్కటవనీ.. కాలయముడే వచ్చి మరణమే ముంగిట నిలవనీ.. నీతోనేనుంటా.. నీకై నేనుంటా.. అన్న మాటలు గుర్తొస్తున్నాయి.

చరిత్రలో - జనవరి-11

1922 : మధుమేహ రోగులకు ఇన్సులిన్ వాడకం ప్రారంభించిన రోజు.

1928 : ప్రకృతి ధర్మవాద సమయంలో ఒక ఆంగ్ల నవలారచయిత మరియు కవి థామస్ హార్డీ మరణం.

1944 : భారతదేశంలోని జార్ఖండ్ రాష్ట్రానికి మాజీ ముఖ్యమంత్రి శిబు సోరెన్ జననం.

1966 : భారత దేశ రెండవ ప్రధాని, ప్రధానిగా శ్వేత విప్లవం, హరితవిప్లవం, పాకిస్తాన్ యుద్ధం వంటి విజయాలు సాధించిన లాల్ బహదూర్ శాస్త్రి మరణం.

1991 : అమెరికన్ భౌతిక శాస్త్రవేత్త . ఎలక్ట్రాన్ కు వ్యతిరేక కణమైన పాజిట్రాన్ కనుగొన్న శాస్త్రవేత్త కార్ల్ డేవిడ్ అండర్సన్ మరణం.

2008 : న్యూజీలాండుకు చెందిన పర్వతారోహకుడు మరియు అన్వేషకుడు ఎడ్మండ్ హిల్లరీ మరణం.

1973 : భారత క్రికెట్ క్రీడాకారుడు రాహుల్ ద్రవిడ్ జననం. 1973 జనవరి 11 న మధ్యప్రదేశ్ లోని ఇండోర్లో జన్మించిన రాహుల్ ద్రవిడ్ 1996 నుంచి భారత క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ చే ప్రపంచంలోని 10 అత్యుత్తమ క్రికెటర్లలో ఒకడిగా గుర్తింపును పొందినాడు. అంతేకాకుండా టెస్ట్ క్రికెట్ బ్యాటింగ్ సగటులో భారతీయులలో అతనిదే అగ్రస్థానం. సునీల్ గవాస్కర్ మరియు సచిన్ టెండుల్కర్ ల తర్వాత భారత్ తరపున టెస్ట్ క్రికెట్‌లో 9000 పరుగులు పూర్తిచేసిన మూడవవాడు రాహుల్ ద్రవిడ్.



ఫిబ్రవరి6, 2007న వన్డేలలో 10,000 పరుగులు పూర్తిచేసి ఈ ఘనతను సాధించిన ఆరవ బ్యాట్స్‌మెన్ గా, సచిన్ టెండుల్కర్ మరియు సౌరవ్ గంగూలీల తర్వాత మూడో భారతీయుడిగా అవతరించాడు. సెప్టెంబర్ 14, 2007న భారత జట్టు నాయకత్వ బాధ్యతల నుంచి తప్పించుకుంటున్నట్లు ప్రకటిం చాడు. ప్రస్తుతం భారత టెస్ట్ మరియు వన్డే జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.

మార్చి 29, 2008న దక్షి ణాఫ్రికాతో జరిగిన చెన్నై టెస్టులో 10,000 పరుగుల మైలురాయిని అధికమించి ఇందులోనే ఈ ఘనత వహించిన ఆరవ బ్యాట్స్‌మెన్‌గాను, మూడవ భారతీ యుడిగాను రికార్డు సృష్టించాడు.

అంతేకాకుండా అతి తక్కువ కెరీర్ సమయంలో 10 వేల పరుగులను పూర్తి చేసిన రికార్డు స్థాపించాడు. అంతేకాకుండా కెరీర్ లో 10 వేల పరుగులను వన్డేలలో, టెస్టులో పూర్తి చేసిన ప్రపంచ మూడవ ఆటగాడు. ఇప్పటికి ఆ ఘనతను సాధించినది సచిన్ టెండుల్కర్ మరియు బ్రియాన్ లారా మాత్రమే.

మహాభారతం

నారాయణాస్త్రం- కృష్ణుని కపటోపాయం

ఇలా కాదనుకున్నారు కృష్ణార్జునులు. ఇద్దరూ రథాన్నెక్కి, భీముణ్ణి గట్టిగా పట్టుకుని నేల మీదికి బలవంతంగా లాగారు. ఆ లాగడంలో అతని గదను కూడా దూరంగా విసిరేశారు. అంతే! పెనుమంటలతో పెచ్చరిల్లుతోన్న నారాయణాస్త్రం క్రమక్రమంగా ఉపశమించి అదృశ్యమయింది. ప్రకృతి ప్రశాంతించింది.

“గండంగ ట్టెక్కింది. నారాయణాస్త్రం అదృశ్యమయింది. ఇక పర్వాలేదు. విజృంభించండి! కౌరవసేనపై విరుచుకు పడండి” అన్నాడు కృష్ణుడు. పాండవేయ సేనలు విజృంభించాయి. కౌరవసేనను ఎదుర్కొన్నాయి. ఘోర సంగ్రామం మళ్ళీ ప్రారంభమయింది. పాండవేయలు ప్రచండ సింహస్వనాలతో, భయదాయుధాలతో విరుచుకు పడుతోంటే చూసి తట్టుకోలేకపోయాడు సుయోధనుడు. అశ్వత్థామను సమీపించాడు. ఇలా అడిగాడు.“మరోసారి నారాయణాస్త్రాన్ని ప్రయోగించు! లేకపోతే పాండవుల్ని మనం తట్టుకోలేం”“జరగదు మహారాజా! ఆ అస్త్రాన్ని మళ్ళీ మళ్ళీ ప్రయోగించకూడదు. అది నిషిద్ధం. ఒకవేళ ముందు వెనుకలు ఆలోచించకుండా ప్రయోగిస్తే తిరిగి వచ్చి ప్రయోక్తనే నిర్మూలిస్తుంది. నారాయణదేవుడు అస్త్రాన్ని ప్రసాదిస్తూ నా తండ్రితో చెప్పిన మాటలివి. అందుకని ఇక ఆ ఊసెత్తకు” అన్నాడు అశ్వత్థామ.“పరాజయం, చావు రెండూ ఒక్కటే! శత్రువులు ఆయుధాలు విసర్జించి పరాజితులయినారు. అది గ్రహించే నారాయణాస్త్రం ప్రశాంతమయి అదృశ్యమయింది. కృష్ణుని కపటోపాయం దీనంతటికీ కారణం. ఏం చెయ్యలేం” అన్నాడు మళ్ళీ.“సరే! గురుదేవులు ద్రోణాచార్యులు నీకు అనేక దివ్యాస్త్రాలను ప్రసాదించి ఉంటారు కదా! వాటిని ప్రయోగించు! శత్రవుల శౌర్యోద్ధతి నిర్మూలించు” ప్రార్థించాడు దుర్యోధనుడు. ‘సరే’నన్నాడు అశ్వత్థామ. ముందుగా ధృష్టద్యుమ్నుని ఎదుర్కొన్నాడు. అతని మీద భయంకరంగా బాణాల్ని ప్రయోగించాడు. రథ కేతనాన్ని కూల్చాడు. విల్లుని రెండు ముక్కలు చేశాడు. సారథిని, గుర్రాల్ని



కూడా సంహరించాడు. నిశ్చేష్టుడై నిల్చున్న ధృష్టద్యుమ్నుని సాత్యకి ఆదుకున్నాడు. అశ్వత్థామతో తలపడ్డాడు. ఒకే బాణంతో సాత్యకిని మూర్ఛకు గురి చేసి, తర్వాత మరో బాణాన్ని ప్రయోగించి ధృష్టద్యుమ్నుని నుదుటన దానిని గాటంగా నాటించాడు.

ఆ దెబ్బకి ధృష్టద్యుమ్నుడు స్పృహ కోల్పోయాడు. దూరం నుంచి అది గమనించిన భీమార్జునులు పరుగు పరుగున వచ్చి అశ్వత్థామను డీ కొన్నారు.“అమాయకుల మీద దివ్యాస్త్రాలు ప్రయోగించి సుయోధనుని మెప్పు పొందాలనుకుంటున్నావు కాబోలు! చాల్చాలు! ధైర్యం ఉంటే నాతో యుద్ధం చెయ్! నీ సంగతి నేను చూస్తాను” అన్నాడు అర్జునుడు. అశ్వత్థామను రెచ్చగొట్టాడు. దాంతో అతను ఆగ్నేయాస్త్రాన్ని అభిమంత్రించి ప్రయోగించాడు. నిప్పులు కక్కుతూ అది పాండవేయ వాహినులలోని చతురంగ బలాలను ఒక్కుమ్మడిగా మట్టుబెట్టసాగింది. దాని మహోగ్ర వైఖరి గమనించి భూనభోంతరాళంలోని ప్రాణికోటి ప్రాణభయంతో గజగజా వణికింది. ఒక అక్షౌహిణిని ఆమూలాగ్రం భస్మీపటలం చేసిందది. ఇంకా విజృంభించసాగింది. అది చూసి కౌరవసేన ఆనందించింది. అశ్వత్థామను మించిన అస్త్రవేత్త లేడని వేనోళ్ళ పొగిడిందతన్ని. అప్పుడు అర్జునుడు బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించాడు. దాని దెబ్బకు ఆగ్నేయాస్త్రం వెలవెలబోయి నేల రాలిపోయింది. ఎప్పుడయితే బ్రహ్మాస్త్రానికి ఆగ్నేయాస్త్రం నిస్తేజమయిందో అప్పుడు అర్జునుని శస్త్రాస్త్ర సంపద ముందు తానెందుకూ పనికిరాడని తెలుసుకుని లోలోపల చాలా బాధపడ్డాడు అశ్వత్థామ. ఆ తర్వాత ఆ బాధతో సిగ్గుమాలి ఇంకా యుద్ధం చేయడం అనవసరం అనుకున్నాడు. విల్లమ్ములు విసిరేసి రథం దిగి, వెను తిరిగి చూడకుండా ముందుకు నడిచాడు.

20న బారిష్టర్ పార్వతీశం నాటక ప్రదర్శన

సంస్థ వ్యవస్థాపకులు దాడి వీరభద్రరావు వెల్లడి


సమావేశంలో మాట్లాడుతున్న వీరభద్రరావు

అనకాపల్లి, న్యూస్‌లీడర్: డైమండ్ హిల్స్ అనకాపల్లి వారి ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన బారిష్టర్ పార్వతీశం అను సాంఘిక నాటకం ప్రదర్శించనున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు తెలియజేశారు. స్థానిక లక్ష్మీనారాయణనగర్‌లో గురువారం సంస్థ కార్యవర్గ సమావేశం డైమండ్ హిల్స్ చైర్మన్ దాడి రత్నాకర్ అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా వీరభద్రరావు మాట్లాడుతూ ఈ ఏడాది 2019లో నాలుగు కార్యక్రమాలు నిర్వహించేందుకు నిర్ణయించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా మొదటగా ఈ నెల 20వ తేదీ ఆదివారం సాయంత్రం 6-30 గంటలకు స్థానిక డాక్టర్ రావుగోపాలరావు కళా కేంద్రంలో ప్రయోగం థియేటర్ గ్రూప్ న్యూ ఢిల్లీ వారిచే బారిష్టర్ పార్వతీశం నాటకం ప్రదర్శించడం జరుగుతుందన్నారు. డిజిటల్ టెక్నాలజీతో ప్రయోగాత్మకంగా నాటక ప్రదర్శన ఉంటుందన్నారు. పద్మశ్రీ డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ప్రోత్సాహంతో రైటర్స్ అకాడమీ విశాఖపట్నం అధ్యక్షులు వీవీ రమణమూర్తి సౌజన్యంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే మొక్కపాటి నరసింహశాస్త్రి బారిష్టర్ పార్వతీశం నవలను రాజస్థాన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ తూము శివప్రసాద్ నాటకీకరణచేసి దర్శకత్వం వహిస్తున్నారన్నారు. అదేవిధంగా సంస్థ ప్రారంభించి నాలుగు దశాబ్దాలు పూర్తయిందన్నారు. గత ఏడాది మంగళంపల్లి బాలమురళీకృష్ణ చివరి సంగీత విభావరి ఇక్కడే నిర్వహించడం జరిగిందని వీరభద్రరావు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సమావేశంలో సంస్థ కార్యవర్గ సభ్యులు తమ్మిన సుబ్బారావు, ఎస్వీ రమణాజీగుప్త, శ్రీధరాల సూర్యనారాయణ, కొణతాల రాజేంద్ర, మళ్ల రాజా, కొణతాల సత్యనారాయణ, వాడపల్లి ప్రసాద్, సిలపరశెట్టి బాబీ, కర్రి దివాకర్‌రావు, పెంటకోట సీతారాం, మద్దాల కృష్ణ, కాండ్రేగుల కృష్ణం-ప్సారావు, కాండ్రేగుల బుజ్జి, విల్లూరి పైడారావు, మళ్ల చంద్రశేఖర్, దొడ్డి బుద్దుడు, చదరం నారాయణరావు, మళ్ల లక్ష్మీప్రసాద్, కర్రి శివుడు, దొడ్డి రమణ, బొడ్డేడ ఆదిబాబు, మళ్ల వెంకటరామారావు తదితరులు పాల్గొన్నారు.

పోలీసులమంటూ మోసగిస్తారు... అప్రమత్తంగా ఉండాలి

డీఎస్పీ జి.ఎలియాసాగర్



అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: మహిళలు మెడలో విలువైన బంగారు ఆభరణాలను ధరించి కొని ప్రయాణించేటప్పుడు ముఖానికి మాస్కులు ధరించి ద్విచక్ర వాహనంపై వచ్చి పోలీసులమని నమ్మబలికే దొంగలపై అప్రమత్తంగా ఉండాలని క్రైమ్ డీఎస్పీ జి.ఎలియాసాగర్ అన్నారు. గురువారం ఉదయం పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రక్కన గల గీతాంజలి అపార్ట్‌మెంట్ సెల్లారు వద్ద ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్యాంకులలో డబ్బులు డ్రా చేసుకొని వచ్చి ఆటోలలో ప్రయాణించేటప్పుడు తోటి ప్రయాణికులవలే ఆటో ఎక్కి మహిళల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు. ప్రయాణికులవలే ఆటో ఎక్కి ప్రక్కన కూర్చొని బంగారు వస్తువులను, డబ్బుతో ఉన్న బ్యాగులను దొంగలించిన సందర్భాలను ఉదహరించి ఆయన తెలిపారు. అపార్ట్‌మెంట్ వద్దకు వచ్చేటప్పుడు వాచ్‌మెన్ వారి యొక్క వివరాలతో పాటు ఫోన్ నంబర్‌ను నమోదు చేసుకొని ఇంటి యజమానికి తెలియచేసి వచ్చిన వారి వివరాలు తెలుసుకున్నాకే అపార్ట్‌మెంట్ ఇంటికి వచ్చేవారిని నమ్మరాదని తెలిపారు. బంగారు వస్తువులకు మెరుగుపెడతామని లాక్డ్ హౌస్ మోనటరింగ్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టడం జరిగిందని, ఇళ్లకు తాళాలు వేసుకొని విహార యాత్రలకు, పండగలకు వెళ్లేటపుడు దగ్గరలో పోలీస్‌స్టేషన్‌కు సమాచారాన్ని అందిస్తే లాకుడ్ మోనటరింగ్ సిస్టమ్‌ను అమర్చడం జరుగుతుందన్నారు. దీని వలన దొంగలు ప్రవేశించిన వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్‌కు వెంటనే సమాచారం వస్తుందన్నారు. దీనివలన దొంగలను పట్టుకునేందుకు సులభమవుతుందని డీఎస్పీ ఎలియాసాగర్ అన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐలు వెంకటేశ్వరరావు, అప్పన్న, ఏఎస్ఐ భాస్కరరావు పాల్గొన్నారు.

11న పట్టణ వైసీపీ సమావేశం

పట్టణ అధ్యక్షులు జానీ



అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: వైఎస్సార్ సీపీ పట్టణ సమావేశం ఈ నెల 11 శుక్రవారం ఉదయం పది గంటలకు రింగురోడ్డులో పార్టీ కార్యాలయంలో పట్టణ కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షులు మందపాటి జానకీరామరాజు (జానీ), పట్టణ కార్యదర్శి సూరిశెట్టి రమణ అప్పారావులు తెలిపారు. ఈ సమావేశంలో అధికార తెలుగుదేశంపార్టీ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు, వచ్చే ఎన్నికలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు తీసుకోవలసిన పలు విషయాలపై చర్చించడం జరుగుతుందని వీరు తెలిపారు. ఈ సమావేశానికి పట్టణంలోని గల పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పెద్దఎత్తున తరలిరావాలని జానకీరామరాజు, రమణ అప్పారావులు కోరారు.

వాసవిక్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



అనకాపల్లి, న్యూస్‌లీడర్: వాసవిక్లబ్ వనిత అనకాపల్లి వారి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం వైఎమ్‌వీఏ గ్రంధి సత్యనారాయణ మూర్తి హాలులో జరిగింది. క్లబ్ అధ్యక్షులుగా కొల్లూరు.పూర్ణిమ, సెక్రటరీగా తమ్మన.సౌందర్య, ట్రెజరర్‌గా తమ్మన కాంతి ఎన్నిక అయ్యారు. సత్యనారాయణపురం మాలపేట మండల పరిషత్ ప్రైమరీ స్కూలుని దత్తత తీసుకోవడం జరిగింది. వారికి వాటర్ ఫైప్ ఇవ్వడం జరిగింది. సబ్బవరం మున్సిపల్ హైస్కూల్‌కు కుర్చీలు ఇవ్వడం జరిగింది.రిక్షావారికి బియ్యం పంచడం జరిగింది. ఈ కార్యక్రమానికి పుష్ప పద్మజ ప్రోగ్రామ్ చైర్మన్‌గా వ్యవహరించారు. వనితా సభ్యులు వి.శ్యామల, రుద్రాణి, రత్నావలి, పి.లక్ష్మి, వి.రాధిక, ఎస్.మమత పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం, అభివృద్ధి పనుల పర్యవేక్షణ

అనకాపల్లి, న్యూస్‌లీడర్: పట్టణ పారిశుద్ధ్యంనకు ప్రతి ఒక్కరు సహకరించి తడిచెత్త, పొడిచెత్తను వేరు చేయాలని పట్టణంలో పలు ప్రాంతాలలో అసిస్టెంట్ కలెక్టర్, జోనల్ కమిషనర్ దినేష్‌కుమార్ తెలిపారు. గురువారం పట్టణంలో కమిషనర్ రాము, ఇంజనీరింగ్ అధికారులు, అన్ని శాఖల అధికారులతో కలిసి పట్టణంలో పారిశుద్ధ్యంతో పాటు పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించారు. శంకరం, పూడిమడక రోడ్డు జంక్షన్, సుంకరమెట్ట జంక్షన్, శారదానది వద్ద గల సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను సందర్శించారు. డ్రాగునీరు ఎస్‌టీటీ లైన్లు పరిశీలించిన దినేష్‌కుమార్ సంతృప్తిని వ్యక్తం చేశారు.

గ్రామాలలో జన్మభూమి- మాఊరు

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్: మండలంలోని ఊడేరు, రొంగలి వానిపాలెం, కుంచంగి, గోపాలపురం గ్రామాలలో గురువారం జన్మభూమి – మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఊడేరు గ్రామంలో పర్యటించి అందరి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాఊరు మా వంట కార్యక్రమన్ని ఆయన పరిశీలించారు. రకరకాల పిండి వంటలను పరిశీలించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మాటలురాని నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యి కోట్లతో అనారోగ్యంతో ఉన్న సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకున్నారని, దీనిలో అనకాపల్లి నియోజకవర్గానికి 16కోట్లు కేటాయించారన్నారు. ఊడేరు గ్రామంలో వెన్నెల అనే అమ్మాయికి మాటలు రాని స్థితిలో ఉంటే ఆరు లక్షల 50వేలు మంజూరు చేసి సంబంధిత సర్జరీ చేయడం జరిగిందన్నారు. కిడ్నీ బాధితులకు నియోజకవర్గంలో డయాలసిస్ నిమిత్తం 2,500 రూపాయలు నెలవారీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు షుగర్ ఫ్యాక్టరీ తెరిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. రైతులను కూడా ఆదుకునే విధంగా వందశాతం సబ్సిడీతో అధిక దిగుబడినిచ్చే వంగడాలను తీసుకురావాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే స్పందించి 50శాతం రాయితీతో చెరకు నారు ఇస్తున్నామన్నారు.

మరింత సబ్సిడీ వచ్చే విధంగా ప్రయత్నిస్తామన్నారు. గోపాలపురంలో మాజీ సర్పంచ్ గొర్లి సూరిబాబు, తహశీల్దార్ మధ్య వాదోపవాదాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంకట సావిత్రి, జెడ్పీటీసీ పల్లెల గంగాభవాని, వైస్ ఎంపీపీ గొర్లి అప్పలరాజు, కొణతాల శ్రీనివాసరావు, ఊడేరు మాజీ సర్పంచ్ ఇంటి సూరిబాబు, ఎంపీటీసీ భూషణరావు, రొంగలి సూరిబాబు, పల్లెల నాగేశ్వరరావు, అన్ని శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

అనకాపల్లి, న్యూస్‌లీడర్: మండలంలోని తుమ్మపాల హైస్కూలులో జరిగిన వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు వాకర్స్ క్లబ్ స్టడీ మెటీరియల్ గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం వాకర్స్ క్లబ్ అధ్యక్షులు బుద్ద రామ అప్పారావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి యెరుబండి సత్యనారాయణ, బొడ్డపాటి దినకర్‌రావు, వైస్ ప్రెసిడెంట్ బుదిరెడ్డి సూరిబాబు, పుల్లేటికుర్తి ప్రసాద్, ముమ్మిన అప్పారావు, కోసూరి బాబూరావు, అనపరెడ్డి అప్పారావు, పీలా సూర్యనారాయణ, పీలా రవి, సూరిశెట్టి వెంకటరమణ, పొలమరశెట్టి కోటేశ్వరరావు, కొణతాల నర్సింగరావు, నాగులపల్లి అప్పారావు, హెచ్‌ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

టీ 15 క్రికెట్ పోటీల ఫైనల్స్‌కు పరశురామ్, కౌశల్ రాక




నర్సీపట్నం, న్యూస్‌లీడర్: నర్సీపట్నం నియోజకవర్గ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా అయ్యన్న టీ 15 డెవలప్మెంట్ మ్యాచ్‌లు ఫ్లడ్ లైట్ వెలుగులలో కనీవినీ రీతిలో అయ్యన్న యువసేన అధ్యక్షుడు చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. జనవరి 10, 11, 12 తేదీల్లో నర్సీపట్నంలో బాలికల జూనియర్ కాలేజీ గ్రౌండ్స్‌లో 12 తేదీన భారీ ఎత్తున ఫైనల్ మ్యాచ్‌లు జరుగనున్నాయి. ఫైనల్ రోజున రాష్ట్ర మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, గీతా గోవిందం దర్శకులు .వి. పరశురాం, బిగ్ బాస్ 2018 విన్నర్ కౌశల్ విచ్చేయనున్నారు. కావున నియోజకవర్గంలో ఉన్న నాయకులు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవల సిందిగా విజయ్ కోరారు.

11న అన్న క్యాంటీన్ ప్రారంభం

నర్సీపట్నం రూరల్, న్యూస్‌లీడర్: నేడు నర్సీపట్నం మున్సిపాలిటీలో అన్న క్యాంటీన్ ప్రారంభం కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ సురేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్ చైర్ పర్సన్ చింతకాయల అనిత అధ్యక్షతన జరుగు కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు, నర్సీపట్నం ఏఎస్పీ ఆరిఫ్‌హఫీజ్ తదితరులు ముఖ్య అతిధులుగా హాజరు కానున్నారన్నారు.

ప్రధానోపాధ్యాయుడికి ఘన సన్మానం

నాతవరం, న్యూస్‌లీడర్



మాధవనగరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వెంకటరమణ మూర్తి ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా పేరుపొందటం వలన గురువారం ఆయన్ను ఘనంగా సన్మానించారు. గత నాలుగు సంవత్సరాలుగా పని చేస్తూ ఎక్కడా ఎటువంటి రిమార్క్ లేకుండా ఉత్తమ ప్రధానోపాధ్యాయునిగా పనిచేయడం గొప్ప విషయమని ఎంపిపి సింగంపల్లి సన్యాసిదేముడు, తహశీల్దార్ కనకారావు అభినందించారు.

వృద్ధులకు బట్టల పంపిణీ



అనకాపల్లి, న్యూస్‌లీడర్: మండలంలో సత్యనారాయణపురం పంచాయితీ డీబీ కాలనీలో గల వయో వృద్ధులకు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శరగడం నూక రాజు, దాడి నూకరాజు చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వయో వృద్ధుల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు కాండ్రేగుల అప్పారావు (కెప్టెన్), సత్యవతి, శ్రీనురాజు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

11న ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

అనకాపల్లి, న్యూస్‌లీడర్: ఈ నెల 11వ తేదీన ఒంగోలులో జరగనున్న ఎంఆర్ పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఎంఆర్‌పీఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఎంఆర్‌పీఎస్ పట్టణ అధ్యక్షులు కట్టమూరి మంగరాజు ఒక ప్రకటనలో కోరారు. ఈ సభకు ఎంఆర్‌పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరు కానున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ చట్ట పరిరక్షణ కోసం, దళితులు అభివృద్ధి కోసం ఎస్సీల్లో బాగా వెనుకబడిన ఉన్న మాదిగ ఉపకులాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసింది శూన్యమన్నారు. ఈ కార్యక్రమంలో గోటివాడ రవిబాబు, చెన్నేటి కమల్ కొండలరావు, పెట్ల ఈశ్వరరావు, పల్లెల రాజు, పెట్ల నాగేశ్వరరావు, కొల్లి అప్పారావు పాల్గొన్నారు.

పేదలను ఆదుకోవడమే టీడీపీ ధ్యేయం

ఆర్ఈసీఎస్ చైర్మన్ రమణారావు


మాట్లాడుతున్న తహశీల్దార్ జ్ఞానవేణి

కశింకోట, న్యూస్‌లీడర్: మండలంలోని తేగాడ, జమాదులపాలెం గ్రామాలలో గురువారం జన్మభూమి – మా ఊరు కార్యక్రమం జరిగింది. ముందుగా తేగాడ జన్మభూమి సభలో తహశీల్దార్ జ్ఞానవేణి సీఎం శ్వేత పత్రాన్ని చదివి వినిపించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం తహశీల్దార్ జ్ఞానవేణి మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాలు ఏమైనా మిగిలి ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, పింఛన్లు, రేషన్‌కార్డులు, ఎన్టీఆర్ గృహకల్పన పథకాలకు అర్హులైనవారు ఉంటే ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవాలన్నారు. వారికి తక్షణమే దరఖాస్తులు పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జమాదులపాలెంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆర్ఈసీఎస్ చైర్మన్ మలసాల రమణ రావు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రతీ పేదవాడిని గుర్తించి సంక్షేమ పథకాలు అందేలా స్థానిక ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ నిరంతం కృషి చేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికలలో చంద్రబాబు నాయుడిని సీఎం చేసి మరిన్ని అభివృద్ధి పథకాలు అందుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంచదార్ల లక్ష్మి, పంచదార్ల సూరిబాబు, ఉగ్గిన రమణమూర్తి, నిమ్మదల త్రినాథరావు, కడిమిశెట్టి నర్సింగరావు, జమాదులపాలెంలో వైస్సార్‌సీపీ కరక సోమునాయుడు, ఒమ్మి కోటేశ్వరరావు, పరవాడ రాము, ఒమ్మిలోవ తల్లి వ్యవసాయ అధికారి హరికృష్ణ, ఎంపీడీవో బీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

46వ రోజుకు రిలే నిరాహారదీక్షలు

మాకవరపాలెం, న్యూస్‌లీడర్: అన్‌రాక్ నిర్వాసితుల సమస్యలపై చేపట్టిన రిలే దీక్షలు 46వ రోజుకు చేరింది. అన్‌రాక్ నిర్వాసితుల అధ్యక్షులు, వైసిపి నాయకులు రుత్తల యర్రాపాత్రుడు నేతృత్వంలో నిర్వాసితులు రోజుకొక గ్రామం చొప్పున దీక్షలు చేస్తున్నారు. 46 రోజులుగా దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేదని నిర్వాసితులు వాపోతున్నారు. సమస్యలు పరిష్కరించేంత వరకు దీక్షలు విరమించేది లేదని తేల్చి చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

బిల్లు అందక కాంట్రాక్టర్ల ఇబ్బందులు

గొలుగొండ, న్యూస్‌లీడర్: అంగన్వాడీ భవనాలు నిర్మించిన కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు చేయకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలో జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి సుమారు రూ. 10లక్షలతో అంగన్వాడీ భవనం నిర్మించారు. దీనికి సంబంధించి ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా బిల్లులు మంజూరు చేయలేదని కాంట్రాక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో బుద్దవరం, జోగుంపేట, ఏఎల్‌పురం తదితర ప్రాంతాల్లో అంగన్వాడీ భవనాలు నిర్మించిన కాంట్రాక్టర్లది ఇదే తంతు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బిల్లులు మంజూరు చేయాలని వారు కోరుతున్నారు.

సంక్రాంతి సంబరాలకు ఏర్పాట్లు

మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగుల గ్రామంలో 11వ తేదీ శుక్రవారం సంక్రాంతి సంబరాలు, భారత నిర్మాణసేన, శివయ్య కాన్వెంట్, అమర్ పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా చేయడానికి ఏర్పాట్లు చేశారు. అమర్ పాఠశాలలో విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా భోగి మంటలు, పిట్టలదొర వేషం, హరిదాసు, బుడబుక్కల వేషం, నారద వేషం, పంతులు వేషం తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మోదకొండమ్మ సాంకర్షణ తెలుగు భారత్ నిర్మాణసేన ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ పోటీలు,


సంక్రాంతి సంబరాలు ఏర్పాట్లు చేస్తున్న దృశ్యం

వ్యవసాయ చేసే ఉత్తమ రైతులకు సన్మానం, పిల్లలకు సంప్రదాయ దుస్తుల ప్రదర్శన, ధ్యాన్ను హంగామా వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

అగ్రవర్ణాలకు రిజర్వేషన్లు

బీజేపీ ఎన్నికల స్టంట్


మాట్లాడుతున్న గంగాధర్

అనకాపల్లి, న్యూస్‌లీడర్: దేశంలో గల అగ్రవర్ణ పేదలకు పదిశాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పూర్తిగా ఎన్నికల స్టంటేనని కాంగ్రెస్‌పార్టీ అనకాపల్లి నియోజకవర్గ కన్వీనర్ ఐఆర్ గంగాధర్ ఆరోపించారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటయిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, గత ఎన్నికల ముందు ప్రకటించిన ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎటువంటి ఉద్యోగాలను భర్తీ చేయలేదని విమర్శించారు. గత నాలుగున్నరేళ్లగా కేంద్ర ప్రభుత్వంలో గల ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేయడంలో బీజేపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ఎన్నికల ముందు ఈ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రైల్వేజోన్, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక నిధులు ఇస్తానని చెప్పిన మోదీ అధికారంలోకి వచ్చాక ఈ రాష్ట్ర ప్రజలను అన్యాయం చేశారని ఐఆర్ గంగాధర్ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తుట్టా రమణ, ఎగ్గాడ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై డైట్ ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ప్రచారం



అనకాపల్లి, న్యూస్‌లీడర్: పభుత్వ, జె.ఎన్.టీ.యు కాకినాడ అనుబంధ కళాశాల దాడి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ యన్.యస్.యస్. విభాగం ఆధ్వర్యంలో తమ దత్తత గ్రామమైన కొప్పాకలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జన్మభూమి, మా ఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం వలంటీర్లు కె.యస్.ఆర్.పేటలో జరిగినటువంటి కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన ఏ విధంగా లబ్ధి పొందాలో అనే అంశంపై అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి ఆవశ్యకతను వివరిస్తూ ప్రభుత్వం ఇస్తున్నటువంటి చేయూతను గురించి వివరించారు. బహిరంగ మలమూత్ర విసర్జన చేయని ప్రాంతంగా కొప్పాకను తీర్చిదిద్దాలని గ్రామస్తులను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులు నిర్వహిస్తున్నటువంటి ఫిర్యాదుల స్వీకరణలో వలంటీర్లు తమవంతు సహాయ సహకారాలను అందించి ఫిర్యాదుల స్వీకరణ వేగవంతం కావడంలో దోహదపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి అధికారులు యన్.యస్.యస్.వలంటీర్ల యొక్క సేవా తత్పరతను కొనియాడారు. కళాశాల యన్.యస్.యస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీ పి.వి.మురళి మాట్లాడుతూ తమ దత్తత గ్రామాలల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడంలో కళాశాల ప్రోత్సాహాన్ని కొనియాడారు. కళాశాల కరస్పాండెంట్ దాడి రత్నాకర్ గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు జరుగుతున్న జన్మభూమి కార్యక్రమంలో భాగస్వాములను చేసి వాళ్ళ ఉత్తమ పౌరులుగా ఎదగటంలో దోహదపడుతున్నటువంటి ఈ కార్యక్రమాన్ని కొనియాడారు.కళాశాల ప్రిన్సిపాల్ డా॥ సి.హెచ్.యస్.నాగప్రసాద్ మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమం ద్వారా తమ దత్తత గ్రామాలలో ప్రభుత్వం మరియు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించిన తమ యన్.యస్.యస్. వలంటీర్లను అభినందించారు.

కనుమరుగైన హరిదాసులు

మాడుగుల, న్యూస్‌లీడర్: సంక్రాంతి పండగ ప్రారంభంగానే గ్రామీణ ప్రాంతాలలో ప్రతీ ఇంటికి హరిదాసులు హరిలో రంగ అంటూ సందడి చేసేవారు. చిన్నపిల్లలు హరిదాసును చూడగానే చప్పట్లు కొడుతూ హరిదాసులు వెనక తిరిగేవారు. హరిదాసు ఇంటి ముందుకు రాగానే ఇంట్లో ఉన్న మహిళలు బియ్యం, చిల్లరతో స్వయంపాకలను హరిదాసులకు సమర్పించేవారు. నెల గంట ప్రారంభం కాగానే నెలరోజులు గ్రామాలలో తిరుగుతూ ఇచ్చినది పుచ్చుకుంటూ సందడి చేసేవారు. ఒక చేతిలో చిడతలు, మరో చేతిలో తుంబురా, శిరస్సున అక్షయపాత్ర, మెడలో పూలహారం ధరించి హరిలో రంగ అంటూ గానం చేసేవారు. కాల క్రమేణా హరిదాసులకు ఆదరణ కరువు కావడంతో గ్రామాలలో హరిదాసులు కనబడటం మానేశారు. ఇప్పటి చిన్నారులకు హరిదాసులను తెలియపోయినా కంప్యూటర్ల మీద, సెల్‌ఫోన్లమీద శ్రద్ధ చూపించడంతో తల్లిదండ్రులు హరిదాసు గురించి చెప్పడం మానేశారు. కొన్నాళ్ళకు ఈ విధంగా ఉండేవారంటూ పుస్తకాలలో చూపించే అవకాశం ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు ఏర్పాడుతుంది.


23వార్డులో రోగులకు ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఆదేశాలు మేరకు లబ్ధిదారులకు వార్డు అధ్యక్షులు బొడ్డేడ మురళి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేశారు.
-న్యూస్‌లీడర్, అనకాపల్లి

ఒత్తిడిలేని విద్యను అందించాలి

వ్యక్తిత్వ వికాస నిపుణులు యండమూరి వీరేంద్రనాథ్



యండమూరి వీరేంద్రనాథ్‌ను సత్కరిస్తున్న దృశ్యం

కశింకోట, న్యూస్‌లీడర్: ఏ రంగంలోనైనా పిల్లల ఆసక్తి మేరకు తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలని ప్రముఖ రచయిత, రాష్ట్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, వ్యక్తిత్వ వికాస నిపుణులు యండమూరి వీరేంద్రనాథ్ అన్నారు. బుధవారం రాత్రి సెయింట్‌జాన్స్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల 15వ వార్షికోత్సవం జరిగింది. విద్యాసంస్థ అధినేత బత్తుల జాన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి యండమూరి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను కేవలం టీవీలకు, సెల్‌ఫోన్‌లకు మాత్రమే అలవాటు పడుతున్నారని, వీటిని దూరంగా ఉంచే బాధ్యత తల్లిదండ్రులపై ఉందని అన్నారు. ఒత్తిడిలేని విద్యను అందించాలని సూచించారు. మరో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులంతా పట్టుదల, ప్రణాళికతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, పాఠశాలలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల డైరెక్టరు బత్తుల నోబుల్‌కుమార్, కరస్పాండెంట్ బత్తుల అనూరాధ తదితరులు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే చేతులమీదుగా బహుమతులు అందించారు.

ఉత్తమ పాఠశాల విద్యార్థులను డిమోట్ చేయవద్దు

గిరిజన సంక్షేమ శాఖ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు, న్యూస్‌లీడర్: ఉత్తమ పాఠశాల విద్యార్థులను దిగువ తరగతులలో ఉంచుతున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని డిమోట్ చేయవద్దని రాష్ట్ర గిరిజన సంక్షేమ, ప్రాథమిక ఆరోగ్యశాఖ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఐటిడిఏ కార్యాలయంలో ప్రాజెక్టు అధికారి డి.కె. బాలాజీతో కలిసి ఉత్తమ పాఠశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ పాఠశాల్లో ఉన్న మౌలిక వసతులు, తరగతి గదులు, వసతి గృహాల సామర్థ్యం అడిగి తెలుసుకు న్నారు. ఉత్తీర్ణత శాతంపై ఆరా తీసారు. రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు గిరిజన విద్యకు ఖర్చు చేస్తోందన్నారు. గిరిజన విద్యార్థులు వివిధ రంగాలలో స్థిరపడేలా నాణ్యమైన విద్యను అందించాలన్నారు. తల్లిదండ్రులు విద్యావంతులు కాకపోయినా పిల్లలను ఉత్తమ పాఠశాలల్లో చేర్పడానికి ఆసక్తి కనపరుస్తున్నా రన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. విద్యా విధానంలో మార్పులు రావాలన్నారు. ఈ సమావేశంలో సంక్షేమశాఖ ఉప సంచాలకులు జి. విజయకుమార్, పర్యవేక్షకులు జి.శ్రీనివాస రెడ్డి, ఉత్తమ పాఠశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.



6వ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అనకాపల్లి మండలంలోని పూడేరు గ్రామంలో కార్యక్రమంలో పాల్గొని చంద్రన్న సంక్రాంతి కానుకలు, అంగన్వాడీ పిల్లలకు బాలామృతంను, ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.
-న్యూస్‌లీడర్, అనకాపలి

సంచలన వార్తాపత్రిక లీడర్ ఉత్తరాంధ్ర జోన్

మోడల్ పాఠశాలల్లో 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు

లక్కవరపుకోట(న్యూస్ లీడర్)- స్థానిక ఏపి మోడల్ పాఠశాలల్లో 2019-20 విద్యాసంవత్సరంలో ఆరవ తరగతిలో ప్రవేశానికి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ అంజలీదేవి తెలిపారు. దీనికోసం ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తుచేయవలసిందిగా చెప్పారు. అభ్యర్థులు 1-9-2007నుండి 31- 8-2009 మధ్య జన్మించి ఉండాలన్నారు రు.2017-18,20 18-19వి ద్యా సంవ త్సరంలో అభ్యర్థులు 5వ తరగతి చదివి ప్రమోషన్ పొందాలన్నారు. ప్ర వేశ పరీక్ష రుసుం ఎస్సీ,ఎస్టీ లకు 100 రూపాయిలు, ఎస్టీలకు 30రూపాయిలుగా ఉందని తెలిపారు. ఈ మొత్తాన్ని జనవరి పదవ తేదీ ఫిబ్రవరి 2వ తేదీవరకు ఆన్‌లైన్‌లో జమచేయ వలసిం దిగాతెలిపారు. ఆన్‌లైన్ చేసినదరఖాస్తుకు ఆధార్, స్టడీ సర్టిఫికెట్ ప్రతులు జతచేసి స్కూలు పనివేళల్లో అందించాలన్నారు.

సంక్షేమ పథకాలు అందరూ అందుకోవాలి

మంత్రి అయ్యన్నపాత్రుడు



జన్మభూమి సభలో మాట్లాడుతున్న అయ్యన్న పాత్రుడు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతోందని, వాటిని ప్రజలు ఎంత వరకు వినియోగించుకుంటున్నారో పరిశీలించేందుకు జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖమంత్రి అయ్యన్నపాత్రుడు అన్నారు. పార్వతీపురం మున్సిపాల్టీ పరిధిలోని ఎస్.కన్వెన్షన్ హాల్లో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్ని గ్రామాల్లో 80శాతం సీసీరోడ్లు నిర్మాణం పూర్తి అయ్యిందని, దేశంలో 29రాష్ట్రాలు ఉండగా ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో 25వేల కిలోమీటర్ల సీసీ రోడ్డు వేయగా మిగిలిన రాష్ట్రాల్లో 12వేల కిలోమీటర్ల వరకు సీసీ రోడ్డు ఉన్నాయన్నారు. ఎస్సీ ఎస్టీలకు రెండు లక్షలరూపాయలుసబ్సిడీగా అందచేస్తున్నామని, నాలుగున్నరేళ్లలో 20 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. చంద్రన్న బీమా పథకంద్వారా సహజమరణానికి రెండు లక్షలు, ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షల రూపాయలు చెల్లిస్తున్నామని వెల్లడించారు. వృద్ధులవికలాంగ వితంతువులకు నెలకు వెయ్యిరూపాయల పెన్షన్ అందిస్తున్న ప్రభుత్వం టీడీపీయేనన్నారు. డ్వాక్రా మహిళలకు పసుపు కుంకుమ కింద పదివేల చొప్పున అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో నీటి వనరుల అభివృద్ధి చేసేందుకు నీరు చెట్టు పథకంలో చెరువులు, కాలువలు, నీటికుంటలు తవ్వి నీటి వనరులను పెంచడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 18వేల కోట్ల అప్పుల్లో ఉన్నప్పటికీ అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తూ ప్రతి ఒక్క కుటుంబం నెలకు పదివేల రూపాయల ఆదాయం సంపాదించే విధంగా చర్యలు చేపట్టిందన్నారు. పార్వతీపురం మున్సిపాల్టీలో బైపాస్‌రోడ్‌కు 66కోట్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. శాసనమండలి సభ్యులు ద్వారపురెడ్డి జగదీష్ మాట్లాడుతూ తోటపల్లి ప్రాజెక్టును 570 కోట్లతో పూర్తి చేయడం జరిగిందన్నారు.జంఝావతి ప్రాజెక్టును గత ప్రభుత్వం అర్ధాంతరంగా నిలిపివేసిందని చెప్పారు. పార్వతీపురం ప్రజల చిరకాల కోరికైన రైల్ ఓవర్ బ్రిడ్జి పూర్తి ప్రారంభించడం గర్వంగా వుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ డా. శోభ స్వాతిరాణి, పార్వతీపురం శాసనసభ్యులు బొబ్బిలి చిరంజీవులు, సంయుక్త కలెక్టర్ కె.వెంకటరమణరెడ్డి, సంయుక్త కలెక్టర్ 2 జె సీతారామారావు, పార్వతీపురం మున్సిపల్ ఛైర్‌పర్సన్ శ్రీదేవి, జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు కొయ్యన శ్రీవాణి, వైస్‌ఛైర్మన్ జయప్రకాష్ నారాయణ్, గ్రంథాలయ బోర్డ్ డైరెక్టర్ వెంకటనాయుడు, వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత సుందరీకరణకు ప్రాధాన్యతనివ్వండి

కమిషనర్ హరినారాయణన్



అధికారులతో మాట్లాడుతున్న జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ జీవీఎంసీ పరిధిలో నగర స్వచ్ఛత, సుందరీకరణకు ప్రాధాన్యతనివ్వాలని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటన సందర్భంగా ఎర్రిమ్మ గుడి పరిసర ప్రాంతాలు సందర్శించి అపారి శుభ్రానికి తావులేకుండా చూడా లని పేర్కొన్నారు. రైల్వేస్టేషన్ ఏరియాలో గోడలు, కెర్బ్‌వాల్స్, ఫుట్‌పాత్‌లు వెంటనే శుభ్రం చేయాలి అవసరమైన చోట మరమ్మత్తులు చేయవలసినదిగా ఇ.ఇ చిరంజీవికి కోరారు. రైల్వేస్టేషన్ దగ్గర లో ఉన్న ఆటోవారిని మరియు రోడ్డుపై ఉన్న టిఫిన్ బండిని నిర్దేశించిన స్థలంలో మాత్రమే ఉంచి ప్రజలకు సహకరించవలసినదిగా కోరారు. రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ లో డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిర్వాహకులకు డబ్బులు వసూలు చేయరాదని తెలిపారు. రైల్వేస్టేషన్ దగ్గర ఉన్న ఆటోడ్రైవర్లకు, ప్రయాణీకులకు పబ్లిక్ టాయిలెట్స్ వాడి స్వచ్ఛతకు సహకరించవలసినదిగా కోరారు.పర్యటనలో నాలుగవ జోనల్ కమిషనర్ రమణమూర్తి, సి.యం.ఓ.హెచ్ డా.ఎ.హేమంత్, ఎ.యం.ఓ.హెచ్ మురళీమోహన్, ఇ.ఇ చిరంజీవి, ఎసిపి అమ్మాజీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్



గవర్నర్ నుంచి డాక్టరేట్ పట్టా స్వీకరిస్తున్న ఝాన్సీ రాణి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ ఏయూ కంప్యూటర్ సైన్స్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఎస్.ఝాన్సీ రాణి డాక్టరేట్ స్వీకరించారు. ఏయూలో జరిగిన 85,86 సంయుక్త స్నాతకోత్సవంలో ఆమె గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ ఉత్తర్వులను అందుకున్నారు. విభాగ ఆచార్యులు ఓ.వల్లి కుమారి పర్యవేక్షణలో 'కంటెంట్ బేస్డ్ ఇమేజ్ రిట్రీవల్ టెక్నిక్స్' అంశంపై ఝాన్సీ పరిశోధన జరిపారు.

39వ వార్డులో జన్మభూమి



సభలో మాట్లాడుతున్న విష్ణుకుమార్ రాజు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : 39వ వార్డు లో మాధవధారలో మాధవస్వామి కళ్యాణమండపంలో 6 వ విడత జన్మభూమిమన ఊరు కార్యక్రమం జరిగినది . ఈ కార్యక్రమానికి జీవీఎంసీ నోడల్ అధికారి ఏ.డి.సి మూర్తి గారు సభాధ్యక్షత జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా విశాఖ ఉత్తరని యోజక వర్గం శాసన సభ సభ్యులు పెనుమత్స విష్ణుకుమార్ రాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాకి గోవిందరెడ్డి 37వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంకల అప్పారావు అధిక సంఖ్యలో ప్రజలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు .

నీటి సరఫరాకు అంతరాయం

సాలూరు,న్యూస్‌లీడర్ : పట్టణంలో గాంధీ పార్కులోని రెండవ తాగునీటి రిజర్వాయర్ పంపింగ్ పైప్‌లైన్ పగలుటంతోటివలన పలు వీధులకు నీటి సరఫరా అంతరాయం ఏర్పడిందని కమిషనర్ ఎం.ఎం.నాయుడు తెలిపారు.పట్టణంలో దుర్గానవీధి, ఎరుకలవీధి, శతపతివీధి, లావేటివీధి, డబ్బివీధిలో కొంతభాగం, తెలగవీధి, గొల్లవీధి, మెయిన్‌రోడ్డు, గాంధీనగర్, నాయుడువీధి, వెంకటేశ్వరకాలనీ, బంగారమ్మపేట ప్రాంతాలకు నీటిసరఫరా అంతరాయం ఏర్పడింది.

170 సంపద తయారీ కేంద్రాలు పూర్తి

పాచిపెంట,న్యూస్‌లీడర్ : పార్వతీపురం డివిజన్‌లోని 408 పంచాయితీల పరిధిలో మంజూరైన 272 చెత్తనుంచి సంపద తయారీ కేంద్రాల్లో 170 పూర్తయినట్లు డీఎల్‌పీఓ ఎస్‌పీహెచ్‌ఎల్‌ఎన్ఎం రాజు తెలిపారు. మండలంలో కస్పాయవలసలో జరిగిన గ్రామసభలో పాల్గొన్న ఆయన విలేఖరులతో మాట్లాడారు. గ్రామాల్లో అపారిశుధ్యం ఉంటే కార్యదర్శులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో తూర్పులో పొడి, తడి చెత్తను వేర్వేరుగా సేకరించడానికి ప్రతి ఇంటికీ రెండు బుట్టలను అందిస్తున్నట్లు తెలిపారు.

పారిశుద్ధ్య కార్మికుల సమ్మె

శృంగవరపుకోట,న్యూస్‌లీడర్: వేతనాలు చెల్లించాలని కోరుతూ పంచాయితీ పారిశుధ్య కార్మికులు చేపట్టిన సమ్మె ఏడోరోజుకు చేరిం ది.ఆరు నెలలు నుంచి వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు సమ్మె బాట పట్టారు. బుధవారం తరలించే వాహనం వేరే వ్యక్తితో తీయిస్తుండటంతో సమ్మె చేస్తున్న కార్మికులు వాహనాన్ని అడ్డుకున్నారు. వాహనం తీస్తే ఊరు కునేది లేదని, వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు ఆందోళన చేసారు.

మహిళలపై అరాచకాలకు నిరసన

బొబ్బిలి, న్యూస్‌లీడర్ : విద్యార్ధులు, చిన్నపిల్లలు, మహిళలపై జరుగుతున్న అరాచకాలకు నిరసనగా రాజా కళాశాలలో రాష్ట్రీయ గరిమా అభియాన్ ఆధ్వర్యంలో డిగ్నిటీ మార్చ్ పై నిర్వహించిన సదస్సులో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎస్సీ గౌతమి సాలి ముఖ్య అతిథిగా హాజరై మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. అందుకు దోహద పడుతున్న చట్టాలను, ఇతర అంశాలపై అవగాహన కల్పించారు.

గిరిజనావసరాలు తెలుసుకోవాలి

ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ కార్యదర్శి ఎస్ఎస్‌రావత్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్.ఎస్.రావత్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : గిరిమిత్ర సమావేశం పార్వతీపురంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ కార్యదర్శి ఎస్ఎస్‌రావత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం, పౌష్టికాహారం, విద్యపై ఎక్కువ శ్రద్ధ చూపాలన్నారు. గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందితే మొత్తం రాష్ట్రం అభివృద్ధి చెందినట్లేనన్నారు. ఇంజనీరింగ్ శాఖ సమీక్షలో చేపట్టిన కార్యక్రమాల గురించి ఆరా తీసారు. బిటిరోడ్లు 51 మంజూరు కాగా 2 రోడ్లు పూర్తయ్యాయని మిగిలిన పనులు ప్రగతిలో ఉన్నాయన్నారు. పంచాయితీరాజ్ శాఖలో పనులపై జరుగుతున్న జాప్యంపై అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థులకు రాగిసంకటి, చికెన్, పండ్లు ఇస్తున్నారా అని ప్రశ్నించగా ఇస్తున్నామని అధికారులు సమాధానమిచ్చారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖకు సంబంధించి గర్భిణీలకు మాతృత్వ వందన యోజన రిజిస్ట్రేషన్లపై ఆరా తీసారు. బ్యాంకు ఖాతాలు, నగదు జమలపై విచారించగా బ్యాంకు ఖాతాలు లేవని చెప్పగా సత్వరమే చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఎపిడీ ఎన్ఆర్ఇజిఎస్ డీఎం జెసిసి, గృహనిర్మాణశాఖ నీటిపారుదలశాఖ, తదితర శాఖాధికారులతో ప్రగతి గురించి వాకబుచేశారు. ఈసమావేశంలో ఐటీడీఎ ప్రాజెక్టు అధికారి డా. జి లక్ష్మి, ఇతర శాఖాధికారులు పాల్గొన్నారు.

నేషనల్ యూత్ ప్రెసిడెంట్‌గా రాజుగౌడ్



విశాఖపట్నం,న్యూస్‌లీడర్ :నేషనల్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ (న్యూఢిల్లీ). ఓబీసీ వింగ్‌కి ఆంధ్ర విశ్వవి ద్యాలయం రీసెర్చ్ స్కాలర్ రాజు గౌడ్ ని నేషనల్ యూత్ ప్రెసిడెంట్‌గా నియమించారు. ఈమేరకు ఫోరమ్ జాతీయ అధ్యక్షులు నెల్లి గురు దేవ్ జీ ఉత్తర్వులు జారీచేశారు. గత అనేక ఏళ్ల నుంచి సమైక్యాంధ్ర ఉద్యమం, బీసీ విద్యార్థి ,యువజన ఉద్యమాల్లో ఆయన చేసిన కృషికి అభినందించారు. ఇక నుంచి జాతీయ స్థాయిలో బలహీన వర్గాల యువ తకు అండగా వారి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు ,వివిధ సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు




జనసేన నాయకురాలు పసుపులేటి ఉషాకిరణ్ అధ్వర్యంలో ఉదయం 6 గంటల నుంచి కంచర పాలెం ఇండస్ట్రియల్ ఎస్టేట్ 3 స్టార్ వారియర్స్ క్లబ్ సభ్యులతో పార్టీ ఎన్నికల గుర్తు గాజు గ్లాసుని పరిచయ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా మెంబర్లు అందరికి గాజు గ్లాసుతో టీ ఇస్తూ పార్టీ మానిఫెస్టో వివరించారు. -న్యూస్‌లీడర్, విశాఖపట్నం

స్టీల్‌ప్లాంట్ ట్రైనీ నియామకాలపై సీబీఐతో దర్యాప్తు చేయాలి

గవర్నర్‌కు ఏపీ నిరుద్యోగ జేఏసీ వినతి

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగులకు స్టీల్‌ప్లాంట్ మేనేజిమెంట్ ట్రైనీ నియామకాల్లో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకపోవడం అన్యాయమని, దీనిపై సీబీఐతో దర్యాప్తు నిర్వహించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సమయం హేమంతకుమార్ రాష్ట్ర గవర్నర్ నరసింహన్‌కు వినతి పత్రం అందచేశారు. ఏయూ స్నాతకోత్సవానికి విశ్వవిద్యాలయం ఛాన్సలర్ హోదాలో హాజరైన గవర్నర్‌ను హేమంతకుమార్ నేతృత్వంలో నిరుద్యోగ జేఏసీ ప్రతినిధులు కలిసారు. ఈసందర్భంగా హేమంత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రానికి అన్ని విధాలా అన్యాయం జరుగుతోందన్నారు. నిరుద్యోగ సమస్యపరిష్కరించడం లేదని తెలిపారు. ఏపీపీఎస్‌సీ చరిత్రలోనే అతి తక్కువ పోస్టులకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు.రాష్ట్ర విభజన చట్టాన్ని కేంద్రం అమలు చేయడం లేదన్నారు.ప్రత్యేక హోదా, విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు కాలేదన్నారు.ప్రత్యేక హోదా,రైల్వేజోన్ వస్తే నిరుద్యోగులకు ఉపాధిఅవకాశాలు కలిగి వుండేవన్నారు. భారతదేశంలో 6 జోన్ల నుండి 8కి 1951లో కేటాయించారని, తరువాత బీహార్‌లో కూడా హాజీపూర్ రైల్వేజోన్ మంజూరైందని, కొన్ని రాష్ట్రాల్లో ఒకటికి మించి జోన్లు వున్నాయన్నారు. రాజకీయ వొత్తిళ్ల వలనకూడా రైల్వేజోన్‌లు ఏర్పాటు అవుతున్నాయన్నారు.అయితే వెనుకబడిన ప్రాంతమైన ఉత్తరాంధ్రలో విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ ఏర్పాటు కావడం విచారకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ భద్రత వుండే విధంగా ప్రతి జిల్లాకు కనీసం వెయ్యి ఉద్యోగాలు రాష్ట్ర ప్రభుత్వ కాలపరిమితి లోపు ఇవ్వాలనికోరారు. లేకుంటే 36 లక్షల నిరుద్యోగ కుటుంబాలు ప్రభుత్వ పతనానికి పనిచేస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జేసీసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

దళిత సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గొల్లమాల



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : దళితసేన రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గొల్లమాల అప్పారావు ను నియమిస్తూ దళితసేన రాష్ట్ర అధ్యక్షుడు పాలేటి పెంటారావు ఉత్తర్వు లను జారీచేశారు. టీడీపీలో సీనియర్ నాయకుడిగా వ్యవహరి స్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ తనకు పదవి ఇచ్చిన నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సమస్యల పై పోరాటం సాగిస్తానన్నారు.

సమ్మెను జయప్రదం చేసినందుకు ధన్యవాదాలు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : బీజేపి, టిడిపి ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ఉద్యోగ, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అఖిలపక్ష కార్మిక సంఘాలు, ఉద్యోగ ఫెడరేషన్లు ఇచ్చిన జనవరి 8,9 దేశవ్యాప్త సమ్మె పిలుపు భాగంగా రెండురోజుల పాటు వేలాదిగా సమ్మెలో పాల్గొని జయప్రదం చేసిన కార్మికులు, ప్రజలకు సిఐటియు విశాఖ జిల్లా కమిటీ ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు ఈ సమ్మె చెంపపెట్టులాంటిది. ఈ సమ్మె ద్వారా యావత్తు కార్మికలోకం గర్జించింది. ఇప్పటికైనా కార్మిక, ఉద్యోగులకు అనుకూలమైన విధానాలను అమలు చేయాలని డిమాండ్ చేసారు

పరిసరాలు పరిశుభ్రతగా ఉంచాలి

ఎంపీడీఓ మీనాకుమారి



గ్రామంలో పారిశుధ్య పనులు చేడుతున్న దృశ్యం

దుంబ్రిగుడ, న్యూస్‌లీడర్ : పరిశరాలు పరిశుభ్రత అందరి బాధ్యత ని ఎంపిడిఓ మీనాకుమారి తెలిపారు.జన్మభూ మి మామూలు కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండల కేంద్రము దుం బ్రిగుడ గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసం దర్భంగా గ్రామం లో నిర్వహణ వీధులను శుభ్రం చేయించారు. ఈవిషయం మైఅమె మాట్లాడుతూ మండల కేంద్రము గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.పరిశరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతీ ఒక్కరూ సహకరిం చాలని కోరారు.ఇకపై పయోగించి పారేసే వ్యర్థాలను ఎక్కడిబడితేఅక్కడ పడేయకుండా ఉంటేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తామని చెప్పారు.రోడ్లపై విచక్షణ రహితంగా చెత్తను పడేసే వారిపైకఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మండల కేంద్రము లో ఉన్న దుకాణాలదారులు తమవద్ద యోగించి పారేసే వ్యర్థాలను ఎక్కడిబడితేఅక్కడ పడేయకుండా ఉంటేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.ప్రభుత్వ ఆదేశాలు కూడా ధిక్కరించిన వారి పై అపరాధ రుసుం వసూలు చేస్తామని హెచ్చరించారు.

నిందితునికి యావజ్జీవ కారాగార శిక్ష

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : విశాఖ పండావీధిలో సంచలనం సృష్టించిన భవాని హత్యకేసులో నిందితునికి రెండు యావజ్జీవ జైలుశిక్షలు విధిస్తూ ఎస్సీ ఎస్టీ నేరాల ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ఓ వెంకట నాగేశ్వరరావు తీర్పునిచ్చారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలాది శ్రీనివాసు అందించిన వివరాల ప్రకారం... నిందితుడు బొంతలపు సతీష్(23) విశాఖ వన్‌టౌన్ ప్రాంతంలోని పండావీధి నివాసి. డిగ్రీ వరకు చదువుకున్నాడని, అదే ప్రాంతానికి చెందిన బి భవాని(19)కి మాయమాటలు చెప్పి దగ్గరయ్యాడని, ప్రేమపేరుతో నాటకమాడాడన్నారు. ఇద్దరు పెళ్లికి కూడా సిద్ధమయ్యారని ఈ విషయం కుటుంబపెద్దలకు కూడా తెలియజేసారన్నారు. అయితే నిందితుడు సతీష్ మాత్రం భవానీని అనుమానించేవాడని, ఐయితకు ప్రేమ నటించి ప్రేమ ఆమెపై కక్ష పెంచుకున్నాడని, ప్రేమ పేరుతో వంచించి పథకం ప్రకారం హత్యకు ప్రణాళిక సిద్ధం చేశాడన్నారు. 2017జూలై 8న తన ఇంటి రావాలని సతీష్ భవానీని పిలిచాడు. సతీష్ మాటలు నమ్మి భవాని అతని ఇంటికి వెళ్లిందని ఆ సమయంలో ఇద్దరిమధ్య స్వల్ప ఘర్షణ జరిగిందని అదే అదునుగా పక్కనే వున్న గాజుసీసాను పగలగొట్టి భవాని గొంతులో బలంగా గుచ్చాడని తెలిపారు. తీవ్రరక్తస్రావం లో ఉన్న భవాని తలపై ఇనుపరాడ్డుతో బలంగా కొట్టడంతో రక్తపుమడుగులో కొట్టుమిట్టాడుతూ ఆర్తనాదాల మధ్య మృతి చెందిందని వివరించారు. ఈ కేసును వన్‌టౌన్‌పోలీసులు దర్యాప్తు చేశారని, దీనిపై అభియోగపత్రాన్ని దాఖలుచేయడం జరిగిందన్నారు. నేరం ఋజువు కావడంతో న్యాయమూర్తి నిందితునికి జీవితఖైదు విధించారన్నారు. రెండునేరాలు ఏకకాలంలో అమలు జరగాలని తీర్పులో పేర్కొన్నారు.

8వ రోజుకు చేసిన నిరసన దీక్షలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : 52వ వార్డు ఈ సేవ కేంద్రం అవరణలో ఏర్పాటు చేస్తున్న డైరెక్టర్స్ సెంటర్ వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరసన దీక్షలు 8వరోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా బీజేపీ మహిళా నాయకురాలు ప్రేమకుమారి మాట్లాడుతూ ప్రజల నివాసాల మధ్య సెంటర్ ఏర్పాటును నిలిపివేయాలని డిమాండ్ చేసారు. ఈ సమస్యపై ప్రజలు ఏకమై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తే సమస్య పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు జనసేన నాయకులు చింతలపూడి వెంకట్రామయ్య, సీపీఐ, సిపిఎం నాయకులు యెల్లేటి శ్రీనివాసరావు, పి దుర్గారావు, పాల వెంకయ్య, సారిపల్లి ఆనంద్, జీలకర్ర రమణ, పిల్లి మహాలక్ష్మి, డెగల బలరాంమూర్తి, అండిబోయిన సూకర్రాజు, జీలకర్ర భువనేశ్వరి, తదితరులు పాల్గొని ప్రసంగించారు. అన్ని రాజకీయ పార్టీల సభ్యులు జీవీఎంసీ కమిషనర్కు, జిల్లా కలెక్టర్కు వినతిపత్రాలు అందచేశారు.

రోడ్ల నిర్మాణానికి రూ.600 కోట్లు మంజూరు

గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి రావత్

పార్వతీపురం,న్యూస్ లీడర్ ఈ రాష్ట్రంలోని వివిధ ఐటిడిఎపరిధిలోని గిరిజన గ్రామాలలో బి టి రోడ్ల నిర్మాణానికి 600 కోట్లు మంజూరు చేసినట్లు గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఎస్ఎస్ రావత్ తెలిపారు. బుధవారం ఆయన కలెక్టర్ క్యాంపస్లో తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో గిరిజన గ్రామాల్లో %జె.డి.పీ.కు రోడ్ల నిర్మాణానికి మరో 500 కోట్లు ఆర్అండ్బి కి 200 కోట్లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. నాబార్డ్ నిధులతో రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు 100 కోట్లు మంజూరయ్యాయి అన్నారు. గిరిజన గ్రామాలకు కనెక్టివిటీ పెంచడానికి గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మార్చి నాటికి రోడ్ల నిర్మాణాలు పూర్తి చేసే లక్ష్యాలను చేరుకుంటామని రావత్ తెలిపారు. అలాగే గిరిజన గ్రామాలకు మంచినీటి సౌకర్యం కల్పించడానికి 250 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. గిరిజన గ్రామాలలో డిజిటల్ సర్వీసెస్ గ్రామ పంచాయితీలు ఏర్పాటు చేసి అక్కడి నుండి ఉపాధి హామీ పనులు వేతనాలు పెంపు తదితర సేవా కార్యక్రమాలు అందించే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సర్వ శిక్షా అభియాన్ నిధుల కింద మంజూరు చేసే పాఠశాల భవనాలకు నిధులు లేక భవనాలు మధ్యలో నిలిచి పోయాయని ఆయన దృష్టికి తేగా వీటిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. హౌసింగ్ నిర్మాణాలు చేపడుతున్న పి.టి.జి తెగలకు లక్ష రూపాయలు మంజూరు చేయగా డీసిఎస్ కింద మరో 70 వేలు మంజూరు చేస్తామన్నారు. గిరిజన ప్రాంతాలలో సాగునీటికి సమస్యలు లేవని వీటి నీటి కల్పనకు నిధులకు ఎలాంటి ఢోకా లేదని అయితే జనాభా ప్రాతిపదికన సర్వే చేసి తగిన వనరులు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి డాక్టర్ జి లక్ష్మీశ గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె వి ఎస్ ఎస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాంల భద్రతకు చర్యలు

నెల్లిమర్ల, న్యూస్‌లీడర్: నెల్లిమర్లలో ఈవీఎంల గోదాం వద్ద నిత్యం గట్టి భద్రత చర్యలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘ ప్రధానాధికారి రాంప్రకాశ్ సిసోదియా ఆదేశించారు. నగర పంచాయితీ పరిధిలో ఉన్న జిల్లా ఈవీఎంలను భద్రపరిచేందు నూతనంగా నిర్మించిన గోదామును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక్కడ ఈవీఎం యంత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని అధికారులకు సూచించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ప్రస్తుతం వీవీ ప్యాట్స్‌ను జిల్లా నియోజకవర్గాల సంస్థకు చెందిన గోదాములో భద్రపరిచామని అధికారులు తెలియజేశారు. అంతకు ముందు ఈవీఎంల గోదాము భవనం ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. గోదాములో భద్రతచర్యలను పరిశీలించారు. అనంతరం అక్కడ నుంచి విజయనగరం తిరుగుముఖం పట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరిజవహర్‌లాల్, డీఆర్వో జె.వెంకట్రావు, ఆర్డీవో జేవీ.మురళి, ఉపకలెక్టర్లు ఎం.గణపతిరావు, కె.మనోరమ, తహసీల్దార్ శర్మ, ర.భ.శాఖ డీఈ ఫణిశ్వర్, నగర పంచాయితీ కమిషనర్ టి.జయరాం తదితరులు పాల్గొన్నారు

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం
శుక్రవారం 11-1-2019

నెల్లిమర్ల జ్యూట్ మిల్లు లాకౌట్

విజయనగరం : కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా 10 కార్మిక సంఘాలు ఓవైపు రెండ్రోజుల భారత్ బంద్ పాటించగా.. మరోవైపు సంక్రాంతి పండగపూట ఓ జ్యూట్ మిల్లు యాజమాన్యం కార్మికులకు షాక్ ఇచ్చింది. విజయనగరం జిల్లాలోని నెల్లిమర్ల జ్యూట్ మిల్లును లాకౌట్ చేస్తున్నామని మిల్లు యాజమాన్యం గురువారం ఉదయం ప్రకటించింది.



దీంతో 2500 మంది కార్మికులు రోడ్డున పడే పరిస్థితి తలెత్తింది. రాష్ట్రంలోనే అతి పెద్దదైన ఈ జ్యూట్ మిల్లు మూతపడడంతో కార్మికులు ఆందోళన చెందుతున్నారు.

రిజర్వేషన్ సరే.. అమలే అసలు సమస్య

ప్రత్యేక ప్రతినిధి

మబ్బులేని వానలా.. ఉరుములేని పిడుగులా అగ్రవర్ణాల్లో పేదలకు విద్యా ఉద్యోగ రంగాలలో 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ మోడీ ప్రభుత్వం అనూహ్య నిర్ణయం తీసుకుంది. అంతేనా 124వ రాజ్యాంగ సవరణ చేస్తూ లోకసభలోనూ రాజ్యలభలోనూ ఆమోదింప జేసుకుంది. ఇక రాష్ట్రపతి సంతకం చట్టరూపం దాల్చడం లాంఛనం మాత్రమే. అయితే రిజర్వేషన్లు అంటేనే వాటి దుర్వినియోగం తప్పదు. హరిజనుల పేర ఆ సౌకర్యం పొందేవారిలో దొంగ సర్టిఫికెట్లతో పొందినవారి సంఖ్య గణనీయంగా ఉందని వార్తలు వస్తూ ఉంటాయి. వేముల రోహిత్ విషయమే చూడండి, ఇంటర్ వరకు బిసి, డిగ్రీకి వచ్చేసరికి ఎస్సీ. ఆ సర్టిఫికెట్టు ఎలా సంపాదించాడు? లోపభూయిష్టమైన వ్యవస్థలో ఏదైనా సాధ్యమే. నా చిన్నప్పుడే విన్నాను - ఓ రెడ్డి తన కులం సర్టిఫికెట్టులో 'కొండ' అని చేర్పించుకుని, ఎస్టీ కోటాలో మెడిసిన్ సీటు సంపాదించాడని. అలాగే బిసిల కోటా కూడా దుర్వినియోగం అవుతూనే ఉంటుంది. ఇక ఆర్థికపరమైన సర్టిఫికెట్టు విషయంలో ఎంతైనా గోల్‌మాల్ చేయవచ్చు. ప్రభుత్వోద్యోగుల విషయంలో తప్ప, యిన్‌కమ్‌టాక్స్ చెల్లించేవారి విషయంలో తప్ప తక్కిన వారి విషయంలో వచ్చే ఆదాయాన్ని తక్కువగా వేసి చూపవచ్చు. రైతుల, వ్యాపారస్తుల ఆదాయాన్ని నిర్ధారించడం చాలా కష్టం. ఓ ఏడాది రావచ్చు, మరో ఏడాది పోవచ్చు. ఇన్ని యిబ్బందులు ఉన్నా కనీసం 25% మందైనా నిజమైన పేదలు ప్రయోజనం పొందుతారని ఆశించాలంతే! ఈ బోగస్ రిజర్వేషన్లే కాదు, అసలైన రిజర్వేషన్ల మీద కూడా అగ్రవర్ణాల వారికి ఓ రకమైన మంట ఉంది. తమకు అడ్డు రానంతవరకు ఎస్సీ, బిసిలపై సానుభూతి వుంటుంది. కానీ ఎప్పుడైతే తన కంటె తక్కువ టాలెంట్ ఉన్నవాడు కాలేజీ సీటో, ఉద్యోగమో కులం పేరుతో ఎగరేసుకుని పోయాడో అప్పట్నుంచి కడుపుమంట ప్రారంభమౌతుంది. ఇక ప్రమోషన్ల విషయంలో ఆ కోటా కారణంగా జూనియర్ వచ్చి నెత్తి మీద కూర్చుంటే పెరుగుతుంది. ఎస్సీల విషయంలో చాలా శతాబ్దాల పాటు అన్యాయం జరిగిందన్న సానుభూతైనా ఉంది. బిసిలకు ఏం తక్కువ వచ్చిందని, రిజర్వేషన్లు? అనే భావం సాధారణ అగ్రవర్ణాలలో ఉంది. ఎస్సీలలో కూడా ఏ చెప్పులు కుట్టేవాడి కొడుకో లబ్ధి పొందాడంటే సరేలే అనుకుని ఊరుకుంటారు కానీ, ఐయేఎస్ ఆఫీసరు కొడుకు కూడా యీ కోటాలో లబ్ధి పొందితే మనసు చివుక్కుమంటుంది. ఇక ఎస్సీ, ఎస్టీ వేధింపు చట్టం ఎన్నో సందర్భాల్లో దుర్వినియోగం అవుతోంది. తమను అదుపు చేయబోయిన వాళ్లపై ఎస్సీ ఉద్యోగులు ఉత్తుత్తి కేసులు పెట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అవన్నీ చూసి సుప్రీం కోర్టు దాన్ని కాస్త సరిదిద్దబోతే ఎన్డీఏలోని ఎస్సీ నాయకుడు బిజెపిని బ్లాక్‌మెయిల్ చేయడం చూసిన అగ్రవర్ణాలకు మరీ మండింది. ఇప్పుడు తమలో పేదలకు లబ్ధి పొందుతున్నారంటే ఆ కోపం కాస్త చల్లారవచ్చు. అది సామాజిక సామరస్యానికి దోహదపడుతుంది. పేదరికానికి ప్రభుత్వం యిచ్చిన నిర్వచనం గమ్మత్తుగా ఉంది. ఏడాదికి 8 లక్షల రూ.ల ఆదాయం తక్కువేమీ కాదు. ఈ ఆదాయంతో నగరంలో ఒకలా బతికితే, పట్టణంలో అంతకంటె మెరుగ్గా, పల్లెలో అయితే యింకా మెరుగ్గా బతకవచ్చు. అలాగే అయిదెకరాల భూమి అంటే ఎన్ని పంటలు పండేది? ఏ పంట పండేది? వెయ్యి చ.అ.ల యిల్లు నగరంలో అయితే ఓ స్థాయి, పట్టణంలో, పల్లెలో అయితే మరో స్థాయి. బిసిలకు 8 లక్షలు క్రీమీ లేయరు పరిమితిగా పెట్టారు కాబట్టి, వీళ్లకూ అదే పెట్టారు. నిజానికి దారిద్ర్యరేఖ ఎంత ఉంది? 2017లో రోజుకి 32 రూ.ల ఆదాయం వచ్చేవాడు పేద అన్నారు. అంటే ఏడాదికి రూ.11,680. నలుగురు సభ్యులున్న కుటుంబంలో నలుగురూ సంపాదిస్తే ఏడాదికి 46,720, పోనీ 50 వేలు వస్తుంది. 50 వేలు వచ్చేవాళ్లు పేదవాళ్లయితే 8 లక్షల వార్షికాదాయం అంటే వాళ్ల కంటె 16 రెట్లు మెరుగ్గా ఉన్నారన్నమాట. నిజమైన పేదలు అంటే ఆ 50 వేల రేఖకు దగ్గర్లో వుండాలి తప్ప దానికి ఎంతో ఎత్తున ఉండకూడదు. ఉంటే వాళ్లకు సహజంగా పలుకుబడి ఉండి, వాళ్లే ఆ బెనిఫిట్స్ కొట్టేస్తారు. ఈ పరిమితిని బాగా తగ్గించి, అచ్చమైన పేదలకు ఫలాలు అందేట్లా చేస్తే మంచిదే. కానీ యిదే పరిమితి తమకూ పెడతారేమోనని ధనిక బిసిలు ఆందోళన చెంది, ఆందోళనలు చేపట్టవచ్చు. చూదాం, ఏమవుతుందో, అంతిమంగా కోర్టు ఏమంటుందో!



ఎలగెలగా..!!

ఆ గతికి వచ్చాయన్నమాట...



తెలంగాణలో తెలుగుదేశం పార్టీ తరఫున నెగ్గిన ఇద్దరు ఎమ్మెల్యేలను కాపాడుకోవడానికి చంద్రబాబు నాయుడు గట్టిగానే ప్రయత్నిస్తూ ఉన్నట్టున్నాడు. సండ్ర, మెచ్చాలను తెలుగుదేశం వైపున నిలుపుకోవడానికి బాబు ప్రయత్నాలు సాగిస్తూ ఉన్నాడు. ఒకవైపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను ఫిరాయింపజేసిన బాబుకు.. తన పార్టీలోని ఎమ్మెల్యేలు ఫిరాయింపు చేయకుండా నిరోధించడానికి ప్రయత్నిస్తుండటమే విచిత్రం. 23 మంది ఎమ్మెల్యేలను వైఎస్సార్సీపీ నుం చి బాబు తెచ్చుకున్నా.. జగన్‌కు జరిగిన నష్టం ఏమీలేదు. ఫిరాయిం పుదారులు తెలుగుదేశం పార్టీకి వైట్ ఎలిఫెంట్స్‌గా మారారు. వారిలో చాలామందికి టికెట్ ఇవ్వకూడదని చంద్రబాబు నాయుడు ఇప్పటికే ఫిక్సయ్యాడట! మరి టికెట్ ఇస్తే ఓడిపోతారు.. అనేవాళ్లను తెచ్చుకుని బాబు ఏం సాధించినట్టు? అనేది పెద్ద డౌట్. ఏపీలో 23 ఎమ్మెల్యేలను తెచ్చుకున్నా.. తెలంగాణలో ఇప్పుడు ఇద్దరు ఎమ్మెల్యేలు జారిపోతే.. టీడీపీ జీరో అయిపోతుంది. అందుకే బాబు వారిని నిలుపుకోవడానికి రకరకాల ఆఫర్లు ఇస్తున్నట్టుగా సమాచా రం. తెలంగాణలో రాజకీయానికి ఏపీలో నామినేటెడ్ పదవులను బాబు ఉపయోగించుకుంటున్నాడట. అది కూడా టీటీడీని బాబు వాడుకుంటున్నట్టుగా సమాచారం. తెలుగుదేశాన్ని వీడ వద్దని టీటీడీలో పదవులు ఇస్తామని.. సండ్ర, మెచ్చాలకు చంద్రబాబు నా యుడు బంపర్ ఆఫర్లు ప్రకటిస్తున్నాడట. ఆఖరికి టీటీడీ పదవులు ఆగతికి వచ్చాయనమాట.

అసలు యాత్ర ముందుంది



పతి శుక్రవారం హైద్రాబాద్‌లో కోర్టు యెదుట హాజరు కావాల్సిన వైఎస్ జగన్, ప్రజా సంకల్ప యాత్ర ఎలా చేస్తాడు? జనంలోకి ఏ మొహం పెట్టుకుని వెళతాడు.? అని ప్రశ్నించిన అధికార తెలుగుదేశం పార్టీకి వైఎస్సార్సీపీ అధినేత తన 'యాత్ర'తోనే సమాధానమిచ్చారు. నిజానికి, సమాధానమిచ్చింది జగన్ మాత్రమే కాదు, రాష్ట్ర ప్రజానీకం కూడా. జగన్ ప్రజా సంకల్ప యాత్రకు పోటెత్తిన జనాన్ని చూసి అధికార పార్టీకి ఎప్పుడో మాట పడిపోయిందనుకోండి.. అది వేరే విషయం. మొత్తం 13 జిల్లాల్లో వైఎస్ జగన్ ప్రజా సంకల్ప యాత్ర జరిగింది. 3648 కిలోమీటర్ల మేర జరిగిన ఈ పాదయాత్రలో 'జగన్ వెంట జనం లేరు' అన్న ప్రస్తావనే ఎక్కడా కన్పించకపోవడం గమనార్హం. మామూలుగా అయితే, 'పచ్చ మీడియా'కి 'లోపాల్ని' కనిపెట్టడమే పని. ఎంత కష్టపడ్డా, ఆ పచ్చ మీడియాకి సైతం, జనం ఖాళీగా వున్న పరిస్థితి జగన్ యాత్రలో ఎక్కడా కన్పించలేదంటే, ఇది కేవలం వైఎస్సార్సీపీ చేసుకున్న 'ఏర్పాట్ల' వల్లనే సాధ్యపడిందని ఎలా అనగలం.? జనం, స్వచ్ఛందంగా జగన్ కోసం వచ్చారు. ఇదీ వాస్తవం. అంచనాలకు మించి వైఎస్ జగన్ చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర విజయవంతమయ్యింది, విజయవంతంగా ముగిసింది కూడా. ఇక, ఇప్పుడు అసలు కథ మొదలయ్యింది.

జనసేనలో సునామీ




జనసేనలో నివురుగప్పిన నిప్పులా ఉన్న ఆధిపత్య పోరు పెద్ద పండగకు బయట పడబోతోందా? అవుననే అంటున్నారు విశ్లేషకులు. సంక్రాంతి నుంచి ఇంచార్జీల నియామకాలు ప్రారంభమైతే పార్టీలో అసలు రచ్చ షురూ అవ్వడం ఖాయంగా కనిపిస్తోంది. ఓ వైపు పవర్ స్టార్ ఫ్యాన్స్, మరోవైపు జనసేన ఆవిర్భావం తర్వాత వచ్చిన నేతలు-కార్యకర్తలు, ఇంకోవైపు ఇటీవలే కొత్తగా కండువాలు కప్పుకున్న ఎన్నారైలు.. వీరంతా నియోజకవర్గ ఇంచార్జీల పోస్టుల కోసం ఎదురు చూస్తున్నారు. ఇంచార్జీలను ప్రకటిస్తే దాదాపుగా వారికే వచ్చే ఎన్నికల్లో టికెట్లు దక్కుతాయి. అప్పుడు ఆటోమేటిగ్గా టిక్కెట్లు ఆశిస్తున్న మిగతా అభ్యర్థుల్లో అసంతృప్తి రేగుతుంది. ఇన్నాళ్లూ పోటీచేద్దామా వద్దా, చేస్తే ఎన్ని స్థానాల్లో చేయాలి, ఎవరితో పొత్తు పెట్టుకోవాలని ఆలోచిస్తున్న పవన్ కల్యాణ్, చంద్రబాబు లవ్ ప్రపోజల్ తో బెంబేలెత్తిపోయి 175 స్థానాల్లో పోటీకి సై అన్నారు. దీంతో నియోజకవర్గ ఇంచార్జీలను ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అందుకే జిల్లాల వారీగా సమీక్షలు జరుపుతూ నాయకులపై ఓ అంచనాకు వస్తున్నారు పవన్. పండగ వరకూ సమీక్షలు, పండగ తర్వాత కమిటీలు అంటున్నారు. కమిటీలు, ఇన్ చార్జిలను ప్రకటిస్తే కచ్చితంగా జనసేనలో సునామీ మొదలైనట్టే. పదవుల కోసం చోటామోటా నేతలంతా ఆవురావురుమంటూ ఎదురుచూస్తున్నారు.

ఇజ్రాయిల్ మాజీ మంత్రికి జైలు



జెరూసలెం : దేశంలో గూఢచార్య కలాపాలను నిర్వహించి శతృదే శమైన ఇరాన్‌కు పలు రహస్యాలను చేరవేసాడన్న ఆరోపణపై ఇజ్రాయిల్ మాజీ మంత్రికి జైలు శిక్షను విధించారు. ఇతనికి 11 సంవత్సరాల వరకు శిక్ష పడవచ్చునని ప్రాసిక్యూటర్లు తెలియ జేసినట్టు ఇజ్రాయిల్ న్యాయశాఖ మంత్రిత్వ శాఖ తెలియజేసింది. 1995-96లో ప్రధా ని ఇజ్‌తక్ రేబిన్ కేబినెట్‌లో ఎనర్జీ, వౌలిక రంగ శాఖ మంత్రిగా పనిచేసిన గొనెన్ సెగావ్ శత్రుదేశంతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు నిరం తరంగా దేశ రహస్యాలు పంపించడం ప్రారంభించాడని ఆతనిపై ఆరో పణ. దీంతో అతనిపై కేసు నమోదు చేసి గత ఏడాది జూలైలో జైలుకు పంపించారు. కాగా, బుధవారం విచారణకు వచ్చిన ఈ కేసులో అతనికి జైలు శిక్షను నిర్ధారించారు. అయితే ఎంతకాలం జైలు శిక్ష విధిం చేది ఫిబ్రవరి 11న తెలుస్తుందని అధికారులు చెప్పారు. కనీసం అతనికి 11 సంవత్సరాల జైలుశిక్ష పడే అవకాశం ఉందని వారు తెలిపారు.

ఆయన అమెరికా హీరో...



వాషింగ్టన్: అమెరికాలోని కాలిఫోర్నియా నగరంలో దుండగుల కాల్పులకు బలైన భారత సంతతి పోలీసు అధికారి రొనిల్ సింగ్(33)పై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశంసలు కురిపించారు. ఆయన 'అమెరికా హీరో అని కితాబి చ్చారు. గతనెల26న అమెరికా-మెక్సికో సరిహద్దు ద్వా రా మెక్సికోకు పారిపోయేందుకు గుస్తావో పెరేజ్ అనే అక్రమ వలస దారుడు ప్రయత్నించాడు. ఈ క్రమంలో సరిహద్దులో తనిఖీలు నిర్వర్తి స్తున్న రొనిల్ సింగ్‌పై ఆ వలసదారుడు కాల్పులకు పాల్పడి పరార య్యా డు. ఈ ఘటన అందరి హృదయాలను కలచివేసింది. అమెరికా గుండె పగిలినంత బాధపడిందని ట్రంప్ వెల్లడిం చారు. కాలిఫోర్నియా పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. రొనిల్ మృతిపై ట్రంప్ సంతాపం వ్యక్తం చేశారు. మృతిచెందిన అధికారి కుటుంబ సభ్యులను, ఆయన తోటి ఉద్యోగులను ట్రంప్ ఇటీవల కలిసి మాట్లాడారు.

వాళ్లతో మాట్లాడడం టైం వేస్ట్.. ట్రంప్ వాకౌట్



అమెరికా-మెక్సికో సరిహద్దులో గోడ నిర్మాణానికి సంబంధించిన అంశంలో బుధవారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ డెమోక్రటిక్ పార్టీకి చెందిన ప్రముఖ నేతలతో సమావేశమయ్యారు. దాని వల్ల ఎలాంటి ఉపయోగమూ లేకుండా పోయింది. దీంతో డెమోక్రాట్లతో మాట్లాడడం సమయం వృథా అంటూ ట్రంప్ మీటింగ్ నుంచి లేచి బయటకు వెళ్లిపోయారు. 'ఇది పూర్తిగా టైం వేస్ట్' అని తర్వాత ట్వీట్ చేశారు. నేను వాళ్లకు బైబై చెప్పి వచ్చేశాను. ఆ సమావేశం ఏమాత్రం ఉపయోగకరంగా లేదు అని ట్వీట్‌లో పేర్కొన్నారు.

ఔను వాళ్లు విడిపోతున్నారు..

ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ అమెజాన్ సీఈఓ జెఫ్ బెజోస్ సంచలన ప్రకటన చేశారు. ప్రపంచంలో అత్యంత సంపన్నుడైన ఆయన తన భార్య మెకంజీతో విడాకులు తీసుకుంటున్నట్లు తెలిపారు. 25 ఏళ్ల వైవాహిక బంధం తర్వాత వారు విడిపోవాలని నిర్ణయించుకున్నారు. సుదీర్ఘ కాలం ప్రేమతో జీవితాన్ని పంచుకున్న తాము పరస్పర అంగీకారంతో విడిపోవాలని నిర్ణయించుకున్నామని, తాము ఇక స్నేహితులుగా కొనసాగుతామని జెఫ్, మెకంజీ సంయుక్తంగా ట్వీట్ చేశారు. తమ జీవితాల్లో జరిగిన అతి పెద్ద మార్పు గురించి ప్రజలకు తెలియ జేయాలనుకుంటున్నాం అని తెలిపారు.



3 లక్షల ఖాతాలను తొలగించిన వాట్సాప్


బాలల అశ్లీల చిత్రాలను పంచుకున్నందుకు చర్యలు



దిల్లీ: బాలల అశ్లీల చిత్రాలను పంచుకున్నందుకు తమ యాప్‌లోని 1.3 లక్షల ఖాతాలను వాట్సాప్ తొలగించింది. భారత్‌తోపాటు వివిధ దేశాల్లోని భద్రత సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు చేసిన అభ్యర్థనల మేరకు ఈ చర్యలు తీసుకుంది. ఎన్‌క్రిప్షన్ విధానం కారణంగా వాట్సాప్ సందేశాల్లో ఏముందో గుర్తించడం మూడో వ్యక్తికి వీలుపడదు. అయితే వినియోగదారుల ప్రొఫైల్ చిత్రాలు, గ్రూప్ ప్రొఫైల్ చిత్రాలు, గ్రూప్‌లకు సంబంధించిన ఇతర సమాచారం ఎన్‌క్రిప్ట్ కావు. వీటిని బట్టి కృత్రిమ మేధస్సు (ఏఐ) సాంకేతికత ద్వారా యాప్‌ను దుర్వినియోగం చేస్తున్నవారిని వాట్సాప్ గుర్తిస్తోంది. ఆండ్రాయిడ్ యాప్‌లకు వేదికైన ప్లేస్టోర్ నుంచి 85 ప్రమాదకర యాప్‌లను ఇటీవల గూగుల్ తొలగించింది. టీవీ రిమోట్ కంట్రోల్, గేమ్స్ పేర్లతో వీటిని దుండగులు ప్లేస్టోర్‌లో పెట్టారు. పైకి ప్రయోజనకరమైన యాప్‌ల్లా కనిపిస్తూనే.. ఇవి స్మార్ట్‌ఫోన్‌ను అదుపులోకి తీసుకుంటాయి. 'ఈజీ యూనివర్సల్ టీవీ రిమోట్' అనే ఇలాంటియాప్‌ను చాలా మంది డౌన్‌లోడ్ చేసుకున్నారు.

నవాజ్ షరీఫ్‌కు అస్వస్థత

ఇస్లామాబాద్: పనామా పత్రాల కుంభకోణం కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ అస్వస్థతతకు గురయ్యారు. తీవ్రమైన జ్వరం, తలనొప్పి, ఒంటి నొప్పులతో బాధపడుతుండడంతో బుధవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. పాకిస్థాన్ ముస్లిం లీగ్ నవాజ్ (పీఎంఎల్ ఎన్) లీడర్, షరీఫ్ కుమార్తె మరియం నవాజ్ తండ్రి అనారోగ్యం గురించి తెలిసి మంగళవారం ఆయనను కలిశారు. 69 సంవత్సరాల షరీఫ్‌కు డిసెంబర్ 24న అల్ అజీజియా కేసులో ఏడు సంవత్సరాల జైలు శిక్ష, పనామా పత్రాల కుంభకోణం కేసులో పది సంవత్సరాల శిక్షను విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. దీంతో పాటు 1.5 బిలియన్ డాలర్లు, 25 మిలియన్ డాలర్లును జరిమానాగా విధించింది. పది సంవత్సరాల శిక్ష పూర్తయిన తరువాత షరీఫ్‌ను ఎటువంటి ప్రజా కార్యకలాపాల్లో పాల్గొనడానికి వీలు లేదని కోర్టు తీర్పునిచ్చింది.



ఐరాస వెళ్లిపోవాలి: మొరేల్స్




గ్వాటెమాల : అవినీతి నిరోధక కేసుల దర్యాప్తు కోసం ప్రత్యేకంగా ఏర్పాటైన ఐరాస కమిషన్ 24 గంటల్లోపు గ్వాటెమాల నుంచి వెళ్లిపోవాలని అధ్యక్షుడు జిమ్మీ మొరేల్స్ ఆదేశాలు జారీ చేశారు. అవినీతి నిరోధక కేసులపై స్వతంత్ర్య దర్యాప్తు చేపట్టగలమని ఆయన ఉద్ఘాటించారు. గ్వాటెమాల విదేశాంగ మంత్రి సాండ్రా జోవెల్ తెలిపిన వివరాల ప్రకారం...అవినీతి అధికారులపై కొరడా ఝళిపించాలని గ్వాటెమాల సర్కార్ నిర్ణయించుకుంది. 2015 లో అవినీతి నిరోధక కమిషన్ ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ ఏర్పాటునకు ఐరాస సహకరించింది. 24 మంది సభ్యులతో కూడిన ఈ కమిషన్ వంద మందికి పైగా కీలక అధికారుల అవినీతి చిట్టాను పారదర్శకంగా బయటపెట్టింది. అరెస్టయినవారిలో కీలక అధికారులు, ప్రముఖ నేతలు కూడా ఉన్నారు. ఆరునెలల నుంచి ఐరాస కమిషన్ దూకుడు పెంచింది. దేశాధ్యక్షుడిగా బాధ్యతలు చేప ట్టక ముందు మొరేల్స్ కూడా అవినీతికి పాల్పడ్డారని ఓ రిపోర్టును ప్రచురించింది. ఆయనను కూడా విచారించాలని గ్వాటెమాల ప్రాసిక్యూషన్ కార్యాలయాన్ని కోరింది. దీనిపై స్పందించిన మొరేల్స్ ఐరాస కమిషన్‌ను రద్దు చేయాలని యోచించారు.

గూగుల్ ప్లేస్టోర్ నుంచి 85 యాప్స్ తొలగింపు



మొబైల్‌లో డేటా భద్రతకు హాని కలిగించే 85 యాప్‌లను గూగుల్ తమ ప్లేస్టోర్ నుంచి తొలగించింది. గేమ్, టీవీ, రిమోట్ కంట్రోల్ సిమ్యులేటర్ కేటగిరీలో ఉండే యాడ్‌వేర్ ఫ్యామిలీకి చెందిన ఈ యాప్‌ల వల్ల డేటా భద్రతకు భంగం కలుగుతుందని ఇటీవల కొన్ని అధ్యయనాల్లో తేలింది. దీంతో ఈ యాప్‌లను గూగుల్ తొలగించింది. 'ఈ యాడ్‌వేర్ ద్వారా మొబైల్‌లో ప్రకటనలు ఫుల్ స్క్రీన్‌లో కన్పిస్తాయి. ఆ సమయంలో ఈ యాప్‌లు ప్రకటన కింద దాగి మొబైల్ బ్యాక్‌గ్రౌండ్‌లో పనిచేస్తాయి. వీటి వల్ల ఫోన్ డేటా భద్రతకు భంగం కలుగుతుంది' అని ట్రెండ్ మైక్రో ఇటీవల తన బ్లాగ్‌లో పేర్కొంది. ఈ యాప్‌లను గూగుల్ ప్లే స్టోర్‌లో 90లక్షల మందికి పైగా డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపింది.

తలకు రంగేసుకొని ఆలయంలోకి ప్రవేశించా..!




తిరువనంతపురం: ప్రసిద్ధ శబరిమల ఆలయంలోకి మహిళలందరికీ ప్రవేశం కల్పిస్తూ సుప్రీం కోర్టు తీర్పు చెప్పినప్పటికీ కొన్ని హిందూ ధార్మిక సంస్థలు ఆ తీర్పును వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాలు చేపడుతున్న సంగతి తెలిసిందే. గత వారం బిందు, కనక దుర్గ అనే ఇద్దరు మహిళలు స్వామి వారి దర్శనం చేసుకొని రావడం తీవ్ర దుమారానికి దారి తీసింది. రాష్ట్రంలో తీవ్ర నిరసనలకు, ఆందోళనలకు కారణమైంది. తాజాగా ఇప్పుడు 36 ఏళ్ల మంజు అనే ఓ దళిత మహిళ తాను వృద్ధ మహిళగా కన్పించేందుకు తలకు రంగేసుకొని మంగళవారం ఆలయంలోకి ప్రవేశించినట్లు పేర్కొంది. మహిళ ఫెడరేషన్ కార్యకర్త అయిన ఆమె ఈ మేరకు తన ఫేస్‌బుక్ ఖాతాలో పేర్కొంది. జుట్టుకు రంగేసుకొని ఆలయంలోకి 18 మెట్ల ద్వారా దర్శనానికి వెళ్లానని, ఇక మీదటా ఆలయంలోకి వెళ్తానని తెలిపింది. ఈమె గత అక్టోబర్‌లో ఆలయంలోకి ప్రవేశించడానికి ప్రయత్నించిన 20 మంది మహిళల్లో ఒకరు. దీంతో ఆందోళనకారులు ఈమె ఇంటిపై దాడి చేశారు. అయితే, మంజు తనకు తానుగా ఆలయంలోకి ప్రవేశించానని చెప్పడంతో ఆలయాధికారులు సీసీ టీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.

ప్రధాని మోదీతో గవర్నర్ నరసింహన్ భేటీ



దిల్లీ: రెండు రోజుల పర్యటన నిమిత్తం దిల్లీకి వెళ్లిన తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్ ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. ఏపీ, తెలంగాణల్లోని తాజా పరిస్థితులను ప్రధానితో గవర్నర్ చర్చించినట్లు సమాచారం. పర్యటనలో భాగంగా రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తోనూ గవర్నర్ సమావేశం కానున్నారు.

సంక్రాంతికి 20 ప్రత్యేక రైళ్ళు



హైదరాబాద్: గత వారం నుంచి రైల్వే శాఖ సంక్రాంతి పండుగ కోసం ప్రత్యేక రైళ్ళను ఏర్పాటు చేస్తుంటే క్షణాల్లో టికెట్లు బుక్ అవుతున్నాయి. దీంతో రైల్వేశాఖ ప్రత్యేక రైళ్ల సంఖ్యను పెంచుతోంది. ప్రయాణికుల రద్దీ క్రమంగా పెరుగుతున్నందున వెయిటింగ్ లిస్టు చాంతాడులాగే పెరుగుతోందని, అందుకు అనుగుణంగా ప్రత్యేక రైళ్ళను ఏర్పాటు చేయక తప్పలేదని రైల్వే అధికారులు గుర్తు చేస్తున్నారు. ఇప్పటికే హైదరాబాద్ నుంచి తెలుగు రాష్ట్రాల్లో సుదూర ప్రాంతాలకు ప్రత్యేక రైళ్ళను ఏర్పాటు చేశామంటున్నారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఈనెల 11 నుంచి 19వ తేదీ వరకు అదనపు రైళ్ళను నడపడానికి అధికారులు సిద్ధం అయ్యారు. సికింద్రాబాద్ నుంచి తిరుపతికి - తిరుపతి- కాకినాడ, విజయవాడ- విజయనగరం మధ్య ప్రత్యేక రైళ్ళను ఏర్పాటు చేస్తున్నారు. సికింద్రాబాద్- తిరుపతి మధ్య 07188 రైలు, తిరుపతి- సికింద్రాబాద్ మధ్య 07189 రైలు, తిరుపతి- కాకినాడ మధ్య 07190 రైలు, కాకినాడ- తిరుపతి మధ్య 07191 రైలు, విజయవాడ- విజయనగరం మధ్య 07184 రైలు, విజయనగరం - విజయవాడ మధ్య 07185, 86,87 రైళ్ళ ఆయా తేదీల్లో నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో సీహెచ్ రాకేష్ తెలిపారు.

చంద్రునిపై అడుగు పెడతా:ఎలన్ మస్క్



న్యూయార్క్: అంగారక గ్రహం మీదే కాకుండా చంద్రునిపై కూడా అడుగు పెడతానని స్పేస్ ఎక్స్ సీఈఓ ఎలన్ మస్క్ తెలిపారు. తన మిస్టీరియస్ సిల్వర్ స్టార్‌షిప్ నమూనా గురించి ఆయన మరిన్ని విషయాలు తెలిపారు. ప్రస్తుతం ఫ్లోరిడాలో ఈ యన ఆధ్వ ర్యంలోని సంస్థ ఈ ప్రోటో టైప్‌ని రూపొందిస్తోంది. 'హాపర్' అని వ్యవహరించే ఈ స్టార్‌షిప్ మరికొన్ని వారాల్లో తొలి అంతరిక్ష యానానికి సిద్ధమవుతోందని ఆయన చెప్పారు. 1954లో చంద్ర మండలం మీదికి ప్రయోగిం చడానికి వినియోగించిన 'టిన్ టిన్' రాకెట్ తో ఈ హాపర్‌ని పోల్చవచ్చునంటున్నారు. ఇది మొదట చంద్రునిపైకి, అనంతరం అరుణ గ్రహంపైకి మనిషిని తీసుకువెళ్ళే అవకాశాలున్నాయని మస్క్ పేర్కొన్నారు. ఈ రాకెట్ ప్రయోగం 8 వారాల్లో జరగవచ్చునని అన్నారు. చంద్ర మండలం, అంగారక గ్రహానికి వెళ్లి తిరిగి భూమికి చేరేందుకు సూపర్ హెవీ అనే భారీ రాకెట్ ను కూడా స్పేస్ ఎక్స్ రూపొం దిస్తోంది. కాలిఫోర్నియాలోని హాతోర్న్‌లో దీని పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇటీవలి వరకు మార్స్ పైకి తన అంతరిక్ష నౌక ప్రయోగంపై దృష్టిపెట్టిన ఎలన్ మస్క్ తాజాగా చంద్రుని మీదా ఫోకస్ పెట్టడం విశేషం.

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం
శుక్రవారం 11-1-2019

మైమరపించిన 'మాయాబజార్' నాటకం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : స్థానిక కళాభారతి ఆడిటోరియంలో గడచిన మూడురోజులుగా కొనసాగుతున్న సురబి నాటకోత్సవాల్లో భాగంగా బుధవారం మాయాబజార్ నాటకాన్నిప్రదర్శించినట్టు రంగసాయి నాటక సంస్థ వ్యవస్థాక అధ్యక్షులు బాదంగీర్‌సాయి తెలిపారు. శ్రీసాయి



సంతోషి నాట్యమండలి(సురభి) సభ్యులు ఆద్యంతం మాయాబజార్ నాటకాన్ని రక్తి కట్టించారు. తెలంగాణా భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈనాటకోత్సవంలో కళాభారతి కార్యదర్శి రాంబాబు, రచయిత్రి జగద్ధాత్రి, ఎస్‌బిసీ పూర్వ ఉద్యోగి వి నరసయ్య, మీడియా విజన్‌బ్యూరో ఛీఫ్ విపిఆర్ పాత్రుడు, ప్రజాశక్తి సాంస్కృతిక విలేకరి శ్యామలరావు, వాజీ సీనియర్ రిపోర్టర్ ప్రసాద్, బీజేపీ ప్రతినిధి శ్రీరామ్మూర్తి జ్యోతి ప్రజ్వలన చేసికార్యక్రమం ప్రారంభించారు. మాయాబజార్ ప్రధాన కథాంశమైన బలరామకృష్ణుల ముద్దులచెల్లి అయిన సుభద్ర కొడుకు అభిమన్యునకు, శశిరేఖనిచ్చి పెండ్లిచేస్తానని మాటయిచ్చి, కౌరవుల ఐశ్వర్యానికి ఆశపడిన రేవతి, శశిరేఖను దుర్యోధనుని కుమారుడైన లక్ష్మణకుమారునికిచ్చి వివాహం చేస్తామంటారు.అది తెలుసుకుని సుభద్ర అభిమన్యుని తీసుకుని పాండవులవద్దకు పయనంకాగా మార్గమధ్యంలో హిడింబి కొడుకైన ఘటోత్కచుడు





సుభద్రాభిమన్యులను అడ్డగించి బంధువులని తెలుసుకుని గృహంబునకు తీసుకునిపోయి రేవతీ బలరాముల చేసిన పరాభవమునకు బుద్ధి చెప్పాలని శ్రీకృష్ణుని సహాయంతో శశిరేఖను ఎత్తుకుని వచ్చి అభిమన్యునికిచ్చి వివాహం చేయడంతో నాటకం సుఖాంతమైంది. ఈనాటకోత్సవాల్లో భాగంగా శ్రీకృష్ణలీలలు నాటకాన్ని గురువారం ప్రదర్శించారు.

కేరాఫ్ కంచరపాలెంకి అవమానం

నేషనల్ అవార్డుల జ్యూరీ... సిగ్గుపడు...

(ప్రత్యేక ప్రతినిధి)

తెలుగు సినిమాకు అవమానం కాదు. నేషనల్ అవార్డుల జ్యూరీ తనంతట తనే సిగ్గుపడి, చితికిపోయి, తలదించుకోవాల్సిన సందర్భం. దీన్ని లీడ్ చేసే ప్రసార, సినిమాటోగ్రఫీ మంత్రిత్వ శాఖ మరింత సిగ్గుపడాల్సిన సందర్భం. ఒక భారతీయ మూలాలున్న వ్యక్తి, భారతీయ సినిమా మీద ప్రేమతో ఓ సినిమా నిర్మిస్తే... దాన్ని ఎంకరేజ్ చేయాల్సింది పోయి, అసలు అవార్డుల పరిశీలనకే తిరస్కరించడం అనేది పెద్ద నేరం.ఎవరు నిర్మిస్తేనేం..? నిర్మాతల పౌరసత్వం ఏమయితేనేం..? సినిమాలో సరుకుందా లేదా చూడాలి కానీ నిర్మాత పౌరసత్వం,జాతీయత ఎందుకు? విషయం ఎంటంటే..

ఆమధ్య కేరాఫ్ కంచరపాలెం అనే ఓ విభిన్న సినిమా వచ్చింది కదా... విమర్శకులు, ప్రేక్షకుల ప్రశంసలు పొందింది. ఎక్కడో అమెరికాలో బతికే ఓ తెలుగు మూలాలున్న కార్డియాలజిస్టు తెలుగు సినిమాపై ప్రేమతో ఇక్కడికి వచ్చి, ఓ మంచి సినిమాను సంకల్పించిన తీరు కూడా మీడియా ప్రశంసలు పొందింది. దగ్గుబాటి కుటుంబం కూడా దాన్ని ప్రమోట్ చేసింది. కొత్త తరం కథలు, కథనాలు. ప్రజెంటేషన్లు తెలుగు తెరపైకి వస్తున్న వేళ ఈ సినిమా కూడా ఓ కొత్త కెరటం.. ముగింపు చూసి తెలుగు ప్రేక్షకుడు ముగ్ధుడయ్యాడు. అలాంటి సినిమాకు అవమానం జరిగింది. ఈ సినిమాను జాతీయ అవార్డుల కోసం సహజంగానే నిర్మాతలు దరఖాస్తు చేసుకున్నారు. కానీ నేషనల్ అవార్డుల జ్యూరీ అసలు ఆ సినిమాను జాతీయ అవార్డుల కోసం నామినేట్ చేయటాన్నే తిరస్కరించింది. ఈ నిర్ణయంతో సినిమా నిర్మాత ప్రవీణ పరుచూరి షాక్ తిన్నది... ఏమిటయ్యా అనడిగితే... అమెరికా పౌరసత్వం కలిగిన ఓ భారత సంతతి వ్యక్తి నిర్మాతగా వ్యవహరించడం వల్లే అవార్డుల పరిశీలనకు కూడా తిరస్కరిస్తున్నట్టు జ్యూరీ చెప్పిందట. ఆమె ఓ అభిరుచి కలిగిన నిర్మాత. చాలా ప్రయాసలకు, వ్యయానికి గురైంది.వోకే... కేవలం భారతీయ నిర్మాతలు నిర్మించే సినిమాలను మాత్రమే అవార్డుల పరిశీలనకు తీసుకుంటాం అనే రూల్స్ ఉన్నాయనే అనుకుందాం.. మార్చుకుంటే తప్పేమిటి..? నిర్మాతలు ఎవరు అనేది ప్రాతిపదిక గాకుండా.. ఏ భాషలో



తీశారు అనేది ప్రామాణికంగా తీసుకుంటే తప్పేముంది..? రేప్పొద్దున ఏ పుతినో, ఏ ట్రంపో... లేదా ఏ జేమ్స్ కామెరూనో స్వయంగా ఓ ఇండియన్ సినిమా నిర్మించినా సరే, అవార్డుల పరిశీలనకే తీసుకోరా..?పాపం. ఈ విషయం తెలిసిన ప్రవీణ షాక్ తిన్నది... తనకు ఏదో అవార్డులు దక్కడం లేదని బాధపడలేదు... కష్టపడిన దర్శకుడు మహా వెంకటేష్ శ్రమ కనీసం పరిశీలనకే రాకపోవడం పట్ల బాధపడింది. ఓ ట్వీట్ చేసింది... సారీ, వెంకటేష్, నేను నిర్మాతగా ఉండటం వల్లే నీ శ్రమకు గుర్తింపు రావడం లేదంటూ చింతించింది. దానికి సదరు దర్శకుడు కూడా అంతే హుందాగా స్పందించాడు. తనూ ట్వీట్ చేశాడు... కాలం చెల్లిన నియమనిబంధనల కారణంగా మన సినిమా ఏ పరిశీలనకూ నోచుకోకుంటే మనం బాధపడాల్సిన అవసరం లేదనీ, ఇండియన్ ఆడియెన్స్ కోసం, ఇండియన్ లాంగ్వేజీలో తీసిన ఓ సినిమాను ఇలాంటి రూల్స్ కారణంగా కనీసం నామినేషన్ కూ అంగీకరించకపోవడం దురదృష్టకరమనీ వ్యాఖ్యానించాడు. ఒక ఇండియన్ లాంగ్వేజీలో తీసిన సినిమా, ఇండియన్ మార్కెట్ కోసమే తీసిన సినిమా, ఓ ఇండియన్ సినిమా.. నిర్మాత ఎవరయితేనేం..? ఎందుకు అవార్డులకు నామినేట్ కావద్దు..? అవార్డుల జ్యూరీ పెద్దలూ... ముందు మీరు సిగ్గుపడండి. తరువాత మొత్తం జ్యూరీ సభ్యులు ప్లస్ ఆ మంత్రిత్వ శాఖ పెద్దలూ సంయుక్తంగా సిగ్గుపడండి...

జర్నలిస్టుల ప్రతిభకు మరింత ప్రోత్సాహం అవసరం

ఘనంగా వి.జె.ఎఫ్. - సి.యం.ఆర్. క్రికెట్ సెమీ ఫైనల్స్ ప్రారంభం

విశాఖపట్నం : వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ - సి.యం.ఆర్. - విస్త ఆధ్వ ర్యంలో గురువారం పోర్టు స్టేడియంలో క్రికెట్ సెమీ ఫైనల్ మ్యాచ్‌లు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెచ్.పి.సి.ఎల్. జనరల్ మేనేజర్ రాజారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల ప్రతిభాపాటవాలను ప్రోత్సహించాల్సిన అవసరం మరింత వుంద న్నారు. జర్నలిస్టులు వివిధరంగాల్లో అద్భుతమైన ప్రతిభను కనబరుస్తున్నా రన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రతిఒక్కరూ సహకారం అందించాలని ఆయన కోరారు. గౌరవఅతిథులుగా హాజరైన జనసేన పార్టీ నాయకులు బోలిశెట్టి సత్య నారాయణ, వైఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పి.వి. రమణమూర్తి, స్నేహజ్యోతి స్వచ్ఛంద సంస్థల అధ్యక్షులు డాక్టర్ జహీర్ అహ్మద్, హెచ్.పి.సి.ఎల్. ఎ.జి.ఎమ్. సుఖీభవ శర్మ తదితరులు మాట్లా



డుతూ జర్నలిస్టులతోనే సమాజభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజా సమస్యల పరిష్కా రంలో జర్నలిస్టుల పాత్ర ప్రశంసనీయమన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్క రించాల్సిన భాధ్యత ప్రభుత్వాలదేనన్నారు. క్రమం తప్పకుండా రాష్ట్రస్థాయి, ఇంటర్ మీడియా పోటీలు నిర్వహించడంతో పార్టీ సభ్యులకోసం విద్య, వైద్య, వంటి సేవలు అందిస్తున్న జర్నలిస్ట్ ఫోరమ్ పాలకవర్గం అభినంద నీయులన్నారు. వి.జె.ఎఫ్.కు తమ వంతు సహకారం ఎప్పుడు వుంటుందన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ సభ్యుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. అన్ని పండుగలు నిర్వహించడంతో పాటు వైద్యం, విద్య, క్రీడలకు పెద్దపీట వేస్తున్నా మన్నారు. ఈ సందర్భంగా అతిథిలను ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అంద జేశారు. వి.జె.ఎఫ్. ఉపాధ్యక్షులు ఆర్. నాగరాజు పట్నాయక్ జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్, కార్యవర్గసభ్యులు ఇరోతి ఈశ్వరరావు, దొండా గిరిబాబు, శేఖర మంత్రి స్పోర్ట్స్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఉమా శంకరబాబు, సాంబశివరావు, భాస్కర్ తదితరులంతా పాల్గొన్నారు.

'భారతీయుడు 2' లో కొరియన్ బ్యూటీ

విశ్వనటుడు కమల్ హాసన్ - శంకర్ కాంబినేషన్ లో భారతీయుడు తెరకెక్కి ఇప్పటికే రెండు దశాబ్దాలు అవుతున్న సంగతి తెలసిందే. ఇంతకాలానికి ఈ కాంబినేషన్ మరోసారి రిపీటవుతోంది. భారతీయుడు 2 ఈనెల 18 నుంచి సెట్స్ పైకి వెళుతోంది. రామోజీ ఫిలింసిటీ - చెన్నయ్ - కొరియా - బ్యాంకాక్ - థైవాన్ లోని ఎగ్జోటిక్ లొకేషన్లలో ఈ సినిమాని తెరకెక్కించేందుకు శంకర్ సన్నాహాలు చేస్తున్నారు. దాదాపు 200 కోట్ల బడ్జెట్ తో ఈ చిత్రం తెరకెక్కనుందని సమాచారం. 2.0 తర్వాత లైకా ప్రొడక్షన్స్ సంస్థ మరోసారి ఏమాత్రం రాజీకి రాకుండా పెట్టుబడులు వెదజల్లనుందని తెలుస్తోంది. ఈ చిత్రంలో కథానాయికగా అందాల చందమామ కాజల్ నటిస్తున్న సంగతి తెలిసిందే. కాజల్ కొన్ని పోరాట దృశ్యాల్లోనూ నటించనుంది. తన పాత్ర కోసం అవసరం మేర కళరియపట్టు (కేరళ) విద్యను కాజల్ నేర్చుకుందని ప్రచారమైంది. ఇకపోతే ఇదే చిత్రంలో కొరియా నటి బేయ్ సుజి కూడా కీలక పాత్ర పోషించనుందని తాజాగా రివీలైంది. బేయ్ సుజీ కొరియాలో ఫేమస్ స్టార్. పలు హాలీవుడ్ చిత్రాల్లోనూ నటించింది. ఈ అమ్మడి యాక్షన్ - అందచందాలు సినిమాకి పెద్ద అస్సెట్ కానున్నాయని శంకర్ బృందం భావిస్తున్నారట.

రివ్యూ







ఎల్లలులేని అభిమానులను సొంతం చేసుకున్న ఘనత సూపర్‌స్టార్ రజనీకాంత్‌ది. తనదైన స్టైల్, మేనరిజంతో కట్టిపడేస్తారు. ఆయన సినిమా ఎప్పుడెప్పుడు వస్తుందా? అని అభి మానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తారు. తమిళ నాడులో అయితే అక్కడి వారికి తలైవా సినిమా ఒక పెద్ద పండగలాంటిదే. తెలుగులోనూ రజనీకి అభిమానులు తక్కువేం కాదు. అందుకే ఆయన నటించిన ప్రతి సినిమా ఏకకాలంలో తెలుగులోనూ విడుదలవుతుంది. ఈ సంక్రాం తికి కూడా తనదైన స్టైల్, మేనరిజమ్స్ అలరించేందుకు పేటగా ప్రేక్షకుల ముందుకు వచ్చారు. మరి గతేడాది 2.0తో అలరించిన రజనీ కొత్త ఏడాదిలో ఎలా మెప్పిం చారు? యువ దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు తన అభిమాన హీరోని తెరపై ఎలా ప్రెజెంట్ చేశాడు? విజయ సేతుపతి, నవాజుద్దీన్ సిద్ధిఖీల నటన ఎలా ఉంది?

కథేంటంటే: కాళీ(రజనీకాంత్) ఒక కాలేజ్‌లో హాస్టల్ వార్డెన్‌గా చేరతాడు. అక్కడ చోటు చేసుకునే రకరకాల సమస్యలను తనదైన స్టైల్‌లో పరిష్కరిస్తాడు. ఒక ప్రేమ జంటను కూడా కలుపుతాడు. అనుకోని పరిస్థితుల్లో లోకల్ గూండాతో గొడవ పెట్టుకుంటాడు. అప్పుడే అతని పేరు కాళీ కాదు... పేట అని, అతడిది ఉత్తర్‌ప్రదేశ్ అని తెలుస్తుంది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సింహాచలం(నవాజుద్దీన్) అనే రాజకీయ పెద్ద నాయకుడితో విభేదాలు ఉంటాయి. అవి ఏంటి? అసలు ఉత్తర్‌ప్రదేశ్ నుంచి పేట ఎందుకు వచ్చాడు? మళ్లీ అక్కడకు వెళ్లాడా? వెళ్లి ఏం చేశాడన్నది కథ.

ఎలా ఉందంటే: రజనీకాంత్‌ను స్టైల్‌గా, ఎనర్జీగా చూడాలన్నది ఆయన అభిమానుల కల. 'కబాలి', 'కాలా', '2.ఓ' చిత్రాలు రజనీలో ఉన్న మేనరిజాన్ని, స్టైల్‌ను దాచిపెట్టాయి. ఆయా కథలు కూడా అందుకు ఒప్పుకోలేదు. కానీ, చాలా కాలం తర్వాత రజనీ తన స్టైల్‌ను చూపించుకోవడానికి, తన ఛరిష్మా చూపించుకోవడానికి ఇలాంటి కథను ఎంచుకున్నాడనిపిస్తోంది. నవతరం ప్రతిభావంతులైన దర్శకుల్లో కార్తీక్ సుబ్బరాజు ఒకడు. తన కథల్లో చిన్న గమ్మత్తు ఉంటుంది. కాకపోతే అతను కూడా రజనీ స్టైల్‌ను ఫాలో అయిపోతూ, రజనీ సినిమాకు కావాల్సిన కమర్షియల్ హంగులతో కథను తయారు చేసుకున్నాడు. తొలి సన్నివేశాలు, రజనీ పరిచయ దృశ్యాలు, హాస్టల్‌లో జరిగే సంఘటనలు ఇవన్నీ కేవలం రజనీ అభిమానులను మెప్పించడానికే! ఈ సన్నివేశాలన్నీ, ఒక 'నరసింహ', 'ముత్తు', 'అరుణాచలం' చిత్రాల్లోని రజనీని తలపిస్తాయి. పోరాట సన్నివేశాలు కూడా అలాగే స్టైల్‌గా తీశాడు. సిమ్రన్‌తో జరిగే ట్రాక్ మొత్తం వింటేజ్ రజనీకాంత్‌ను మనకు చూపిస్తుంది. విరామ సన్నివేశాల వరకూ ఇసుమంత కథ కూడా దర్శకుడు చెప్పలేదు. కేవలం రజనీ అభిమానులను మెప్పించడానికే సన్నివేశాలను అల్లుకుంటూ వెళ్లాడు. ఆయన అభిమానులు కూడా అలాంటి సన్నివేశాలు చూడటానికే వస్తారు కాబట్టి, తొలి సగం గట్టెక్కేస్తుంది.

ద్వితీయార్ధంలో ఒక బలమైన కారణం ఉందని, అదే పేట.. కాళీగా మారడానికి కారణమై ఉంటుందని అభిమానులు నమ్ముతారు. కానీ, ద్వితీయార్థం కూడా ఫక్తు కమర్షియల్ సన్నివేశాలతో నడిపించాడు. మొత్తంగా చూస్తే ఇదో రివేంజ్ డ్రామా. తొలి సగంలో రజనీ మేనరిజమ్స్, స్టైల్‌పై ఆధారపడిన దర్శకుడు, సెకండాఫ్ మొత్తాన్ని ఫ్లాష్‌బ్యాక్, తను తీర్చుకునే పగతోనూ పూర్తి చేశాడు. బలమైన ఫ్లాష్‌బ్యాక్ ఉంటే ఇలాంటి కథలు అదిరిపోతాయి. కానీ, అదే ఈ సినిమాకు కాస్త లోపంగా మారింది. కార్తీక్ సుబ్బరాజు ఈ కథను ఎందుకు రజనీ దగ్గరకు తీసుకెళ్లాడు? రజనీ ఎందుకు ఒకే చెప్పారో అర్థం కాదు కానీ, ఇది అందరికీ తెలిసిన కథే. ఫ్లాష్‌బ్యాక్ రక్తికట్టి ఉంటే, ఈ సినిమా మరో రేంజ్‌లో ఉండేది. ఇటీవల కాలంలో రజనీని రజనీలా చూడలేకపోయామని నిరాశ పడుతున్న అభిమానులకు మాత్రం ఇది ఫుల్‌మీల్స్. పాటలు కథ గమనానికి స్పీడ్ బ్రేకర్స్‌లా ఉన్నాయేమో అనిపిస్తుంది. అందులో కూడా రజనీ స్టైల్‌ను చూసి మురిసిపోవడం తప్ప ఆ పాటల వల్ల సినిమాకు వచ్చిన అదనపు బలం ఏమీ ఉండదు.

ఎవరెలా చేశారంటే: రజనీకాంత్‌కు ఇలాంటి పాత్రలు చేయడం వెన్నతో పెట్టిన విద్య. తనలోని నటుడిని సవాల్ చేసే సన్నివేశం ఈ చిత్రంలో ఒక్కటి కూడా కనిపించదు. చాలా ఈజీగా చేసుకుంటూ వెళ్లిపోయాడు. కుర్రాడిలా రజనీకాంత్ ఇచ్చే హావభావాలు కాస్త ఎంటర్‌టైన్ చేస్తాయి. ఈ వయసులోనూ అంత జోరుగా నటించడం కేవలం రజనీ వల్ల మాత్రమే అవుతుంది. నవాజుద్దీన్ సిద్ధిఖీ, విజయసేతుపతిలాంటి నటులకు ఈ కథలో చోటిచ్చాడు దర్శకుడు. కానీ, వాళ్ల స్థాయికి తగ్గట్టు ఆ పాత్రలను తీర్చిదిద్దలేదేమోననిపిస్తుంది. వారిద్దరూ ఇటీవల కాలంలో చేసిన అత్యంత బలహీనమైన పాత్రలు ఇవి. సిమ్రన్, త్రిషలతో రజనీకాంత్ నడిపిన లవ్ ట్రాక్ సినిమాకు కాస్త ఉపశమనం. అయితే, వారివి ప్రాధాన్యం ఉన్న పాత్రలేమీ కాదు.

తనదైన నేపథ్య సంగీతంతో అనిరుధ్ హోరెత్తించాడు. రజనీని అభిమానులు ఎలా చూడాలనుకుంటున్నారో అలా చూడటానికి అనిరుధ్ ఇచ్చిన బీజీఎమ్స్ చక్కగా సరిపోయాయి. తిరు సినిమాట్రోగ్రఫీ చాలా బాగుంది. సాంకేతికంగా రజనీ సినిమాల స్థాయిలోనే పేట కూడా ఉంది. కొన్ని సంభాషణలు గమ్మత్తుగా అనిపిస్తాయి.

బలాలు : ● రజనీ స్టైల్ ● ప్రథమార్ధంలో కొన్ని సన్నివేశాలు ● సిమ్రన్-రజనీల ట్రాక్

బలహీనతలు : ● కథ, కథనం ● ద్వితీయార్ధం

చివరిగా : పేట.. సంక్రాంతి పండగ వేళ రజనీ అభిమానులకు వినోదాల తోట

టూమచ్ కిల్లర్ బేబి



గత కొంతకాలంగా పెళ్లి తర్వాత స్పెషల్ మూమ్మెంట్స్ ని ఆస్వాధిస్తోంది దీపిక పదుకొనే. ఆఫ్టర్ మ్యారేజ్ ఈ బ్యూటీకి కలిసొస్తోంది. హబ్బీ రణవీర్ సింగ్ సింబా ఇటీవలే రిలీజై బంపర్ హిట్ కొట్టిన సంగతి తెలిసిందే. పెళ్లి తర్వాత ఇది రేర్ హ్యాపీ మూమ్మెంట్. ఈ సినిమా తొలి వీకెండ్ 100 కోట్ల క్లబ్ లో చేరడంతో చిత్రయూనిట్ తో కలిసి దీపిక చీర్స్ చేసిన తీరు వేడెక్కించింది.

తాజాగా దీపిక పదుకొనే డెనిమ్ కిల్లర్ లుక్ మతి చెడగొడుతోంది. వైట్ బ్యాక్ గ్రౌండ్ డిజైనర్ డెనిమ్ లో దీపిక నవ్వులు చిందిస్తూ ఫ్యాషన్ ప్రపంచానికి కొత్త సిగ్నల్స్ ని పంపుతోంది. స్టైల్ కి నిర్వచనం దీపిక అని పొగిడేయాల్సిందే. ప్రస్తుతం ఈ లుక్ కి సామాజిక మాధ్యమాల్లో అభిమానుల నుంచి ప్రశంసలు వస్తున్నాయి. దీపిక అమేజింగ్ అంటూ పొగిడేస్తున్నారు ఫ్యాన్స్.

మరోవైపు దీపిక తిరిగి సినిమాల్లో నటించేది ఎప్పుడు? అన్న ఆసక్తికర చర్చ అభిమానుల్లో సాగుతోంది. పద్మావత్ చిత్రంతో 600కోట్ల క్లబ్ లో చేరిన నాయికగా దీపిక పేరు మార్మోగిపోతోంది. అలాగే భర్త రణవీర్ సింగ్ కెరీర్ లో సల్మాన్ ఖాన్ ఖాన్ ల త్రయం తర్వాత అత్యధిక వంద కోట్ల క్లబ్ సినిమాల్లో నటించిన హీరోగానూ వెలిగిపోతున్నాడు. ఆ క్రమంలోనే అతడు కెరీర్ పరంగా దూసుకుపోతుంటే దీపిక ఇప్పటికి సైలెన్స్ నే మెయింటెయిన్ చేస్తోంది. ఇంతకీ పెళ్లి తర్వాత నటిస్తుందా .. లేదా? అన్నది తేలాల్సి ఉందింకా.

అబ్బాయ్ రియాక్ట్ కాడేంటి చెప్మా!



ఏళ్ల నుంచి ఎదురుచూసిన రోజు రానే వచ్చింది. తెలుగోళ్ల ఆరాధ్య దైవం.. ప్రత్యర్థులు సైతం పొగిడే తత్త్వం ఉన్న స్వర్గీయ నందమూరి తారకరామారావు బయోపిక్ కథానాయకుడు రిలీజ్ అయ్యింది. నందమూరి ఫ్యామిలీతో పాటు.. నారా ఫ్యామిలీ సైతం ఈ మూవీ గురించి తెగ మాట్లాడేస్తున్నారు.

అదిరిపోయింది.. అద్భుతంగా ఉంది.. సూపర్ అంటూ పొగిడేస్తున్నారు. ఇంత సందడిలోనూ ఒక నిశ్శబ్దం అందరి దృష్టిని విపరీతంగా ఆకర్షిస్తోంది. నోరు తెరిచింది మొదలు.. తన సినిమాల్లో ఒక్కసారైనా ఆ తాతకు మనమడ్ని అంటూ చెప్పుకునే జూనియర్ ఎన్టీఆర్ అలియాస్ తారక్.. ఈ మూవీ ఎలా ఉందన్న దానిపై ఇప్పటివరకూ స్పందించలేదు.

ఆ మాటకు వస్తే సినిమా చూసినట్లుగా కూడా లేదంటున్నారు. బాబాయ్ బాలయ్యతో రిలేషన్ పెద్దగా లేదన్న మాటలు వినిపిస్తున్న వేళ.. కథానాయకుడు సినిమా మీద తారక్ ఇంత వరకూ రియాక్ట్ కాకపోవటం ఒక ఎత్తు అయితే.. ఈ సినిమాకు తనకూ ఏ మాత్రంసంబంధం లేదన్నట్లుగా ఆయన తీరు ఉందంటున్నారు.

బాబాయ్ తో పంచాయితీ ఉంటే ఉండొచ్చు. దాన్ని పక్కన పెడితే.. తన సోదరుడు కల్యాణ్ రామ్ తన తండ్రి పాత్రను పోషించిన నేపథ్యంలో.. ఈ మూవీ గురించి తారక్ మాట్లాడతారని భావించినోళ్లకు నిరాశే మిగిలింది. ఇదిలా ఉంటే.. తారక్ ట్విట్టర్ పేజీలో ఈ మూవీకి సంబంధించిన చాలా పాత అప్డేట్ ఉంచారు. డిసెంబరు 21న ఎన్టీఆర్ అధికారిక టీజర్ ను పోస్ట్ చేశారు. ఆ తర్వాత కొత్త సంవత్సర శుభాకాంక్షలు మినహా మరే పోస్టు లేదు.

సినిమా రిలీజ్ అయిన నేపథ్యంలో తాత మీద ఉన్న అభిమానాన్ని.. తన వాల్ పేజీ పిక్ ను మారుస్తారని భావించిన వారికి షాకిస్తూ.. అలాంటిదేమీ చేయకుండా.. ఆ మధ్యన రిలీజ్ అయిన అరవింద సమేత మూవీ పోస్టర్ ను ఉంచేయటం గమనార్హం. ఇదంతా చూస్తే.. కథానాయకుడి మూవీతో తనకేం సంబంధం లేదన్నట్లుగా తారక్ తీరు ఉందన్నట్లుగా ఉంది. బాబాయ్ సినిమాకు అబ్బాయ్ రియాక్ట్ కాకపోవటం తర్వాత.. కనీసం అన్న కోసమైనా కథానాయకుడి మూవీ గురించి పట్టించుకోకపోవటం ఏమిటి? ఎందుకిలా తారక్?

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660909, 93485 50909**